
మీ అతిథులకు మీరు సగర్వంగా యివ్వగల ఇన్‌స్టెంట్ కాఫీ ఒక్కటే!

ఇది.



అతిథులు వచ్చినప్పుడు, మీ
అతిరుచిని వేనోళ్ల చాటుతుంది
నెస్‌కాఫే-తక్షణమే. నూటికి
నూరుపాళ్లు పరిశుద్ధమయిన
కాఫీపొడితో తయారైన ఇన్
స్టెంట్ కాఫీ యిది వొక్కటే.
దక్షిణభారతదేశంలో లభ్య
మయ్యే అత్యుత్తమమయిన కాఫీ
గింజలనుంచి తయారైనది.
అంతర్జాతీయంగా ప్రసిద్ధిపొంది
ఇండియాలో లభ్యమయ్యే
ఇన్‌స్టెంట్ కాఫీ-యిదొక్కటే!


నెస్‌కాఫే

—100% పరిశుద్ధమైన కాఫీతో తయారయ్యే
ఒకే ఒక్క ఇన్‌స్టెంట్ కాఫీ

ప్రపంచమంతటా
అత్యధికంగా
అమ్ముడుపోయే
ఇన్‌స్టెంట్ కాఫీ.

A NESTLÉ product

NNCM.14.





ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
[1938–1972]

శుక్రవారం : 10-12-'76
నల నామ సం. మార్గశిర బ. చవితి

సంపుటము 70 : సంచిక : 15

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ


*

పోస్టులో ఏడాది చందా రు. 41–60
" ఆరుమాసాల చందా రు. 20–80
విడి ప్రతి వెల 75 పైసలు

ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ–520003.

విషయానుక్రమణిక

అట్టపైది బొమ్మ
టి. రామారావు
(... మహర్షి)



అట్టమీదబొమ్మ

12.11.76 వ పత్రికముఖచిత్రం అందంగా ఆకర్షణీయంగా పాఠకులకు ఆకట్టుకొనేదిగా ఉంది.

ఉప్పులవారి ఉమాదేవిగారు రచించినది చిన్న కథయైన అర్థం మాత్రం పెద్దదిగా అందరికి బోధపడేలా రచించారు. రాజీనామా కథ కూడా బాగుంది.

సీరియల్ కథలైన "డక్టరు వనిత", 'వ్యక్తిత్వం లేని వ్యక్తి" రెండూ చదువుటకు ఆసక్తికరంగా ఉన్నాయి. బులుసు వెంటరమణయ్యగారి జ్ఞానము. అజ్ఞానము చర్చ బాగుగా యుంది. (మా) మీ పత్రికలో "పాఠకుల ప్రశ్నలు — నటీనటుల సమాధానాలు" వేస్తే బాగుంటుంది.

అట్లూరి. రాజగోపాలు, (చిత్తూరు.)

ఆరు మాసాలైనా !

గత ఆరు మాసాలుగా మేం మీ పత్రిక తెప్పిస్తున్నాం. కాని ఇంతవరకు మీ(మా) పత్రికపై మా అభిమాన నటుడైన శ్రీ "కృష్ణంరాజు"గారి ముఖచిత్రం చూడలేదు. ఇది మాకెంతో నిరుత్సాహ పరచింది. కాకపోతే వేసినహీరో ముఖచిత్రాలే మళ్ళీ మళ్ళీ వేస్తున్నారు. ఈ విషయాన్ని గ్రహించి త్వరలోనే మీ (మా) పత్రికపై మా అభిమాన నటుని ముఖచిత్రం వేసి మా కందిస్తారని ఆశిస్తాయున్నాం.

గనేశ్, ఉదయ్‌గిరి, శైలజ (రైల్వేకాలనీపలాస.)

సినిమా కోసమే !

19.11.76 ఆంధ్ర సచిత్ర వారపత్రిక, జయచిత్ర, మురళీమోహన్ ముఖ చిత్రంతో అత్యంత ఆకర్షణీయంగా ఉంది. వారం వారం "లేటెస్ట్ సినిమా న్యూస్" అందించి, "ఆంధ్ర పత్రిక వీక్లీ"కే వన్నె తెస్తున్న "సినిమారత్న" శ్రీనివాస్‌కు మా అభినందనలు అందజేస్తున్నాం. "సినిమా" గురించే ఈ పత్రిక కొంటున్నామంటే నమ్మండి.


కె. త్రిమూర్తులు (చదలాడ)

ఫిలాసఫీ చదివినా...

12.11.76 తేదీతో విడుదలయిన వార పత్రికలో "డాక్టర్ వనిత" సీరియల్ చదివిన తరువాత ఈ ఉత్తరం వ్రాయకుండ ఉండలేక పోయాను.

ఎం. ఏ. ఫిలాసఫీ చదివిన కదంబరి తన కులము కించపరచుకుంటూ గాంధితో మాట్లాడిన విధము ఏ మాత్రం సమంజసముగా లేదని భావిస్తున్నాను "భక్తులు నడచిన కంకర రోడ్డు మీద

లోకం పోకడ — జైమెన్



ఉత్తరాలు

నడిస్తే ఆ పుణ్యం అంటుకుంటుందేమోనని" "మేము హరిజనులము, మీరు బ్రాహ్మలు". ఇటు వంటి డైలాగులు ఒక ఫిలాసఫర్ చేత అనిపించటంలో రచయిత ఉద్దేశ్యం బోధపడలేదు. హరిజనులు సాధారణంగా నల్లగా ఉంటారని వ్రాశారు. కాని కులాలను బట్టి రంగులు వుంటాయని చెప్పటం బాగాలేదు. ప్రాంతాలను బట్టి, ఆహారవిహారాలనుబట్టి రంగులలో మార్పు సంభవించుతాయి కదా. మిగిలిన కులాల వాటు సాధారణంగా తెల్లగా ఉంటారని అభిప్రాయమా? పోనీ రచయిత ఉద్దేశ్యం ప్రకారం నల్లగా ఉంటారనుకొంటే కాదంబరిని సాధారణంగా వర్ణించక విపరీతమయిన బంగారు రంగును అంటగట్టారు. ఇలా సాధారణంగా జరిగేవి వదిలివేసి కథలో ప్రత్యేకంగా చెప్పడం సమంజసమంటారా?

ఎ. వి. మూర్తి (రాజమండ్రి)

(50వ పేజీ చూడండి)

ప్రపంచము యొక్క ప్రప్రథమ డెటర్జెంట్ ఉతికే బార్

సూపర్ 777



హెచ్చు తెల్లదనము, తక్కువ ఖర్చులో



సూపర్ 777 ఉతుకు ప్రపంచములో సరిక్రొత్తది! ఇది క్రొత్త ఫార్ములా. దీనికి ఎక్కువ బట్టలను ఎక్కువ తెల్లగా, ఎక్కువ శుభ్రముగా ఉతికే సామర్థ్యము ఉన్నది—ఉప్పు నీళ్లలో కూడ! దీని ధర మామూలు బార్ సబ్బుల కంటె తక్కువ కూడ!

ఒక క్రొత్త రకపు ఉతికే బారును వాడటము ప్రారంభించండి—సూపర్ 777 డిటర్జెంట్ ఉతికే బార్!

shilpi hpma 6A/73 TEL

ఆమెకేం కావాలి?

బొమ్మదేవర నాగకుమారి

(గత సంచిక తరువాయి)



లక్ష్మణ్ స్తబ్ధుడయ్యాడు. హఠాత్తుగా అతనికి సంధ్య మాటలు గుర్తొచ్చాయి. 'ఏమో బాబూ! నాకు నువ్వెప్పుడూ అంబాసిడర్ కారులోనే కనిపిస్తావు!'' అన్నదామె కల గురించి చెప్తూ. ఆ మాటల్ని అప్పుడంత సీరియస్‌గా తీసుకోలేదు గానీ ఇప్పుడు మామయ్య చెప్పిన దాన్ని బట్టి చూస్తే, అలాటి అర్థమే స్ఫురిస్తోంది. పైకి అమాయకంగా, నిర్మలంగా ఉండే సంధ్యలో ఇన్ని భావ తరంగాలా?! ఏడాది క్రితం స్వయం నిర్ణయమంటూ తీసుకోలేని స్థితిలో ఉన్న ఆమె ఈ సంవత్సరం తన ఉద్దేశ్యాలూ, అభిప్రాయాలూ స్పష్టంచేసేటంత దృఢమైన వ్యక్తిత్వం సంతరించుకోగలిగిందంటే.. ఓహ్! ఆడపిల్లలు మానసికంగా ఎంత త్వరగా ఎదిగిపోతారు!

లక్ష్మణ్ ఆలోచనల్ని ఛేదిస్తూ గోపాలావు గారన్నారు. ''ఒకటి మాత్రం నాకు బాగా తెలుసురా లక్ష్మణ్! దాని హృదయఫలకం మీద నీ బొమ్మ ముద్రింప బడిపోయింది. కానీ 'అంతస్థూ, ఐశ్వర్యం' లాటివి మత్తు పదార్థాల్లా ఎంతగా దాని తలకెక్కాయంటే, హృదయ కవాటాలు తెరచి అట్టడుగునున్న నీ ప్రతిమని చూడటం తెలీటం లేదు దానికి! నేను చెప్పినా అర్థం కావటం లేదు ''దిగులుగా లక్ష్మణ్ చిన్నగా నవ్వి ''ఒకవేళ అర్థం అయినా మనసు లోతుల్నుండి ఉదయించిన అభిప్రాయాలు ఒక్కసారిగా రూపుమాపుకుని నాలాటి సామాన్యుణ్ణి చేసుకుని రాజీ పడటం కష్టంగా భావిస్తోందేమో!'' అన్నాడు

పైకి మామూలుగానే ఉన్నా తను చెప్పిన విషయం లక్ష్మణ్‌నెంత నిరాశపరిచిందో తెలిసిపోయింది గోపాలావుగారికి. 'ప్చ్! సంధ్య మీద ఎన్నో ఆశలు పెట్టుకున్న అతనికిది పెద్దగాయమే!' అనుకున్నారు. రెండు నిమిషాల నిశబ్దం తరవాత

''పోనీ నువ్వే సంధ్యతో ఒకసారి మాట్లాడి చూడకూడదూ?'' హఠాత్తుగా అన్నారాయన.

''నేనా?! మీరు చెప్తేనే వినిపించుకోనిది ఇక నేను చెప్తే ఏం వింటుంది?'' అంటున్న లక్ష్మణ్ మాటలు పూర్తయేలోగానే సంధ్యని కేకేసారు గోపాలావుగారు ''సంధ్యా! మంచి నీళ్లు పట్టామ్మా!'' అంటూ పిలిచిన రెండు నిమిషాల్లో వచ్చిన సంధ్య మంచినీళ్ల గ్లాసు తండ్రి కందించి లక్ష్మణ్ వైపు తిరుగుతూ. ''బావా! లక్ష్మీటాకీస్‌లో మంచి పిక్చరుంది. మనిద్దరం కలిసివెళ్లి చాలా రోజులయింది కదూ వెళ్దామా? నాన్నకూడా నిన్ను చూసాక చాలా తేటగా కనిపిస్తున్నారు'' అన్నది.

లక్ష్మణ్ నవ్వి, ''సినిమా సంగతి తరవాత చూద్దాం. ముందు నిన్నో సంగతి అడగాలి. ఇలా కూర్చో.'' కుర్చీ చూపించాడు.

సంధ్య కూర్చోకుండానే ''ఏమిటది?'' అడిగింది కనుబొమ్మలు ముడిచి లక్ష్మణ్ సూటిగా ఆమెవంక చూసాడు. ''నువ్వేదో పెళ్లి గురించి కొన్ని నిశ్చితాభిప్రాయాలు ఏర్పరుచుకున్నావట నిజమేనా?''

''ఎవరు చెప్పారు? నాన్నగారేనా? నేననుకుంటూనే ఉన్నాను అదే అడుగుతావని.'' సంధ్య అదోలా అన్నది.

''ఇంతకీ నిజమేనా కాదా?'' ఆమె 'కాదు' అంటే బాగుండుననుకుంటూ అడిగాడు. కానీ సంధ్య ధైర్యంగా చూసి, ''అవును. నిజమే! నాన్నకి నేనొక్కదాన్నేగా! ఎంత లేదన్నా ఈ చిన్నపాటి ఇల్లూ, ప్రావిడెంటు ఫండూ పాతిక ముప్ఫైవేలు చేయకపోవు. అవన్నీ ఇచ్చుకునేటప్పుడు మంచి ఆస్తీ, చదువూ ఉన్న అబ్బాయిలెందుకు దొరకరు? నువ్వే చెప్పుబావా'' ఆసరాకోసం లక్ష్మణ్ వంక చూస్తూ అన్నది. లక్ష్మణ్ ఏదో అనబోయేలాగా. ''దొరకవచ్చుగానీ మంచివాడూ సంస్కారం కలవాడూ, ముఖ్యంగా కాస్తో కూస్తో తెలిసినవాడూ కావాలని లేదేమో అడగరా లక్ష్మణ్!'' గోపాలావుగారే అన్నారు. లక్ష్మణ్ సభిప్రాయంగా ఆమె

వంక చూసాడు.

"ఆస్తీ, చదువూ ఉంటే మాత్రం మంచి తనం, సంస్కారం ఉండకూడదగాని ఎక్కడుంది? అయినా ఒక్కోసారి ఎంతో మంచివాళ్ళు కూడా తరువాత చెడిపోవచ్చు. చెడిపోయారనుకున్నవాళ్ళు మంచివాళ్ళూ కావచ్చు."

"మూర్ఖంగా మాట్లాడకు సంధ్యా." గోపాలరావు గారు విసుక్కున్నారు.

"మీరు నామాటలు సరిగ్గా అర్థం చేసుకోకపోతే అది నా మూర్ఖత్వం ఎలా అవుతుంది?" నిరక్షంగా అన్నది సంధ్య.

సంభాషణ శ్రుతి మించుతూండటం చూసి లక్ష్మణ్ కల్పించుకున్నాడు.

"ఇన్ని మాటలెందుకు సంధ్యా!సూటిగా నా కళ్ళలోకి చూసి చెప్పు.నేనంటే నీకు ప్రేమ లేదా?!" ఆర్ద్రంగా అడిగాడు.

సంధ్య తలెత్తి అతని కళ్ళలోకి చూసింది. తన పట్లగల ప్రేమనంతా వ్యక్తం చేస్తున్నట్లున్న ఆ కళ్ళని చూస్తూంటే తను 'నాకే హోదాలూ, అంతస్థులూ వద్దు బావా!

> ***జరిగినకథ 1:*** గోపాలరావు గారి కూతురు సంధ్య. తనకు ఆరోగ్యం బాగుండలేదని ఓసారి రమ్మని తనని పెంచి పెద్దచేసిన మామయ్య గోపాలరావుగారు వ్రాయటంతో వెంటనే బయల్దేరి వెళతాడు లక్ష్మణ్. సంధ్యని పెళ్ళిచేసుకోవాలనుకుంటాడు లక్ష్మణ్.

నువ్వంటే చాలు' అనేస్తుందేమోనన్నంత భయం కలిగి వెంటనే కళ్ళు దించుకుంది.

"చెప్పు సంధ్యా!"లక్ష్మణ్ రెట్టించాడు.

సంధ్య హఠాత్తుగా కూర్చుని అతనిమోకాలి మీద తల పెట్టుకుంది. "ఓహ్!నీకు నేను కోరుకున్న హోదా ఉండి ఉంటే ఎంత బాగుండేది బావా!" తగ్గు స్వరంలో అన్నది.

లక్ష్మణ్‌కి మరోసారి రూఢి అయింది. సంధ్యకి తనంటే ఇష్టమే! కానీ దాన్ని శిఖరాలను దాటుతున్న కోరికలు తెరల్లా కప్పేస్తున్నాయి. అతనేం మాట్లాడలేదు కానీ గోపాలరావుగారు మాత్రం ఆమె వంక వెటకారంగా చూసి.

"ఏం నీవాదం దీనికివర్తించదా?!లక్ష్మణ్‌కి వయస్సేం అయిపోలేదు.వయస్సుకి మించిన తెలివి తేటలూ ఉన్నాయి.ఇప్పుడు లేని హోదా మరో నాలుగైదేళ్ళ తరువాత రాకూడదా?" అన్నారు. సంధ్య ఒక నిమిషం మాట్లాడలేకపోయింది. చివరికి,"కానీ ఖాయం కాదుగా!" అన్నదెలాగో.

"చాల్లే ఊరుకో.", ఆమెని కసురుకుని, "ఇదీ లక్ష్మణ్ దీని వరస! అన్నారుగోపాలరావు గారు నిట్టూరుస్తూ.

లక్ష్మణ్ లేచి సూట్‌కేస్ లోనుండి బట్టలు తీసుకోటానికి ఉద్యుక్తుడౌతూ.

"పోన్లెండి మామయ్యా! సంధ్య అన్న దాన్లోకూడా తప్పులేదు. నిజమే! ఆమెకీ స్వయం నిర్ణయం తీసుకోగల హక్కు ఉంది" అన్నాడు.

గోపాలరావుగారి ముఖం వివర్ణమైంది. "నీ మొహం. దానికి మైనారిటీ తీరటానికింకా ఏడాది ఉంది."

లక్ష్మణ్ నవ్వాడు. "కానీ ఆడపిల్లలకు

మని ఏకాంత ధ్యానం ఎప్పుడమ్మా? ఆ వంచుకుని కూర్చున్న సంధ్యవంక చూస్తూ అన్నాడు.

గోపాలరావుగారి కెందుకో ఆవేశం ముంచుకొచ్చింది. "ఏమిట్రా మనో వికాసం! తన మనసులో ఏముందో తనే అర్థం చేసుకోకపోవటమా? లేక మామూలు మధ్య తరగతి కుటుంబంలో పుట్టి మిధ్యా ఆడంబరాలకోసం అర్రులు చాచటమా? అందరు ఆడపిల్లలూ ఇలాగే ఉన్నారా? దీనికే ఏదో పుట్టింది. ఏవో నవలల్లోనూ, కథల్లోనూ అందమైన ఆడపిల్లల్ని డబున్న హీరోలు ప్రేమించినట్టు తననీ ఎవరో ప్రేమించి పెళ్ళాడతారను కుంటోంది..."

"మామయ్యా!" లక్ష్మణ్ వారింపుగా చూసాడు. ఆయన అతన్ని పట్టించుకో లేదు.

"ఇది కథ కాదమ్మా! వాస్తవ జీవితం. ఇందులో నువ్వు కోరుకునే హీరోలు చాలా కొద్దిమందే ఉంటారు. వాళ్ళు మనకి లభ్య మౌతారన్న ఆశ లేదు. వింటున్నావా?"

సంధ్య చలనం లేనిదానిలా శూన్యంలోకి చూస్తూ కూర్చుంది. ఆమె మాట్లాడక పోవటంతో మరింత రెచ్చిపోయారు గోపాలరావుగారు.

"చూసావ్రా లక్ష్మణ్! దాని మూర్ఖత్వానికి జాలిపడాలా, అసహ్యించుకోవాలో తెలీటం లేదునాకు. తండ్రి చివరి ఘడియల్లో మృత్యుముఖంలో ఉన్నాడని తెలిసికూడా కనీసం ఆయన సంతృప్తికోసమైనా అతని మాటలు లక్ష్య పెట్టటంలేదంటే ... రేపు నేను పోతే దీని గతేమవుతుందిరా? వడి రోడ్లలో కుక్కలు చించిన విస్తరిలా ... ఓహ్! దుర్భరం." గొంతు చించుకుంటూ అన్నారు.

"మామయ్యా! మీరిలా ఉద్రేకపడితే..." అంటూనే అన్నాడు లక్ష్మణ్ అతని మాటలు పూర్తికాకముందే. "అబ్బా" అంటూ గుండె పట్టుకుని మూలిగారాయన. సంధ్య ఒక్క ఉదుటున లేచి భయం భయంగా ఆయన దగ్గరకు వచ్చింది.

"మామయ్యా! ఏమయింది?" లక్ష్మణ్ అదుర్దాగ అడిగాడు. అప్పటికే అతనిచేతుల్లో స్పృహ కోల్పోయా రాయన.

హఠాత్తుగా జరిగిన ఆ సంఘటనకి రెండు నిమిషాల పాటు స్తంభించిపోయిన

ఆవేకం కావాలి !

లక్ష్మణ్ వెంటనే తెలివి తెచ్చుకుని సంధ్యతో కలిసి ఆయనని హాస్పిటల్లో చేర్పించాడు.

రెండు పూర్తి రోజులు స్పృహ లేదు గోపాలరావుగారికి. సంధ్యని ఓదార్చటం, తనను తను ఓదార్చుకోటం రెండూ లక్ష్మణ్ మీదే పడ్డాయి. దానికితోడు డాక్టరుగారు కూడా ఆయన పరిస్థితి గురించి ఏ మాత్రం ఆశాజనకంగా మాట్లాడకపోయేసరికి అతని మనసు చివుక్కు మన్నది. దాని అర్థం ఏమిటో తెలికపోలేదతనికి. తన నెంతో ప్రియంగా పెంచిన వ్యక్తి చాలా కొద్ది వ్యవధిలో తనకి శాశ్వతంగా దూరమౌతాడంటే మనసులో ఎవరో వేళ్ళుపెట్టి దేవినంత బాధగా వుంది. గుండెపోటనేది చాలా భయంకరమైన వ్యాధి అనీ, ఈ క్షణం కాకపోతే మరో క్షణంలోనైనా ఇలాటి పరిస్థితి రాక పోదనీ తెలిసినా కూడా ఎందుకో ఈ బల

హీనత! తనకే ఇలా వుంటే ఇక సంధ్య కింకెంత బాధగా వుండివుండాలి? ఏవో కొన్ని విషయాల్లో అభిప్రాయ బేధాలొచ్చినా తండ్రి తండ్రే. ఒకవంక తండ్రి ఆరోగ్యం సరిగ్గా లేదనే ఆందోళనా, మరోవంక పెళ్లి విషయంగా మనసులో జరుగుతున్న మానసిక సంఘర్షణా ఆమెని బాగా క్రుంగదీసాయి. ఆమెను చూసి జాలి పడటం మినహా లక్ష్మణ్ ఏమీ చెయ్య లేక పోయాడు.

మూడో రోజు మధ్యాహ్నం మెలుకువ వచ్చింది గోపాలావుగారికి. వెంటనే ఆయన కళ్ళు లక్ష్మణ్ కోసం ప్రక్కకి చూశాయి. లక్ష్మణ్ ఆయన కదలటం చూసి చటుక్కున ముందుకి వచ్చాడు.

"లక్ష్మణ్! సంధ్యేది?" మంద్రస్వరంతో అన్నారాయన.

"ఈ రెండ్రోజులుగా భోజనమే చెయ్యడం లేదని సరస్వతమ్మగారు ఇప్పుడే భోజనానికి తీసుకెళ్లారు. ఈ పాటికి వచ్చేస్తూ ఉండాలి ఏదైనా మాట్లాడాలా? నేను వెళ్లి పిలుచుకు రానా?" అడిగాడు లక్ష్మణ్. అక్కడే వున్న నర్స్ ఆయనకి స్పృహ రావటం చూసి డాక్టర్‌గార్ని పిలుచుకు రావటానికి వెళ్ళింది.

లక్ష్మణ్ ప్రశ్నకి, గోపాలావుగారు వద్దన్నట్టు తల అడ్డంగా ఆడించి.

"లక్ష్మణ్! ఓ మాట ఇవ్వాలిరా నువ్వు" అభ్యర్ధనగా అడిగాడు.

"చెప్పండి మామయ్యా!" లక్ష్మణ్ సీసాలోనుండి గ్లాసులోకి టానిక్కు వంపుతూ అన్నాడు.

"సంధ్య... సంధ్యకేం తెలీదురా! దానికి తెలిసినదొక్కటే, మూర్ఖపు పట్టుదల. నువ్వు మరొక్కసారి ప్రయత్నించి చూడు దాన్ని మార్చగలవేమో! ఒకవేళ అది ఆ పట్టుదల వదలకపోతే నువ్వు స్వయంగా విచారించి నీకు మంచిదని తోచిన సంబంధం, దాని అభిలాషలకి అనుకూలంగా ఉన్న సంబంధం చూసి చేసెయ్యి — అంతేకానీ దానిమీద కోపం పెట్టుకోవద్దురా!"

లక్ష్మణ్ ఉలిక్కిపడ్డట్లు చూసాడు. "వన్నెంత నీచంగా అంచనా వేస్తున్నారా మామయ్యా!" బాధగా అన్నాడు.

గోపాలావుగారు నీరసంగా నవ్వి, "లేదురా! నేనెవర్నైనా మనసూర్తిగా నమ్మగలనూ అంటే అది నిన్నే అయినా నా సంతృప్తికోసం ఆ మాటలు చెప్పాను. సంధ్య వసోందా?" అడిగారు.

లక్ష్మణ్ కిటికీ దగ్గరికి వడిచి బయటికి చూసి కాస్త దూరంలో నడిచివస్తున్న సంధ్యకి చెయ్యి ఊపి త్వరగా రమ్మన్నట్టు సంజ్ఞ చేసి గోపాలావుగారి దగ్గరికి వచ్చాడు.

"వస్తోంది మామయ్యా! సంధ్య గురించి మీరేం బెంగ పెట్టుకోకండి. ఆమె సంగతి నేను చూసుకుంటాను," అన్నాడు ఆయన చేతిని తన చేతిలోకి తీసుకుంటూ.

గోపాలావుగారి కళ్ళు మెరిసాయి. "నా కది తెలుసురా! అందుకేసంధ్య మైనారిటీ తీరేదాకా అంటే ఈ ఒక్క సంవత్సరమూ సంధ్యకి రాబోయే నా ఆస్తికి నిన్ను గార్డియన్‌గా నియమిస్తూ చాలా రోజులక్రితమే విల్లు రాసాను. నేను ఇందాక చెప్పిన మాటలు గుర్తున్నాయి కదూ! దాన్నొక ఇంటిదాన్ని చేసే బాధ్యత నీదే!" ఆయాసం ముంచుకు రాగా ఒక క్షణం ఆగి, "సంధ్యని త్వరగా పిలువు లక్ష్మణ్! నా గుండె టకటకలు నీరసంగా నాకే వినిపిస్తున్నాయి." అతి కష్టం మీద అన్నారాయన.

లక్ష్మణ్ బయటికి వెళ్దామనుకునేసరికి సంధ్యే పరుగులాటి వడకతో లోపలికొచ్చి,

ధర్మపథం

ఆధారత్రయం

మనం కూర్చోడానికి ఉపయోగించే ఆసనాలలో ముక్కాలిపీట ఒకటి. దానికి మూడు కాళ్ళుంటాయి. అందులో ఏ కాలు లేకపోయినా పైనున్న కర్రపలక నిలవదు. ఒకటి పొట్టీ, మరొకటి పొడుగూ అయి వున్నా పలక నిలవదు. ఒకవేళ గట్టిగా మేకులు బిగించి, ఆ పలకను నిలిపినా, ఆ ఆసనం కూర్చోడానికి ఉపయోగించదు. ఆ మూడు కాళ్ళూ సమంగా ఉండినా – దానిమీదనున్న కర్రపలక నునుపుగా లేకుండా గరుకు గరుకులుగా ఉంటే దానిపై కూర్చోడం కష్టంగానె ఉంటుంది. విధిలేక కూర్చున్న ట్లనిపిస్తుంది.

దేశం సంగతీ కూడా యింతే!

దేశంలో నివసించే జనులకు కావలసిన ఆహారపదార్థాలూ, ఇతర వస్తువులూ ఆ దేశంలోనే ఉత్పత్తి కావాలిగాని వేటికీ ఇతర దేశాలపై ఆధారపడి ఉండకూడదు. అలా ఉన్నప్పుడే దేశం సుభిక్షంగా ఉంటుంది.

ఒక్క వస్తు సమృద్ధివల్ల ప్రయోజనం లేదు. ఉన్నచోటునుంచి లేనిచోటుకు వస్తువులను పంపిస్తా మనుకోండి. అవి అవతలి వాళ్ళకు చేరేలోపల ఎన్నో చిక్కులుంటాయి. బాగా గమనిస్తే అవి పోయే అవకాశమే ఎక్కువ. అందుచేత వస్తువులకు రక్షణ ప్రధానం. అది లేకపోతే వస్తూత్పత్తివల్ల కలిగే ప్రయోజనం ఉండదు. ప్రపంచంలో పండే ఆహారపదార్థాలలో నాలుగోవంతు ఎలుకలే తినివేస్తున్నట్లు లెక్కలు తెలుపుతున్నాయట! తగిన రక్షణ వుంటే ఆహార సమస్య చాలావరకూ తీరిపోయేదే!

కావలసిన వస్తువులు ఉత్పత్తి అవుతున్నా, తగిన రక్షణ వున్నా వాటి వినియోగం తగిన రీతిలో ఉండాలి. దానికి తెలివితేటలు అవసరం. అవి విద్యవల్లనే కలుగుతాయి. విద్య వల్లనే యుక్తాయుక్తవివేకం కలుగుతుంది. మనదేశంలో విద్యావంతులకు తగిన ప్రోత్సాహం లేదు. ఏ విషయంలో నయినా సరే, పలుకుబడిదే పైచెయ్యిగా ఉన్నది. అందువల్లనే నిపుణులు విదేశాలకు వెళ్ళిపోవడం సంభవిస్తున్నది. తగిన ప్రోత్సాహమే వుంటే వారు పైచోట్లకు వలసవెళ్ళవలసిన అవసరం వుండదు.

ముక్కాలిపీటకు మూడుకాళ్ళవలెనే దేశం సరియైన స్థితిలో ఉండడానికి వస్తూత్పత్తి, దానికి తగిన రక్షణ, వాటికి అవసరమైన వినియోగదారులు అనే త్రయమూ ఎంతో అవసరం. అవి వుండి – వాటిని నడిపేవారు సరియైన పద్ధతిలో నడిపిస్తే దేశం బాగుపడుతుంది. ఈ బాధ్యత అందరిపైనీ ఉన్నది.

—బులుసు వేంకట రమణయ్య

తండ్రి గుండెలమీద వాలిపోయింది.

ఆయన చేతులు ఆమె తలని ఆప్యాయంగా నిమరసాగాయి. కళ్ళు ఇక జన్మలో చూడలేనేమోనన్నంత తపనగా ఆమెని చూస్తున్నాయి. ఏదో చెప్పాలని ప్రయత్నిస్తున్నారు కానీ చెప్పలేకపోతున్నారు.

లక్ష్మణ్ డాక్టర్ని పిలుచుకురావటానికి హడావిడిగా బయటికి వెళ్ళాడు కానీ అతను డాక్టర్‌తో వచ్చేసరికే అంతదాకా సంధ్య జుట్టు నిమురుతున్న ఆయన చేతులు చలనరహితంగా ప్రక్కకి వాలి వున్నాయి. సంధ్య ఆయన మీదపడి వెక్కివెక్కి ఏడుస్తోంది. లక్ష్మణ్ ఆమెని ఆపాలని ప్రయత్నించలేదు. పైకి రాకుండా గుండెలో అదిమి పెడితే కన్నీరు సముద్రపు ఘోష కంటే ఎక్కువ అలజడి చేస్తుందని అతనికి తెలుసు. 'తను మగవాడై పుట్టినందుకు ఆ అలజడికి తట్టుకోక తప్పదు. కనీసం సంధ్య హృదయమైనా తేలికపడితే అంతే చాలు' అనుకున్నాడు.

తరువాతి కార్యక్రమాలు యథావిధిగా జరిగిపోయాయి. గోపాలరావుగారు పోయిన వార్త విని సంధ్య తల్లి తరఫున బంధువులు కొందరు వచ్చి ఆమెని ఓదార్చి వెళ్ళిపోయారు. సంధ్య పిన్నమ్మ పార్వతమ్మ మాత్రం అప్పట్లో కదిలేలా కనిపించలేదు.

గోపాలరావుగారు పోయాక ఎందుకో మునుపటంత చొరవగా సంధ్యతో మాట్లాడలేకపోయాడు లక్ష్మణ్. అదీగాక సంధ్య చుట్టూ ఎప్పుడూ ఎవరో ఒకళ్ళు వుండేవాళ్ళు. లక్ష్మణ్ కూడా గోపాలరావుగారి లాయర్‌తో బాగా స్నేహం కలిసిపోవటంచేత అతనితో మాట్లాడుతూ ఉండేవాడు. చెప్పుకోదగ్గ ఆస్తేంలేదు గోపాలరావుగారికి. కానీ ఆ లాయర్‌గారు గోపాలరావుగారి ఆప్తమిత్రుడవటంతో ఆయన ద్వారా భూముల మీది రాబడి విషయంలో గోపాలరావుగారి వ్యక్తిగత సమస్యలు తెలుసుకునే అవకాశం వచ్చింది. వాటిమీద తగినంత ఆదాయంలేదనిపించి సంధ్యతో సంప్రదించి సాధ్యమైనంత త్వరగా వాటిని అమ్మేయాలన్న నిర్ణయానికి వచ్చాడు. అది విని అక్కడే ఉన్న పార్వతమ్మ తన మనసులోని విషయం కదిపింది.

"భూములు అమ్మేస్తారు బాగానే వుందే అమ్మాయ్! ఇల్లు ఏం చేద్దామని! అదీ అమ్మేయకూడదూ? ఎవరో ఎందుకు? కాస్త తక్కువ ధరకి మాకే ఇచ్చేయ్. ఎంతయినా బంధువులం కద! ఆ డబ్బు నీ పెళ్ళికుదిరినప్పుడు కట్నకానుకలకి పనికొస్తుంది." లౌక్యంగా అందావిడ.

సంధ్య 'ఏం చెయ్యను' అన్నట్లు లక్ష్మణ్ వైపు చూసింది. లక్ష్మణ్ సూటిగా పార్వతమ్మకే సమాధానం చెప్పాడు. "అమ్మటం నాకిష్టం లేదండీ. ఎందుకంటారా? ఇప్పుడు పదిహేనువేలు చేసే ఇల్లు మరో ఐదేళ్ళుపోతే పాతికవేలు చేయవచ్చు. వేరే ఊళ్ళో ఉండే మీరైనా ఇక్కడ ఇల్లు కొనదల్చుకున్నారంటే అందుకేగా! పెళ్ళి సంగతంటారా! ధనరూపేణా ఇచ్చే ఆ కట్నమేదో ఇంటి రూపంలోనే ఇస్తాం. సంధ్యా! రెండేళ్ళపాటూ ఇల్లూ, ఫర్నిచరూ నాకు బాగా తెలిసిన ఓ ఆఫీసర్‌కి కాంట్రాక్ట్ బేసిస్‌మీద నాలుగు వేలకి అద్దెకిచ్చాను. చెక్కు నీ అకౌంట్‌లో డిపాజిట్ చేశాను. ఇదిగో పాస్ బుక్." సంధ్యకి పుస్తకం అందిస్తూ అన్నాడు. పార్వతమ్మ ముఖం మ్లానమైంది. సంధ్య అతని తెలివితేటల్ని మనసులో అభినందించుకోకుండా ఉండలేకపోయింది. నెలనెలా అద్దె రాబట్టుకునే అవస్థా, ఫర్నిచర్ అంతా మరో చోటికి చేర్చే అవస్థా తప్పిపోయాయి. కానీ తను... తనెక్కడ ఉండటం?

సరిగ్గా ఆమె మనసులోని ప్రశ్న గ్రహించినట్లు లక్ష్మణ్ సమాధానం చెప్పసాగాడు. "పోతే నువ్వు ఒంటరిగా ఉండటం నాకిష్టం లేదు. ఈ నాలుగు వేలు కాక భూముల మీద

వచ్చే డబ్బూ, ప్రావిడెంట్ ఫండ్ డబ్బూ... మొత్తం అంతటికీ సుమారు రెండువందల రూపాయల వడ్డీ వస్తుంది. దానికింకో యాభై కలుపుకుంటే మీ పిన్నమ్మల్లో ఒకరి దగ్గరో లేక మీ మామయ్యల్లో ఒకరిదగ్గరో పేయింగ్ గెస్ట్‌గా ఉండవచ్చు నువ్వూ, బామ్మగారూ! మీ ఇద్దరి గది ఖర్చూ, తిండీ ఖర్చూ నెలకి రెండువందల యాభై కంటే కాదనుకుంటాను. లేదా నాతో ఉండాలనుకున్నా నాకేం అభ్యంతరం లేదు." అంటూ ముగించాడు.

పార్వతమ్మ కళ్లు రెండు వందల యాభై రూపాయల సంగతి వినగానే మిలమిలా మెరవటం లక్ష్మణ్‌తోపాటూ సంధ్య కూడా గమనించకపోలేదు. "అదేం మాట బాబూ' మా సంధ్య మాకేం బరువౌతుందా! తల్లిపోయాక పినతల్లే తల్లిలాటిదంటారు. సంధ్యని మాతో ఉంచుకుంటాం." అన్నది.

లక్ష్మణ్ సంధ్యవంక చూసాడు.

"నేను కాలేజీలో చేరి బి. ఏ. చదువుదా

ఆమెకేం కావాలి?

మనుకుంటున్నాను పిన్నీ! హైదరాబాదుకే వెళ్లిపోతాం నేనూ, అవ్వగారూ! లక్ష్మణ్ బావకి ఇబ్బంది లేకపోతేనె అనుకో" సంధ్య లక్ష్మణ్ వైపు చూస్తూ అన్నది.

పార్వతమ్మ ముఖం పాలిపోయింది.

"ఇబ్బందేం లేదు. ఆ విధంగానైనా మామయ్య ఋణం కొంతైనా తీర్చుకుంటానేమో!" అన్నాడతను.

మార్నాడే పార్వతమ్మ ప్రయాణం కట్టింది. లక్ష్మణ్ కూడా హైదరాబాదుకి టిక్కెట్ రిజర్వ్ చేయించుకొచ్చాడు. సంధ్య దిగులుగా ఉండటం అతను గ్రహించకపోలేదు.

అతను సూట్‌కేస్ సర్దుకుంటూంటే సరస్వతమ్మగారు అతని దగ్గరికొచ్చింది. "అప్పుడే వెళ్లిపోతావా బాబూ! నువ్వూ లేకపోతే సంధ్యని ఓదార్చే వాళ్లే వుండరు" అన్నది.

"క్షమించండి. దక్కని వాటిని ఎలాగూ దక్కించుకోలేను. కనీసం దక్కిన ఉద్యోగాన్నైనా దక్కించుకోనివ్వండి సంధ్యకి చెప్పాను వారం, పది రోజుల్లో కాస్త పెద్ద ఇల్లు చూసి, రమ్మని ఉత్తరం వ్రాస్తానని. వెంటనే టెలిగ్రాం ఇచ్చి బయల్దేరండి. అక్కడ దింపుకుంటాను" అంటూ గంభీరంగా బయటకు వెళ్లిపోయిన లక్ష్మణ్ మాటల్లో రెండో భాగం మాత్రమే అర్థమైందావిడకి.

రైలు కదులుతూంటే విషాదంగా నవ్వుకున్నాడు లక్ష్మణ్. అయిపోయింది. మామయ్య శారీరకంగా దూరమైపోతే సంధ్య మానసికంగా తననుండి దూరమైపోయింది. వచ్చేటప్పుడు సంధ్య గురించి ఎన్నో ఊహలల్లుకుంటూ వచ్చిన తను ఇప్పుడు కేవలం ఆమె గార్డియన్‌గా మాత్రమే ఆమె గురించి ఆలోచించగల స్థితిలో తిరిగి వెళ్తున్నాడు. విధి విన్యాసాలంటే ఇవే కాబోలు!' అనుకున్నాడు నిట్టూరుస్తూ.

(ఇంకా వుంది)


నెగ్గండి
ప్రెస్టేజ్ తో—4 విజయ్ స్కూటర్లు మరియు 100కె పైగా
ఇతర గొప్ప బహుమతులు
Prestige
ప్రెషర్ కుకర్ యొక్క
'గొప్ప బహుమతుల'
పోటీ
విడిగా మొదటి, రెండవ, మూడవ మరియు కన్సొలేషన్ బహుమతులు ప్రతి మండలానికి—ఉత్తర, దక్షిణ, తూర్పు మరియు పశ్చిమ మండలానికి—అన్నీ కలిసి 100 పైగా బహుమతులు!
పోటీ పూర్తి వివరాలకి మరియు ప్రవేశపత్రానికి ఈ రోజునే మీ దగ్గరలోవున్న ప్రెస్టీజ్ డీలర్ని సంప్రదించండి.
పోటీ ఫలితాలు ముగింపు తేదీకి ఆరు వారాల లోపున ప్రకటించబడతాయి.
త్వరపడండి! మీ దగ్గరలోవున్న ప్రెస్టేజ్ డీలర్ వద్ద ప్రవేశ పత్రాలు తీసుకోండి.
Prestige
PREETT
టిటి. (ప్రైవేట్) లిమిటెడ్,
బెంగళూర్ 560 016
SAA/TTP/2289 R TEL



రావలసిన ట్రైనింకా రాలేదు.

రాదనుకున్న వర్షం వస్తోంది!

అరిపోయిన దీపాలప్పుడే వెలిగాయి. కరెంటు లైట్లు చాటుకి చీకటి పారిపోయి మాటేసుక్కూర్చుంది. మళ్ళీ ఎప్పుడు వెలుగుని కబళిద్దామా అన్నట్టు.

వర్షం తెరలు జనాన్ని వెనక్కి నెట్టుతున్నాయి.

నిమిషాలు నిట్టూర్పు లొదులుతున్నాయ్. దూరంనుండి చీమలా కనపడి చివరకు దెయ్యంలా రెండో ప్లాట్‌ఫాం మీదకు వచ్చిన ట్రైన్ జనాల్ని నోటిలో కుక్కుకుంటోంది. ఆయాసం తీర్చుకున్న ఆరో నిమిషానికి ఆకాశంలోకి ఓ కూతని విసిరేసి పరుగు పందెంలో పాల్గొన్న యువకునిలా ముందు నెమ్మదిగా కదిలి తరువాత వేగంగా పరిగెత్తింది రైలు.

రచయిత చినుకుల్ని సూదులతోను, రాళ్ళతోను పోల్చటాని కనువుగా మోటగా పడుతోంది వర్షం!

చినుకుల పులకరింతలు, అమ్మాయిల పలకరింపులు అంటే నాకు సముద్రపొడ్డున కూర్చుని విరిగిపోబోతున్న కెరటాల మీదకు గులకరాళ్ళిసరడమంత ఇష్టం. మనసుల్లో స్పందనని, శరీరాల్లో చైతన్యాన్ని కలిగింపజేసే శక్తి వర్షానికి, వనితకే ఉన్నాయేమోనని నా అనుమానం!

'వరుణదేముడు, వాయుదేవుడు చేసే హంగామాకి, ఉద్భవించే చలికి చక్కని సమాధానం 'తరుణి' తోడుండటమే'నని ప్రభాకర్ గాడి ఉవాచ.

అవును...


'ప్రభాకర్' అంటే జ్ఞాపకం వస్తోంది!

ఇపుడెక్కడున్నాడో? ఎక్కడో ఉద్యోగం చేస్తున్నాడని చెప్పారు మిత్రులు. వాడెలాగైనా లక్కీఫెలో! ఆడపిల్ల అందం వాడిలో కన్పిస్తుంటుంది. ఒక కారుమీద కాలేజికొచ్చి, వేరే కారుమీద ఇంటికెళ్ళగలిగేంత స్తోమత లేకపోయినప్పటికీ నలుగుర్ని కూడదీసి మిత్రులుగా చేసుకుని కాలం వెళ్ళబుచ్చడానికి వెచ్చించగల సొమ్ము, సత్తా వాడికున్నాయి. వేసుకున్న టెరీకాట్ చొక్కా నలగకుండా, కాలర్ వాలకుండా, ఫాంట్‌కు మన్ను అంటకుండా తీసుకునే జాగ్రత్తలలో మగువల మనసుల్ని ఆకర్షించాలనే తపన కనపడుతుంది. అలాగని రోడ్‌రోమియోలా వీధినపడి అల్లరిపాలవుతాడని అనుకోకూడదు. చిక్కని ఆడపిల్లల మనస్తత్వాలని చక్కగా పరిశీలించి అర్థం చేసుకుంటాడు – అంతేగాని వ్యర్థప్రయత్నాలు చెయ్యడు. వాడు విసిరిన వల ఎప్పుడూ విసిరివేయబడలేదని వినికిడి. ఇంచుమించు కాలేజీలోఉన్న సగం మంది సుందరాంగులను లోబరచుకున్నాడని విద్యార్థులందరూ చెప్పుకునేవారు.

నేను మొదట్లో ఆ మాటలు నమ్మేవాణ్ణి కాదు. వెధవ పచ్చబద్దాలు చెప్తున్నాడేమోనని అనుమానపడేవాణ్ణి. కాని ఒకసారి క్లాస్‌మేట్ ఇందిర ఇంటినుండి సెకండ్‌షో సినిమా విడిచిపెట్టిన సమయానికి బయటకు

నాకు తెలుసుగా గ్లైకోడిన్ నమ్మకమైనదని–

ఆమె దగ్గుకు ఇట్టే ఉపశమనాన్ని కలిగిస్తుందని...





భారతదేశంలో దగ్గులను నివారించే యితర మందులకన్న, గ్లైకోడిన్ ఎందరికో దగ్గునుండి ఉపశమనాన్ని కలిగించింది.

అందుకే ఇది ప్రథమశ్రేణికి చెందినది.

ఇది దగ్గు బాధించే అన్ని భాగాలలోనూ త్వరగా పనిచేసి త్వరితమైన, ఖచ్చితమైన ఉపశమనాన్ని యిస్తుంది.


- గొంతు మంటను తగ్గిస్తుంది.
- కఫమును తొలగించి జలుబు వల్ల వచ్చే దగ్గుల నుండి ఉపశమనాన్ని యిస్తుంది.
- సుఖ నిద్రను కలిగించి, ఛాతీలో కండరాల బిగువును తగ్గించి, సులభంగా శ్వాస పీల్చేందుకు తోడ్పడుతుంది.

దగ్గు ఎలాంటిదైనాసరే—పూర్తిగా అదపులోకి తెచ్చేందుకు మంచి రుచికరమైన గ్లైకోడిన్‌పై మీరు ఆధారపడవచ్చు.

Alembic

గ్లైకోడిన్—దగ్గులను కొట్టిపడవేయు భారతదేశపు ఛాంపియన్—
విశ్వసనీయమైన మందులను తయారుచేసే అలెంబిక్ సంస్థ ఉత్పాదన.

everest/519/ACW-tl



రాలిన ముత్యాలు

......శ్రీ సోమసుందర్......

నింగి ఒంగి పుడమిని
ఒక ముద్దు పెట్టుకొనినచోట
కడలి చేతులెత్తి పిలిచి
నదిని అదుముకొనిన చోట
నరుల హృదయ తోషజలధి
పరవశించి తరగలించు !

వస్తున్నాడు. అడిగితే ముందుగా తడబడి తరువాత చిరునవ్వు నవ్వి విషయం బయట పెట్టాడు. నేను ఆ విషయాన్నంత సీరియస్‌గా తీసుకోలేదుగాని ... కాలేజీ చివర్రోజున జరిగిన సంఘటన మాత్రం మరుపు రానిది. మదిలో మెదిలి కలవరపెట్టేది.

ఆ రోజు బాగా జ్ఞాపకం...

* * *

కాలేజీ బ్యూటీ కళ్లముందు కదుల్తోంది.

ఎరుపురంగు చీరలో తెల్లని శరీరాన్ని ఇరికించుకుని వంపుల వయ్యారాన్ని విసురుతున్న నీలిమ హుషారుగా నడుస్తోంది. ఎప్పుడూ హుషార్‌గా ఉండే నీలిమ విష్ చేయడమే జీవితం ధన్యమైపోయినట్లుగా భావిస్తుంటారు కళాశాలలోని కాబోయే భావిపౌరులు! కొనదేరిన ముక్కు చూడముచ్చటగా నుండి విద్యార్థుల హృదయాలలో బాకులా పొడుస్తుంటుందని ప్రభాకరే ఎప్పుడో అన్నట్లు గుర్తు. విశాలమైన ఆ మెరిసే కళ్ళు, విల్లులా వంగిన ఆ నడుము ప్రత్యేకాకర్షణలు.

"రాజూ"

ప్రభాకర్ గాడి పిలుపుతో చూపులు నీలిమ మీంచి తప్పించక తప్పలేదు. ఎన్నిసార్లు పిలిచాడోగాని కోపం వచ్చినట్లుంది – గట్టిగా అరిచాడు.

"ఏరా ప్రభా నీకు బుద్ధి లేదట్రా ! ఏదో కుర్రాడు... కాలేజీ ఆఖర్రోజున కక్కుర్తి పడుతుంటే డిస్టర్బ్ చేస్తావెందుకురా !" మోహన్ జోక్ చేశాడు.

"అన్యాయం రా బ్రదర్! నా నీలిమనలా చూడటం" ప్రభాగాడు ముభావంగా అన్నాడా మాటలు. వాడలా అనగానే నేను ఆశ్చర్య పడ్డాను. మిగిలిన నలుగురు మిత్రులూ కళ్ళు మిటకరించారు.

నీడ

"ఏరోయ్! పొద్దుటే డోసు పుచ్చుకున్నావా? కొత్తగా మాట్లాడుతున్నావ్" ఆనంద్ సిగరెట్ పొగను రింగ్‌లొదల్డం మానేసి అడిగాడు.

అందరివంకా ఒక్కసారి చూశాడు ప్రభాకర్.

చిరునవ్వు నవ్వాడు. ఆ నవ్వు చువ్వలని కాల్చి కళ్ళల్లో పెట్టినట్లుంది.

"వెధవ నవ్వు నవ్వక విషయం చెప్పు" రెండేళ్ల పరిచయాన్ని పురస్కరించుకుని అడిగాను.

"నన్నడుగుతావెందుకు విశ్వాన్నే అడుగు."

విశ్వంవైపు తిరిగాడు వాడు.

"అప్పే నాకేం తెలుసురా! రాత్రి ఒంటిగంట తరువాతనుకుంటాను నీలిమ రూమ్ నుండి వెలుపలికొస్తున్నాడు మనవాడు."

"ఆఁ!" అందరూ ఒకేసారన్నారు.

"అంతరాత్రి అక్కడ కెందుకెళ్ళావురా?" కిషోర్ విషయాన్నర్థం చేసుకోవటానికి ప్రయత్నిస్తున్నాడు.

అందరి బ్రెయిన్లలో అనుమానాల చెయిన్లు లింకెలు లంకెలు పడటంలేదు.

"అర్ధరాత్రి! 'అమ్మాయి' – అందులోనూ అందమైన అమ్మాయి – రూముకి 'మగవాడు' ఎందుకు వెడతాడురా!" అదే చిరునవ్వు.

"ఆహా! ఇంతమంది అమ్మాయిల్ని చూశానుగాని నీలిమి ఇచ్చినంత ఆనందాన్ని ఎప్పుడూ పొందలేదు. రియల్లీ! అయామ్ ఏ లక్కీ పెలో! ఆహా! చెప్పలేననుకోండి. వెరీ స్వీట్ గర్ల్...మార్వలెస్" సెకండియర్ పండబెట్టుకున్న ఇంగ్లీషు భాషా పరిజ్ఞానాన్ని ప్రయోగిస్తున్నాడు.

బెల్ కొట్టారు!

వాడు కదిలాడు. మేమూ కదలక తప్పలేదు నేను ఇంతకు ముందు వాడు చెప్పిన అమ్మాయిల వ్యవహారాల్ని నమ్మినప్పటికీ ఇది నమ్మలేక పోయాను.

'కిషోర్' పరీక్ష చెడగొట్టాడు.

కాలేజీ గ్రవుండ్ రంగు రంగులతో రద్దీగా వుంది.

మేం వాడు చెప్పింది నమ్మినట్లు అర్థం చేసుకున్నట్లున్నాడు ప్రభాకర్. బుజావు చేయడానికే అన్నట్లు అటువైపుగా వస్తున్న నీలిమని పలకరించాడు

"రాత్రి బాగా నిద్దర పట్టిందా ?"

"ఫర్వాలేదు" నవ్విందామె.

తర్వాత కాస్సేపు మాట్లాడి వెళ్ళిపోయిందామె...

"చినబాబుగారూ బండొస్తోంది"

"ఆఁ" ముసలయ్య పిలుపుతో నా ఆలోచన్లకి ఆటంకం కలిగింది. విసుక్కున్నాను. పాతికేళ్ళు నిండకుండానే జీవన సమరంలో ఓడిపోయిన నిరుద్యోగి యువకునిలా నీరసంగా వచ్చి వాలింది రైలుస్టేషన్లోకి.

సూట్‌కేస్ పుచ్చుకుని వర్షం ఇనుప తెరలను ఛేదించుకుని వెడుతున్నాడు ముసలయ్య. వాడి వెనుకనే నేను. ఎక్కవలసిన కంపార్ట్‌మెంట్ చేరాక వాడి చేతిలో ఒక పచ్చనోటు పెట్టి కదులుతున్న ట్రైనెక్కాను. తను ముసలి వాడిని కాననే భావన ఇతరులకు కలగాలనే తపన నిటారుగా నడవాలనే వాడి ప్రయత్నంలో ప్రదర్శిత మవుతుంది. చలి వలన వణుకుతున్న ముసలయ్య తుప్పుపట్టి వంగిన మేకులా ఉంటాడు. మనిషి బాగా దూరమయ్యాడు.

3 నెలలప్పుడు పాపకు యిచ్చే ఘన ఆహారం మిగతా జీవితపు స్వరూపాన్ని నిర్ణయిస్తుంది;

కేవలం పాలుయిస్తే చాలదని డాక్టర్ల అభిప్రాయం



డాక్టర్లు సిఫార్సు చేస్తారు

ఫారెక్స్®

సంతులిత ఘన ఆహారం
త్వరగా సంపూర్ణమైన పెరుగుదలకోసం



పాపకు 3 నెలలు వచ్చాయంటే, పెరిగే సమయం మొదలైందన్న మాట.
పాప శరీరమూ దానితో బాటే మెదడూ పెరగటం ప్రారంభిస్తాయి. అప్పుడు పాలు మాత్రమే యిస్తే చాలదు, అసలు తల్లి పాల నుంచి మార్చే యీ సమయమే ఎదుగుదల సమయం. సున్నితమైన పాప జీర్ణకోశానికి యింట్లో అందరూ తినే ఆహారాన్ని తిని అరిగించుకునేలాగ చెయ్యాలి. దానికి ఫారెక్స్ యివ్వడం కన్న మించినదిలేదు.


డాక్టర్లు ఫారెక్స్ యివ్వమని సిఫార్సుచేసే కారణం—
పెరిగే పాప అవసరాలకు కావలసినది దీనిలో ప్రత్యేకంగా సంతులితం చేయబడటం.
ఫారెక్స్‌లో, ఆరోగ్యమైన రక్తమూ, శక్తి ని యిచ్చే యినుము సరియైన ప్రమాణంలో ఉంది— తల్లి పాల నుంచి మార్చేటప్పుడు యిచ్చే ఏ యితర ఆహారంలోనూ యిది యింత సరియైన పద్ధతిలో సంతులితం చేయబడలేదు.
ఫారెక్స్‌లో గల కాల్షియం, విటమిన్ డిలు పాపకు పటిష్ఠమైన ఎముకలూ, గట్టిపళ్ళూ సమకూరుస్తాయి. సరియైన ప్రమాణంలో గల ప్రొటీన్లు, మెదడునూ, శరీరాన్నీ త్వరిత గతిలో పెరిగేలా చేస్తాయి. పాప అవసరాలకు కావలసిన శక్తి యిస్తుంది. అందుకే తల్లులు మిగతా వాటికన్న ఫారెక్స్‌నే ఎంచుకుని యిస్తున్నారంటే ఆశ్చర్యం ఏమీ లేదు.

ఫారెక్స్, తల్లి పాలనుంచి మార్చే సమయంలోని ఆదర్శ ఆహారం
వివిధ రకాల ఆహారాలతో కలిపినప్పుడు రుచిగా ఉండేది ఒక్క ఫారెక్స్ మాత్రమే. పళ్ళు, కూరగాయలు, పప్పు, మాంసం, గుడ్లు లాంటి అవసరమైన ఆహార పదార్థాలను ఫారెక్స్‌తో కలిపి పాపకు అలవాటు చేయవచ్చును. మీ పాప వీటిని రుచిగా, యింట్లో అందరితో బాటు యిష్టంగా తింటుంది.

ఫారెక్స్ పుస్తకం కోసం, రూ. 2 తగ్గింపు పథకం కోసం రాయండి...
మీపేరు, విలాసం (ఏ భాషలో పుస్తకం కావాలో రాయండి), దానితో బాటు 25 పై. స్టాంపులు, పోస్ట్ బ్యాగ్ 19119, బొంబాయి 400 025కి రాయండి.



LIL.GF.53-934 TL



పీడ

లోపలికి చూశాను. ఎవరూ లేరు–నిరాశ చెందాను. భయం వేసింది. అణిచిపెట్టాను. ద్వారం దగ్గరికొచ్చాను. స్టేషన్ బాగా దూరమయింది.

లోపల వెలుగు చక్కగా ఉంది.

బయట చీకటి చిక్కగా ఉంది.

వర్షం అలా పడుతూనే ఉంది.

సూర్యుడు మీద ఉమ్మేయడానికి ప్రయత్నించే మనుషుల్లా గుడ్డిగా అక్కడక్కడా వెలుగుతున్న దీపాలు విడిచిన ఊరు దూరమైపోతున్నట్లు తెలుపుతున్నాయ్,

బాత్‌రూమ్‌లో చప్పుడైంది.

"అమ్మయ్య! ఎవరో ఉన్నారు. గమ్యానికి ఒంటరిగా పోనక్కర్లేదు – తోడుంది." అనుకుని సంతృప్తి చెందాను.

ఆరు గంటల ప్రయాణాన్ని కూడా మూరేళ్ళ జీవితంతో పోల్చవచ్చునేమో?

నవ్వొచ్చింది.

మనిషికి తోడుండాలి. తోడు లేకపోతే మనిషి జీవించలేడు. ఆఖరికి అడుక్కునే వాడికికూడా తోడుకావాలి. తోడులేని-కోరుకోని – మనిషిని వెతకటం కష్టమేమో? ఆ తోడు ఆడ? మగా?? అనేది ప్రశ్నార్థకం కాదనుకుంటాను.

బయట ఏమీ కనపడటంలేదు – చీకటి తప్ప. కదిలాను సీట్లో కూర్చున్నాను. రెండో మనిషి తాలూకూ సూట్‌కేస్ కనిపించింది. బాత్‌రూమ్‌లో ఉన్నది ఆడో, మగో తెలీలేదు. ఐదు నిమిషాలు ఓపిక పట్టడానికే నిర్ణయించుకున్నాను.

శబ్దం అయింది. తలుపు తెరుచుకుంది.

కళ్ళు మెరిశాయి! మనసు చలించింది.

యువతి! పరువంలోనున్న పడుచు.

సామాన్యుని జీవితంలా అస్తవ్యస్తంగా ఆమె వంటిమీద చీర! మగపురుగు వాసన తగిల్నట్లుంది. చక్కాలోపలి కెళ్ళిపోయింది.

ఫర్వాలేదు. అందమైన అమ్మాయి. ప్రయాణం చక్కగానే సాగుతుంది. ఆమె బయటికొచ్చింది. స్నానం తలార చేసినట్లుంది. పొడుగాటి కురులు. తెల్లటి చీర. తెల్లటి జాకెట్. దివినుండి నడిచి వచ్చిన దేవకన్యలా ఆమె నడిచి కిటికీ పక్కసీట్లో కూర్చుంది. నేను ఊహించుకున్నట్లే ఆమె నాముందు కూర్చోలేదు. ఆమెను పలకరించాలనుంది. పరిచయం పెంచుకోవాలనుంది. ఎలాగో తెలీలేదు.

నరాలు జివ్వుమన్నాయ్! ఆమె చేతులు తగిలాయేమో ననుకున్నాను. కాదు... గాలి! ఆమె కిటికీ అద్దం పైకి లేపింది. ఆమె బయటకు చూస్తోంది. ముంగురులు ముఖంపై నిలవటంలేదు.

"కాస్త అద్దం దించుతారా?"

ఆమె మాట్లాడలేదు. నేనే వెళ్ళాను.

"సారీ!" అంటూ అద్దం దించేసింది.

"మీరు చదువుకున్నారా?" పిచ్చి ప్రశ్న.

"ఏం అలా అనిపించటం లేదా?" అడిగిందామె.

తెల్లమొహం వేశాను.

"అబ్బే పూరికినే అడిగాను."

నవ్వుకుంది. నాపేరు చెప్పి ఆమె పేరు అడిగాను. చెప్పింది 'కళావతి'. స్వీట్‌నేమ్!

"ప్రయాణం ఎంతవరకు?" చెప్పాను.

"నా కంటే ముందే దిగిపోతారన్న మాట" అంది. అంటే ఆమె ఇంకా దూరం వెళ్తాలన్నమాట. ఇంకేం మాట్లాడలో తోచలేదు.

"మీరు చాలా అందంగా ఉన్నారు" భయం వేసింది.

"ఎంత?" నవ్వు నాపుకుంటూ అడిగింది.

"కొరుక్కుతినాలనిపించేంత" ధైర్యం చేశాను.

నవ్వింది. బుగ్గమీదున్న పుట్టుమచ్చ నవ్వినప్పుడు పడిన సొట్టలో మాయమయింది. ఆ నవ్వు నన్ను పిచ్చివాణ్ణి చేస్తోంది. వెలుగులో మెరుస్తున్న ఆమె శరీరం నా మనసును తన వైపుకు లాక్కుంటోంది. నాలో ఏదో మార్పు వస్తున్నట్లు గమనించాను. కోరిక పెగరేగుతోంది. నరాలు మెలితిరుగుతున్నాయి.

ఆమె కిటికీ అద్దంతీసి మళ్ళీ మూసింది. గాలి చల్లగా తగిలింది. వర్షం ఇంకా తగ్గలేనట్లు అద్దంమీద నీటి బిందువులు కారుతున్నాయి.

ప్రభాకర్ మాటలు మదిలో మెదలుతున్నాయి.

"వరుణదేవుడు, వాయుదేవుడు చేసే హంగామాకి ఉద్రేకించే చలికి చక్కని సమాధానం తరుణి తోడుండటమే!"

మొట్టమొదటి సారిగ శరీరం స్త్రీ తోడు

(36 వ పేజీ చూడండి)

సీరియల్

డాక్టర్ వనిత

గంటి వెంకటరమణ

ఈ నిరంతర అన్వేషణలో ఆమె తన జయాప జయాల గురించి ఆలోచిస్తోంది ఈయన 'మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ' పరిచయవాక్యాలు వింటూనే ఆమె చెవుల్ని నమ్మలేనట్లు ఝల్లిపడింది. ఆమె శరీరం స్వాస్థ్యం తప్పినట్లు అయింది. మెదడులో ఏదో సంచలనం. స్పృహతప్పిపోదుకదా అనిపిస్తోంది.

'ఈ కార్యక్రమాలు ప్రతి ఏడూ జరుగుతున్నవే. ఈనాటి యీ కార్యక్రమానికి ముఖ్య కారణం యీయన ఈ స్కూలు యిన్ని సంవత్సరాలుగా వెనుకబడివుంది. గత ఐదు సంవత్సరాలుగా యీయన స్కూల్ పురోభివృద్ధికి తెర వెనుక నిలిచి సహాయం చేశారు.'

'ఇప్పుడు యీ స్కూల్ కమిటీకి మూల స్తంభంగా యీయన్ని పరిచయంచేసే భాగ్యం యిన్నాళ్ళకు కలిగింది.'

కరతాళ ధ్వనులు ... వనితకి అవేమి వినిపించడంలేదు. ఎందరో ఉపన్యాసాలు యిచ్చారు. కమిటీ ఛైర్మన్‌గా పరిచయంచేస్తూ ముగించారు చివరకు. రెండుగంటల తరువాత జనగణమన...తో కార్యక్రమం పూర్తయింది.

వనిత సోఫాలోంచి లేచింది. నెహ్రూ వచ్చాడు. లవకుశ డ్రామాలో అతను వేసిన వేషం ఆమెని మరింత కలవరపెట్టింది.

ఆమె చేయి అందుకుని 'పద మమ్మీ!' అన్నాడు. వనిత సర్వమూ కోల్పోయినదానిలా అడుగులు భారంగా వేస్తోంది. ఏమేమో ఆలోచించుకుని యిక్కడికి వచ్చింది. ఆమె సాహసం చేయలేకపోయింది. కొడుకు వెనుకే తడబడే అడుగులతో కదిలి వెడుతోంది.

జనం కార్లల్లో, స్కూటర్లమీద తప్పుకుంటున్నారు. తన కారున్నవైపు నెహ్రూ దారితీస్తోంటే ఆమె దిక్కుతోచనిదానిలా నడుస్తోంది.

'వనితా...'

గాంధీ పిలుపు...వనిత అకస్మాత్తుగా వెనుకకు తిరిగింది.

'వనిత కదూ మీరు. నేను పొరబడలేదు. ఎప్పటికైనా యిలా యాదృచ్ఛికంగా కలుసుకుంటామనే నమ్మకం నాకుంది. హలో వనితా! ఎన్నేళ్లకి ఎన్నేళ్లకి.'

గాంధీవైపు విస్ఫారిత నేత్రాలతో తడిసిన కనుదోయిలో ఆశ్చర్యం, ఆనందం కలగాపులగంకాగా

(గత సంచిక తరువాయి)

ఆమె ... 'అవును నేను వనితనే!' అంది జవాబుగా.

'పదండి ... ఎక్కడుంటున్నారు. ఏం చేస్తున్నారు. అంతా క్షేమమేకదా ... జాడా జవాబులేని వీడు యెలా వూడిపడ్డాడని ఆశ్చర్యపోతున్నారా? ఓహ్ వనితా! నాకెంత ఆనందంగావుందో యెలా చెప్పను.' గాంధీలో అప్పటికీ ఇప్పటికీ మార్పులేదు.

వనిత కారు డోర్ తెరిచింది. ముందు సీట్లో అతను కూర్చున్నాడు. అప్పటికే నెహ్రూ వెనుక తలుపు మూసుకుని మౌనంగా కూర్చుండిపోయాడు. వనిత కారు యింటివైపు పోనిస్తోంది.

గాంధీ వున్నట్లుండి నిట్టూరుస్తూ మధ్య మధ్య మాట్లాడుతూ ఆమెతో మాట్లాడుతూనే వున్నాడు. అతనికి యిన్నేళ్ల వియోగం యీ కొద్దికాలంతోనే సరిపోదు మాట్లాడేందుకు అనిపిస్తోంది.

గాంధీ మాటలమధ్య యిల్లు వచ్చేసింది. వనిత కారుని గేటు పక్కన ఆపి 'రండి' అంది.

డ్రైవర్ కారు గారేజ్‌లోకి తీసుకువెళ్లాడు. తలుపు తెరిచి రావుగారు వనిత వైపూ, మనవడి వైపూ అతనివైపు ప్రశ్నార్థకంగా చూశారు.

నెహ్రూ రెండడుగులు ముందుకువేసి 'నేను చెప్పాను చూడండి. ఆయనే యీయన శ్రీ మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ!' అన్నాడు రావుగారితో.

ఆయనకి గాంధీ నమస్కారం చేశాడు.

వనిత నవ్వి 'అంతే కాదు నాన్నగారూ మేమిద్దరం పన్నెండేళ్ళ క్రితం స్నేహితులం' అంది.

'అలాగా' అన్నారాయన.

తండ్రితో భోజనం చేస్తున్నప్పుడు చెప్పింది వనిత అతనితో పరిచయం ఎలా మొదలై తాత్కాలికంగా అంతమైందో?

రావుగారు శ్రద్ధగా విని గాంధీ వైపు చూస్తూ 'పేరులో ఏముంది? అంటారు మనవాళ్ళు. చిన్నవారు మీరు. అయినా మీ పేరులో ఎంత ఆకర్షణ? ఎంత పెన్నిధి?' అన్నారు.

గాంధీ స్వచ్ఛంగా నవ్వి 'దాని దేముంది' అన్నాడు. గాంధీని బలవంతంగా వుంచేశారు ఆయన. అంతవరకూ గాంధీ దృష్టిని నెహ్రూ ఆకర్షించలేదు.

'అంకుల్ మనం తాతగారి రూమ్‌లో పడుకుందాం రండి' అన్నాడు నెహ్రూ.

నెహ్రూ వెనుక వనిత నిలుచుని నెహ్రూ క్రాఫ్‌లోకి చేతివ్రేళ్ళను పోనిస్తూండిపోయింది.

గాంధీ తన తెలివి తక్కువతనానికి సిగ్గుపడ్డాడు. వనిత మెడలో ఆభరణాలేమీ లేవు. చివరికి గొలుసువంటిది కూడా లేదు. ఆమె చెవులకి బంగారు రింగులు వున్నాయి. కాళ్ళకి మెట్టెలు మొదలైన వైవాహిక చిహ్నలేమీ లేవు. మరి యితను... అతను ప్రశ్నార్థకంగా చూస్తూ 'యితనెవరూ?' అని అడిగాడు.

వనిత కళ్ళు రెండూ పైకెత్తింది. ఆ కళ్ళల్లో ముత్యాల్లాంటి బిందువు లున్నాయి. 'వీడు నా కొడుకు' అంది. అంతలోనే దుఃఖం ఆమెను మాట్లాడనీయలేదు.

గాంధీ ఆశ్చర్యంగా చూస్తూండిపోయాడు. వనిత మొహానికి చీరకొంగును అడ్డం వేసుకుని లోపలికి వెళ్ళిపోయింది.

నెహ్రూ వైపు తన చేతిని చాపి 'పద బాబూ' అన్నాడు గాంధీ.

పది గంటలు దాటి చాలాసేపు అయింది. గాంధీ పక్కమీద పడుకున్నాడు. దూరంగా మరో మంచంమీద నెహ్రూ నిద్రపోకుండా గాంధీ వైపు

జరిగిన కథ 9 : తల్లి యామినిని చూడ్డానికి ఢిల్లీ నుంచి హైదరాబాద్ వచ్చిన డాక్టర్ వనితకి రైల్లో తారసపడ్డ ఎమ్. కె. గాంధీ తన అందంతో ఆమె హృదయంలో తిష్టవేస్తాడు. తనను ఎంతో ప్రేమగా చూచే మేనమామ భార్య శ్రీదేవి భర్తృ పరిత్యక్త అయిన తన తల్లిపట్ల నిర్దాక్షిణ్యంగా వుండటం బాధిస్తుంది వనితని. శ్రీదేవి నరహరిల రెండో కొడుకు గోకుల్ ఇంజనీర్. తనను పెళ్లాడమని గోకుల్ అనటంతో గాంధీ గుర్తుకొచ్చి ఎటూ నిర్ణయించుకోలేక పోతుంది వనిత. గతంలో... యామిని కిష్టం లేకపోయినా భగవన్నారాయణరావుతో వివాహం జరిపిస్తాడు తండ్రి వేణుగోపాల్. పాశ్చాత్య నాగరికతపై మోజున్న భర్త కోపతాపాలకి హడలిపోతుంది యామిని. తన మాటే నెగ్గాలనే రావ్ మనస్తత్వానికి ఎదురు తిరగాలనుకుంటుంది యామిని. చదువుకోకపోవటం అనర్హతగా యామినిని వదిలి లండన్ వెళ్లిన రావ్ అక్కడ మరో పెళ్లి చేసుకుంటాడు. గోకుల్‌తో పెళ్లయిన వెంటనే అమెరికా బయల్దేరిన వనిత తండ్రిని కలుసుకోవాలనుకుంటుంది. గాంధీ తండ్రి పట్నాయక్‌గారు రాజకీయవాది. గాంధీతోపాటే పట్నాయక్ ఆదరణలో పెరిగిన హరిజన యువతి కాదంబరికి గాంధీని వివాహమాడాలనుంటుంది. వనితకి వివాహ మయిందని తెలిసిన గాంధీ వ్యాకులత చెందుతాడు. గోకుల్ కోరుకునే సంఘ జీవనానికి అలవాటు పడలేకపోతుంది వనిత. తన ఎదుటే గోకుల్ పరాయి స్త్రీని చేరదీయటంతో మనసు విరిగిపోయి గోకుల్‌ని వదిలి హైదరాబాద్ వచ్చేసిన వనిత కొడుకు నెహ్రూతో తండ్రి దగ్గర స్థిరపడుతుంది. కాలచక్రంలో పదేళ్లు తిరిగిపోయిన తర్వాత ఓరోజు నెహ్రూ తమ స్కూలుకి మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ వచ్చారనటంతో వనిత హృదయంలో అలజడి ప్రారంభమౌతుంది.

చూస్తున్నాడు. గాంధీ అటువైపు చూసి నెహ్రూ పడుకోనందుకు అతని వైపు పరిశీలనగా చూస్తూ 'నీకు నిద్రపట్టడం లేదా బాబూ' అని అడిగాడు.

నెహ్రూ తల వూపి 'లేదు' అన్నాడు.

'ఏం ఎందుకనీ ?'

'మధ్యాహ్నం నుంచీ నిద్ర వస్తోందండీ. కా యిప్పుడు అమ్మ లేదు నిద్ర రావడంలేదు.'

'పోనీ నా పక్కన పడుకుంటావా.'

'ఓం' నెహ్రూ మంచంమీద నుంచి లే గాంధీ పక్కన పడుకున్నాడు. గాంధీ అడిగాడు 'నీ పేరు ఏమిటి బాబూ.'

'నెహ్రూ అండి.'

గాంధీ కొద్దిగా చలించాడు. పసివాడిని అంత కంటే ఏమీ అడగలేకపోయాడు. ప్రశ్నలూ, జవాబులూ ఎన్నో? అతని మస్తిష్కంలో ప పురుగుల్లా ప్రవేశించాయి ఆలోచనలు. గాంధీ ఏమేమో చెబుతున్నాడు నెహ్రూ. చెబుతూనే ని పోయాడు. గాంధీ నిద్ర లేక పక్కమీద అశాంతి అటూ యిటూ తిరగసాగాడు.



* * *

'మరి నే వెళ్లొస్తాను.' రావుగారి దగ్గ సెలవు తీసుకుందుకు వచ్చి నిలబడ్డాడు గాంధీ.

ఆయన ఒకసారి తలెత్తి 'వూఁ' అ నిట్టూర్చారు.

వనిత హాస్పిటల్‌కి వెళ్లేందుకు సిద్ధంగ వుంది. అతను బయటకి రాగానే ఆమె కనిపించింది గాంధీ ఆమెతో వెడుతున్న సంగతి చెప్పాడు.

వనిత ఉలిక్కిపడ్డట్లు చూసింది. రావుగార తలుపులు తెరుచుకుని గది బయటకు వచ్చారు ఆయన వనితవైపు చూస్తూ 'నువ్వు యివాళ్టి రెస్ట్ తీసుకోమ్మా ! రేపు వెడుదువుగాని. నేను మానుకుంటాను.' అన్నారు.

ఆయన వడివడిగా అడుగులు వేసుకుంటూ వెళ్లిపోయారు. వనిత చేతిలోవున్న స్టెతస్కోపు యూనైన్ మ్యాలుమీద పెట్టేసి 'రండి' అంి అతనితో.

గాంధీ ఆమె వెనుకే లోపలికి ప్రవేశించాడు ఇద్దరూ ఒకరి కెదురుగా మరొకరు కూర్చున్నారు ఇద్దరిమధ్యా నిశ్శబ్దం ఏర్పడింది. ఐదునిమిషా మౌనాన్ని భరించలేనట్లు గాంధీ అడిగాడు 'అసలేం జరిగింది వనితా ? ఆయన కనిపించరేమి లేరా యిక్కడ ?'

వనిత తలతిప్పి 'లేరు.' అంది.

అతనీసారి తలెత్తి ధైర్యంగా అడిగాడు 'ఏమైంది ? ఎక్కడున్నారు? అతనూ డాక్టరేనా.

'లేదు. ఆయన డాక్టరుకాదు. గోకుల్ మా బావ. ఆనాడు ట్రైన్ ప్రయాణంలో కలి వెళ్లిన తరువాత నేను మిమ్మల్ని యెన్నడూ మరిచి పోలేదు. స్నేహితుడుగా, ఆత్మీయుడిగా గుర్తుకు వచ్చే ఏకైక వ్యక్తి మీరే.'

'నేను హైద్రాబాద్ వెళ్లాను. అక్కడ అప్పుడే అమెరికా నుంచి వచ్చిన బావతో వివాహం నిశ్చయం అయింది. నేను 'కాదు — అవునూ !' అనే సమస్య లేదు. మా వివాహం జరిగిపోయింది. గోకుల్‌తో నేను అమెరికా వెళ్లాను. అక్కడున్న కొద్ది కాలంలోనూ జీవితాన్ని మొత్తం అనుభ వించాను. అయిపోయింది బావకీ నాకూ మధ్య తెగతెంపులు. అతను నన్ను మోసంచేశాడు. ఆ అలవాట్లకు తను సర్దుకుపోయినట్లు నేను యిమడ లేకపోయాను. అతను పరాయి స్త్రీతో నా యెదుటే ... భార్యనైన నన్ను అతను ఆదమరిచిన ఆ స్థానంలో వున్నందుకు నాకు మామూలు స్త్రీ మాదిరిగానే ఈర్ష్య కలిగింది. నేను వచ్చేశాను. అతనికీ నాకూ మధ్య డైవర్స్ అనే అంతులే దూరం ఏర్పడిపోయింది. ఇప్పుడు నాకు బెంగ బాధా లేదు.'

'కానీ ... భగవంతుడు ఒక్కొక్క రాత యెంత చిత్రంగా రాస్తాడు? మా అమ్మకి నేను ఆడపిల్లని నాకు మిగిలింది నెహ్రూ. అమ్మ నాన్నకి దూరమై

డాక్టర్ వనిత



'మంచిని పెంచాలి'లో హేమా చౌదరి

చివరికి ఆయన్ని చూడకుండా నిశ్చింతగా కళ్లు మూసింది. నేను ఆయినవాళ్ళందర్నీ కాదని నా తండ్రికి నన్ను నేనే పరిచయం చేసుకుని ... చివరికి యిక్కడ తేలి యిలా బ్రతుకుతున్నాను.'

'మీరు నన్ను ఏవిధంగా అర్థంచేసుకున్నా ఒకటిమాత్రం నిజం. నా కళ్ళు వేటినీ పరికించవు. వాటికా అవసరం లేదు. ఎప్పుడూ యిల్లూ, హాస్పటల్ యింతే నా జీవితం. ఎప్పుడైనా అలా బయటి ప్రపంచంలోకి వెళ్లినప్పుడు మాత్రం వాటికి ఆ అవసరం కలుగుతుంది నాతో ప్రమేయం లేకుండానే. పదిమంది కలిసి మాట్లాడుకునే సందర్భంలో ఒక్కసారి అక్కడ గాంధీ అనే వ్యక్తి వున్నాడేమో ? అనే భావం కలుగుతుంది.'

వనిత టేబిల్‌మీద రెండు చేతులూ వుంచుకుని తల దించుకుని ఏడవసాగింది.

గాంధీ కళ్ళు తడిసినట్లే తడిసి సర్దుకున్నాయి. అతని మనసు కొద్దిగా చలించింది. ఈసారి అతను చెప్పడం మొదలుపెట్టాడు.

'ఈ ప్రపంచం ఒక్కో సంఘటన గురించి ఒక్కో మాట అనుకుంటారు. రైలు ప్రయాణాలు రైల్లోనే ఆగిపోవచ్చు. కొన్ని సందర్భాల్లో అవి సాగిపోవచ్చు.

'మీరు నమ్మండీ నమ్మకపోండి. నా మనసూ శరీరమూ ఏకమై ఒక్కో సమయంలో నన్ను ప్రతిఘటించేవి. నా ప్రమేయం పెట్టుకోకుండా దుఃఖపు తెరలు వరదలై ప్రవహించేవి. నా ఆడ మనసుకి నాకే సిగ్గు వేసేది. ఒకసారి హాస్పటల్‌కి వుత్తరం వ్రాస్తే మీరు రిజైన్ చేసి వెళ్ళినట్లు తెలిసింది.'

'ఎప్పటికైనా భారతదేశంలోనే మిమ్మల్ని కలుసుకుంటానన్న ధైర్యం నాకూ కలిగేది.'

'మధ్యలో కట్టు కథలా నా జీవితంలోకి కాదంబరి ప్రవేశించింది. మాది వరంగల్ తాలూకా మడికొండ. అక్కడ మా నాన్నగారికి చాలా పరపతి వుంది. ఆయన రాజకీయాల్లో మునిగితేలే మనిషి. స్వాతంత్ర్యానికి పూర్వం ఆయన జైలుకి వెళ్లారు.'

'విషయం ఏమిటంటే ఆయనకి కులమత బేధాలు లేవు.'

'కాదంబరి మా రైతు కూతురు. నాన్నగారే ఆమెను ఎం. ఏ. చదివించారు. ఆమెను పెళ్లి చేసుకోమనికూడా అన్నారు. కానీ...'

'కాదంబరి తల్లితండ్రులు ఈ వివాహానికి అసలు వొప్పుకోలేదు. మనం అనుకుంటాం బ్రాహ్మణులము మనం కనుక మన కులమేదో పెద్దదని. కాదంబరి తల్లితండ్రులూ, బంధువర్గం తదితర జవాభా యీ పెళ్లికీ, యీ ఆదర్శానికీ యేమాత్రం వుత్సాహం చూపించలేదు.'

'కులాన్ని కూలద్రోసుకుంటున్నట్లే వాపోయారు. ఈ పెళ్లి జరిగితీరుతుందని ఆవేశంగా కాదంబరి అంటే ఆమెను నానాహింసా పెట్టారు.'

'ఆమె ఆ రాత్రి నాదగ్గరికి వచ్చింది...'

'బాబుగారూ !'

ఉలిక్కిపడ్డాడు గాంధీ. అతని ఆలోచనలు పూర్తిగా వనిత తలపులతో నిండిపోయాయి. ఆమె పిలుపు వనితని భ్రమించేట్లు చేసింది. మంచంమీద పడుకున్న వ్యక్తి నిటారుగా లేచి కూర్చున్నాడు. ఆమె అతనికి కొద్దిదూరంలో నిలుచుంది. అతను రెండు క్షణాల తరువాత యీ లోకంలోకి వచ్చినట్లు 'నువ్వా కాదంబరీ !' అన్నాడు.

'ఆఁ'

'ఇంత రాత్రి ... ఎవరైనా చూస్తే ... చూస్తే ఏమైనా చేస్తారని భయం లేదూ.'

'వెన్నెల్లో ఆమె నవ్వు హాయిగా వినిపించలేదు అతను ఆమె వైపు చూస్తూ 'నిన్నే కాదంబరీ !' అన్నాడు.

కాదంబరి నిట్టూర్చింది: 'థాంక్స్ బాబుగారూ ! మీరు నాకోసం ఎంతో శ్రమపడ్డారు. మీ మేలు జన్మ జన్మలకీ మరిచిపోలేను. మీరు యెంత తొందరగా యీ వూరు విడిచి వెళ్లిపోతే అంత మంచిది.'

నిర్ఘాంతపోయాడు గాంధీ : 'నేనా ఎందుకూ?'

'కులాల ప్రసక్తితో జీవితాలు నాశనం చేసుకోకూడదు. మీరు బ్రతికుంటే అదే పదివేలు. ప్లీజ్ నా మాట విని మీరు వెళ్లిపొండి. మావాళ్ళందరూ యెంతకైనా తెగించినవాళ్ళు.'

'కాదంబరీ !' అతని పిలుపు అందకుండానే ఆమె వడివడిగా వెళ్ళిపోయింది.

'కాదంబరి ప్రవేశం, నిష్క్రమణా ఒక్కసారే జరిగినట్లు ఆ అధ్యాయం ముగిసిపోయింది.' గాంధీ చెప్పడం ఆపి నిట్టూర్చాడు. వనిత అతనివైపు చూస్తూ అడిగింది: 'మీరు యిప్పుడు ఏం చేయాలనుకుంటున్నారు ?'

గాంధీ మాట్లాడలేదు. అతనికే తెలియదు తను చేయబోయేది ఏమిటో ? అతను తల వూపి 'ఏమీలేదు. ఛైర్మన్‌గా వుండడం ... వీలైతే దేశ సేవ చేయడం.' అన్నాడు.

అతనికి వనితవైపు చూస్తూ గతంలోకి పరుగులుతీయాలని ఏడిపించే మనసు వుంది. వివాహం అయీ, భర్తని దూరం చేసుకున్న స్త్రీ అన్న ఆలోచనా వుంది. వీటిని తులామానకంలో మాత్రం వేయలేదు.

గాంధీ లేచి నిలబడుతూ 'నేను వెడతాను.' అన్నాడు.

వనిత అతనివంక దీనంగా చూస్తూ అంది : 'ప్రపంచంలో స్త్రీలకే సిగ్గూ బిడియం వుండాలని చెప్పారు. నేను వీటిని లక్ష్యపెట్టడంలేదు. మీరు యిక్కడికి తప్పకుండా రావాలి. వెడతాను అని మాత్రం అనకండి.'

నెహ్రూ పరుగుతీస్తూ వచ్చి 'అరె బాప్ ! అంకుల్ వెళ్లిపోతున్నారని తెలిసి పరిగెత్తి వచ్చాను. అంకుల్ ! మీరు వెళ్లొద్దు. ప్లీజ్ ! వుండండి అంకుల్ !' అన్నాడు అతని చేతిని అందుకుని.

గాంధీ అతని మొహంలోకి చూసి 'నీ పేరేమిటన్నావ్ బాబూ !' అని అడిగాడు.

'నెహ్రూ !'

వనితవైపు చూస్తూ 'మీ బంధువులా !' అని అడిగాడు.

వనిత అంత ఆరాటంలోనూ ఫక్కున నవ్వింది. ఆమెకి రైలు ప్రయాణం కళ్ళకు కట్టినట్లే కనిపిస్తూంటుంది.

తను వేసిన ప్రశ్నే ఇప్పుడు గాంధీ వేస్తున్నాడు.

వనిత లేచి నిలుచుంది తల దించుకుని చేతి గోళ్ళవైపు చూసుకుంటూ 'గాంధీగారు మా బంధువులు, ఆయన బంధువులు నెహ్రూగారు. అందుకే ఆ పేరు పెట్టుకున్నాను' అంది.

నెహ్రూ ఎంత మాత్రం గాంధీ వెళ్లిపోవడానికి యిష్టపడలేదు. నెహ్రూ బలవంతంమీద రెండు రోజులు తప్పనిసరిగా వుండిపోవలసివచ్చింది గాంధీ.

రావుగారు వనితని పిలిచి అన్ని విషయాలూ తెలుసుకున్నారు.

ఈ మధ్య కాలంలో వనితా రావుగారూ తండ్రి కూతుళ్ళకన్నా— ఆత్మీయత పెంచుకున్న స్నేహితుల్ని మించిపోయారు. వయసు వేడిలో చేసిన పనికి ఆయన పశ్చాత్తాపం పొందుతున్నారు. ఆమెకి చెప్పి ఆయన మండే మనసుని ప్రశాంతంగా వుంచుకుంటున్నారు. వనితకి వయసు పెరుగుతున్నకొలదీ ధైర్యం, చేయాలన్న పని వెంటనే చేసితీరాలన్న పట్టుదలా ఎక్కువ కాసాగాయి.

మెట్లు

మెట్లు మెట్లు
అన్నింటా ఎన్నెన్నో మెట్లు
ఎన్నింటో అన్నన్ని మెట్లు
చదువుల్లో మెట్లు
పదవుల్లో మెట్లు
మతంలో మెట్లు
మానవత్వంలో మెట్లు
సాహిత్యంలో మెట్లు
సాన్నిహిత్యంలో మెట్లు
రాజకీయాల్లో మెట్లు
'రాజప్రసాదా'ల్లో మెట్లు
ఇన్నింట్లో
సగటు మనిషి ఏవిట్లు?
వాడి స్థానం — అవును ఒకట్లు.

— కొడవంటి కాశీపతిరావు

రుచికరమైన, పుష్టికరమైన బ్రిటానియా గ్లాక్సో బిస్కట్లు



పెరిగే పాపాయిలకు రుచివంతమైన తోడు

బ్రిటానియా గ్లాక్సో బిస్కట్లు మరీ అంత ప్రత్యేకమైన రుచి గలిగి ఉండటానికి ఏమిటి కారణం? వాటిలో గల సమృద్ధినిచ్చే, సంపూర్ణమైన పుష్టినిచ్చే లక్షణాలే. పిల్లలకు యివి యిష్టం, పెరుగుతారు ఎంతో బాగా వాటితో. బ్రిటానియా గ్లాక్సో బిస్కట్లు ఎదిగే మీ పిల్లలకు ఎంతో మంచివి.

బ్రిటానియా

బిస్కట్లు అత్యుత్తమమైనవి

లింటాస్-BBC.GLX-6-140 TL

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

ఎస్. ఆర్. — కడప

మీరిచ్చే జవాబులనుబట్టి మీరు భయంకరంగా ంటారనుకున్నాను. కాని...

★ చూశారా ? మనిషికీ మనిషి తత్వానికీ — ంత తేడా వుండకలదో ! మనుషులని నాయాసంగా విరుచుకుతినే బ్రహ్మరాక్షసి సౌమ్యం గార్తి భవించి వుండవచ్చు. బ్రహ్మరాక్షసిలా వుండే క్తి ... చీమకీ దోమకీ కూడా హాని తలపెట్ట నికి జంకవచ్చు ! త్వరపడి — మనిషిపై భిప్రాయ ప్రకటనలు — అందుకే చెయ్యకూడ ంటారు.

ి. ఆర్. — రాజపాలెం

పతికి వతి అడుగుజాడే గతి. ఏమంటారు . రా. గారూ ?

★ మరి పతి దైవం అంటే — అడుగుజాడలే ండవే ! ఎలా ?! మానవుడికికాని మట్టిలో 'దాలు — దైవానికి కాదు.

న్. ఆర్. — ముదిగుబ్బ

ప్రేమకు మీరిచ్చే నిర్వచనం ?

★ విభిన్న వ్యక్తిత్వాలు కల ఇద్దరు వ్యక్తులు— కేవైపు చూడకల్గటమే — ప్రేమ.

ి. డి. హెచ్. — మల్యాల

ప్రేమంటే ?

★ మనిషిలోని దైవత్వం.

ి. ఎస్. — తిరుపతి

పడి ధాతువు నుంచి పుట్టినది పడతి అనే బ్దం పణ్యస్త్రీ వేశ్యాస్త్రీ అనే అర్థాన్ని ూచిస్తున్నదికదా అయితే 'పడతి సీత' అనడం మంత సమంజసం ?

★ నేను మామూలు మూతురాలినేగాని మీరు ్యాకరణం చదువుకొనీ 'తద్ధిత మూఫో వైయా కరణః' అన్న సంగతి సార్ధకం చేస్తున్నారు సాహిత్య శిరోమణిగారూ ! పడు ధాతువు నుండి పడువు ఒక్కటే కాదు పాటు అన్నది కూడా పుడుతుంది. కష్టాలు భరించేదీ యింటి చాకిరీ చేసేదీ కనుక స్త్రీ పడతి అయింది. సీతమ్మ కష్టాలు లోకానికి తెలిసినవే. ఇంతకూ యీ మాట పడు ధాతువు నుంచే పుట్టిందా ? ఇతర ద్రవిడ భాషలలో పడి అంటే సమానం అనే అర్థం వుంది. మగవాడితో సమానం కనుకనే ఆడది 'పడతి' అయిందేమో ! సీతారాములు మనకు సమానులే. మీ రంటున్నట్లు పడు ధాతువు నుంచి పడతి వస్తే ... అందరు ఆడపడుచులూ ఏమవుతారో గ్రహించలేరా ?

డి. ఆర్. ఆర్. — సికింద్రాబాదు

సంతోషంగా వుండాలంటే దారేదండీ కె. రా. గారూ !

★ అతికీ — అతిస్వల్పానికీ మధ్య యెక్కడో వుండాలంటారు పెద్దలు — ఆ దారిలో కలుసు కోవాలి మరి !

బి. సి. హెచ్. — అల్వాల్

అందుబాటులో వున్నదానిని ఆశించడం తప్పా ? (స్త్రీ విషయంలోనే సుమా.)

★ ఒక్క స్త్రీ విషయంలోనే కాదు— అందుబాటులో వున్నదని తనదికాని దేన్నయినా — ఆశించడం నాగరికుల లక్షణం కాదని — నా భావన.

ఎల్. సి. హెచ్. — కర్నూలు

మెడలో యెందుకు తాళి ? దానికి విలువే ఖాళీ. మంగళసూత్రం మగాళ్ల కేస్తే — యెలా వుంటుంది ?

—★ కట్నం యిచ్చి కొనుక్కున్నప్పుడు, యిల్లరికం తెచ్చుకున్నప్పుడు ... అప్పుడప్పుడు వేస్తే బాగానే వుంటుందేమో మరి.

వి. వి. ఎల్. — హైదరాబాదు

మీరు రాసిన 'మూడో మనిషి' 'ఆశకు సంకెళ్ళు' బాగున్నాయి. కాని రెండోదాంట్లో మీ ఆదర్శం తెలియలేదు.

★ ఏముందీ ? ఆడది ఏం చేస్తే మనిషిగా గుర్తింపబడుతుంది ? అన్న ప్రశ్న — అదే ఆశతో ముగించాను — చదువు లేకపోతే తప్పు, చదువు యెక్కువయితే — తప్పు, ఉద్యోగం చేసినా లోకువే, వూరికే వున్నా లోకువే — యీ భిన్నత్వం నుంచి ఆడది ఏకత్వాన్ని యెలా సాధించాలని — విభిన్న ప్రకృతులు కల ముగ్గురు అప్పచెల్లెళ్లను సృష్టించాను — స్వార్ధపరుడైన తమ్ముని తొందరపాటు — ఆ కుటుంబంలో యెలాంటి వెలగాటం ఆడి ఆదర్శాలు పడదోసిందో చూపాలని చూశాను.

వై. పి. ఎల్. — చీరాల

ఓ ప్రశ్నకు మీ జవాబు చదివిన తరువాత నాకు అర్థం అయ్యింది ఏమిటి అంటే — మీతో ఎంకి అన్నా తప్పే - ఎంకమ్మ అన్నా తప్పే !

★ అవును — అది నా పేరు కానప్పుడు ! !

ఎమ్. ఎన్. పి. — సూళ్ళూరుపేట

'మీ సమాధానాలవల్ల మావారు మారారు' ఓ యిల్లాలు రాస్తే మీకు ఏమనిపిస్తుంది ?

★ ఏమనిపించేదాకా నేనుండాలికద ! తపీమని ఏ గుండెపోటో వచ్చేసి వుంటుంది !

ఎస్. ఎ. ఆర్. — జెంషెడ్‌పూరు

ఈమధ్య అప్పుడప్పుడు మీ పేరుతోపాటు మీరూ పేపర్లలో పడిపోతున్నారు. ఏమిటి సంగతి ?

★ ఏముందీ, పాఠకులని అడపాదడపా భయపెట్టినా—నా పేరు చదివిద్దామని రావుగారూ !

జి. ఎస్. — పాయికరావుపేట

ఎక్కడో దూరాన వున్నారు కాబట్టి మీరింత ధైర్యంగా సమాధానా లివ్వకల్గుతున్నారు. అదే పాఠకుల యెదట పడితే ... మీకీ ధైర్యం వుండదు.

★ అంటే — పత్రిక చదివేవాళ్లెవరూ నా కళ్లపడరూ ? లేక పడినవాళ్ళు చదవరనా ? నేను బురఖా వేసుకు తిరగనే !

'నాన్నగారూ యింక గాంధీని వుండిపొమ్మని చెప్పడం భావ్యం కాదనిపిస్తోంది.'

కళ్ళజోడు సవరించుకుని 'నాకు ఒక విధంగా తోస్తోంది' అన్నారు..

వనిత ఆయనవైపు 'ఏమిటి ?' అన్నట్లుగా చూసింది.

రావుగారు గంభీరంగా అన్నారు. 'అతనికి పెళ్లి కాలేదని విన్నాను.'

వనిత చేతులు అప్రయత్నంగా తలమీదికి వెళ్ళాయి. కణతలు నొక్కుకుంటూ మూత బడ బోతున్న కళ్ళను బలవంతంగా తెరిచేందుకు ప్రయత్నం చేసింది. కానీ...

వనిత నిలుచున్నచోటనే నేలమీదికి వాలి పోయింది. రావుగారు ఖంగారుగా పరిగెత్తారు. ఆయన పరుగు చూసి ఆయనవెంట అక్కడున్న నౌకర్లు యిద్దరు ఆయన వెనుకే పరిగెత్తారు.

ఆయన ముందు పరుగెత్తుతూంటే ఆయన

డాక్టర్ వనిత

వెనుక నౌకర్లు పరుగులు తీస్తున్నారు. రావుగారి ఆఫీసు రూమ్‌లోంచి అంత త్వరగా పరుగెత్తించే బలమైన కారణం ఏమిటో ఎవరికీ తోచలేదు.

గాంధీ ఒక నిమిషం అటువైపే చూసి రావు గారి ఆఫీసు రూమ్‌లోకి చేరుకున్నాడు. అక్కడ వనిత నేలమీద అచేతనంగా పడివుంది. గాంధీ ఆమె దగ్గరికి వెళ్ళాడు. అరచేతులూ, అరికాళ్ళూ చల్లగా మంచుముక్క మాదిరిగా అనిపిస్తున్నాయి. పొట్ట మీద శ్వాస పీలుస్తున్నట్లు గుర్తు చూసి గాంధీ 'హమ్మయ్య' అనుకున్నాడు. అతను ఆమె తలను ఒడిలోకి తీసుకుని అరచేతుల్నీ కాళ్ళనీ చేతులతో రుద్దడం ప్రారంభించాడు.

చాలాసేపటికే రావుగారు మరొక డాక్టరుతో లోపలికి వచ్చారు.

డాక్టర్ ఆమెకు యింజక్షన్ యిచ్చి మందులు రాసి రావుగారి చేతికి యిచ్చారు. గాంధీ వొడిలోనే వుంది వనిత. రావుగారి స్నేహితుడు కావడంవల్ల ఆ వచ్చిన డాక్టర్ ఆయనవైపు చూస్తూ గాంధీ గురించి ప్రశ్నించబోతున్నవాడిలా కనిపించాడు. రావు గారు గొంతు విప్పి 'మా...

'మావయ్యా నేను తీసుకువస్తాను ఆ కాగితం యిలా యివ్వండి' అన్నాడు గాంధీ.

రావుగారి చేతిలో వున్న ప్రిస్క్రిప్షన్ కాగితం గాంధీ చేతిలోకి వెళ్లిపోయింది. ఆయన అచేతనంగా నిలబడిపోయారు.

'నేను వస్తాను. వీక్‌నెస్ వలన యిలా జరిగింది. మీరేం ఖంగారు పడద్దు' అనేసి అతను వెళ్లి పోయాడు.

వనితని జాగ్రతగా లేపి సోఫాలో పడుకో బెట్టారు. వనిత కళ్ళు తెరిచి చుట్టూ చూసింది. తండ్రి ఆయన పక్కన గాంధీ.

చటుక్కున లేవబోతూంటే వారించి పడుకో బెట్టారు.

[ఇంకా వుంది]

మా
వి
శే
షా
లు

ముఖ్యమంత్రి ప్రారంభించిన వర్ణ చిత్రం

అన్నపూర్ణా స్టుడియోస్ అతిరథ మహారథులతో, అమాత్యవరేణ్యులతో, పత్రికా ప్రముఖులతో, పురప్రముఖులతో (నవంబర్ 15 న) కలకలలాడింది. వేలమంది అభిమానులు వచ్చారు, ఆ సంబరానికి.


జగపతి ఆర్ట్ పిక్చర్స్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న "బంగారు బొమ్మలు" చిత్రాన్ని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రారంభించారు. మన ఆర్థికమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి తొలి షాటుకు "క్లాప్" కొట్టారు.

హీరో నాగేశ్వరరావు, హీరోయిన్ మంజుల గార్ల మీద మొదటి షాటు చిత్రీకరించబడింది.

"బంగారుబొమ్మలు" చిత్రంలో అక్కినేని, మంజుల, అంజలీదేవి, సూర్యకాంతం, ఛాయాదేవి, జగ్గయ్య, సత్యనారాయణ, రావుగోపాలరా[...] ప్రధాన పాత్రధారులు.

"బంగారు బొమ్మలు" చిత్రానికి సంబం[...]చిన మూడు పాటలను యీ విలేఖరి విన్నా[...] ఆచార్య ఆత్రేయ వ్రాసి, బాలు పాడిన ఆ పా[...] "అద్భుతం" అని చెప్పాలి. "మహదేవన్ వెరీ వెల్."

అన్నపూర్ణా స్టుడియోస్‌లో ఆర్ట్ డై[...]



ఎస్. కృష్ణారావుగారు నిర్మించిన "పెట్"ను చూసి నప్పుడు, స్వర్గాన్ని భువికి తెచ్చారా అనిపించింది. పెట్టు ధర రెండు లక్షలు అని తెలిసింది.

ఈ చిత్రానికి ఆచార్య ఆత్రేయ మాట... పాటలను, ఎస్. వెంకటరత్నం ఛాయాగ్రహణాన్ని, సంజీవి కూర్పును, ధర్మరాజ్ సహదర్శకత్వాన్ని నిర్వహిస్తున్నారు.

"బంగారు బొమ్మలు" చిత్రానికి కథ వ్రాసి,





'మా' హిందీ సినిమాలో హేమమాలిని

చిత్రానువాదం సమకూర్చి, దర్శకత్వం నిర్వహిస్తున్న వి. బి. రాజేంద్రప్రసాద్‌గారికి బంగారు పంట పండించగలదు యీ చిత్రం అన్నపూర్ణ ఫిలింస్ విడుదల.

కృష్ణవేణి చెప్పిన నిజం

లక్ష్మీ ఫిలిం కంబైన్స్ అన్నపూర్ణ స్టుడియోస్‌లో నిర్మించిన "చక్రధారి" వర్ణ చిత్రం అప్పుడే అయిపోయిందే అనేది భావాన్ని వ్యక్తంచేస్తూ కృష్ణవేణిగారు నిట్టూర్చారు.

45 రోజుల్లో పూర్తిచేయడం మంచిదేకదా అని యీ విలేఖరి ప్రశ్నించాడు.

అక్కినేనిగారితో పని చేస్తుంటే, లభించిన ఆనందం నాచేత అలా అనిపించింది అన్నారు కృష్ణవేణి. ఆవిడ చెప్పిన నిజాన్ని, విజయకుమార్ (బాబీ) బలపరిచారు.

అక్కినేనిగారు ఎప్పుడు కాల్‌షీట్లు యిస్తారో, అప్పుడే తర్వాతి చిత్రం, అన్నారు కృష్ణవేణి. బహుశా 1977 మధ్యభాగంలో వుండొచ్చు అందావిడ.

అక్కినేని చిత్రం ఎప్పుడు ?

"నటసామ్రాట్" నటించే వర్ణ చిత్రం 1977 మధ్య భాగంలో ప్రారంభమవుతుందని, అన్నపూర్ణ ఆర్ట్ పిక్చర్స్ అక్కినేని చిత్రాన్ని నిర్మిస్తుందని, దుక్కిపాటిగారు చెప్పారు.

అక్కినేనిగారిచ్చిన సలహాననుగుణంగానే "ప్రేమ లేఖలు" చిత్రం ఆయన లేకుండా ప్రారంభమయ్యిందని, మధుసూదనరావుగారు చెప్పారు.

"ప్రేమలేఖలు" చిత్రం పూర్తయిన తరువాత, దుక్కిపాటిగారు అమెరికాలో పర్యటించగలరని తెలుసుకున్నాను.

అక్కడ వారి కుమారుడు, కోడలు వున్నారు.

గత సంవత్సరమే ఆయన అమెరికా వెళ్లాలను కున్నారు. చివరి క్షణంలో ప్రయాణాన్ని మానుకున్నారు.


'దేవుడున్నాడు జాగ్రత్త'లో వినుకొండ సుజాత

రావులపాలెంలో రాజాగారి క్యాంపు

రాజమండ్రికి యిరవై అయిదుమైళ్ల సమీపాన "రావులపాలెం" అనేది గ్రామం వుంది. ఆ గ్రామంలో తెలుగు తెర అతిరథులు పక్షం రోజులు కాపురం పెట్టారు. (నవంబర్ 15 నుంచి 30 వరకు) ప్రముఖ చిత్ర నిర్మాత డి.వి. ఎస్. రాజా గారి కొత్త కలర్ చిత్రం షూటింగు రావులపాలెంలో జరుగుతూ వుంది. శోభన్‌బాబు, జయసుధ, జయప్రద పాల్గొంటున్నారు. (కొన్నిపాటలు కొన్ని సన్నివేశాలు చిత్రీకరణ) ఈ సరికొత్త కథా సంవిధానం కలిగిన డి. వి. ఎస్. రాజాగారి చిత్రానికి వేల్యుబుల్ విశ్వనాథ్ దర్శకుడు.

'కల్పన'లో జయచిత్ర





'ఇంటిని దిద్దిన ఇల్లాలు'లో ఒక దృశ్యం

సి ని మా



నరసింహరాజు "టైము" బాగుంది

నవశక్తి గంగాధరరావుగారి ఆశీర్వాదబలంతో "నీడలేని ఆడది" చిత్ర నాయకుడుగా పరిచయమైన నరసింహరాజు, కొన్నేళ్లు అజ్ఞాతవాసం అనుభవించినతర్వాత, మంచిదశలో అడుగుపెట్టాడు.

ప్రసాద్ ఆర్ట్స్ పిక్చర్స్‌వారి "అత్తవారిల్లు" చిత్రంలో హీరో వేషం దొరకడం ఎంత అదృష్టమో, దాసరిగారి "తూర్పు – పడమర" చిత్రంలో రాణించి, పేరు తెచ్చుకోవడం నరసింహరాజుకు మంచి టైము వచ్చింది అనడానికి నిదర్శనం.

ప్రస్తుతం నరసింహరాజు "బిజీ" హీరో అయ్యాడు. ఇప్పుడొచ్చిన మంచి "టైము"ను దుర్వినియోగం చెయ్యకపోతే, ఎక్కువ కాలం నిలబడగలడు.


శ్యామ్‌ప్రసాద్ ఆర్ట్స్ కంబైన్స్‌వారి "రంభ... ఊర్వశి... మేనక, శ్రీ లలితా మూవీస్‌వారి ఇదెక్కడి న్యాయం, సరిగమ ఆర్ట్స్‌వారి పేరు పెట్టని కథ" చిత్రాలలో రాజా రాణించగలడు.

'యువ్వనం మురిపించింది'లో కమలహాసన్, శ్రీప్రియ



జెమినీ టీ

రుచికి రాజమకుటం ఈ టీ



ఇదుగో సిరులెన్నో ఉప్పొంగే జెమినీ టీ.
రాజదర్బారు యొక్క అనుభవం చవిచూస్తారు మీరు.
ఆ దర్జా రాసికి చెందిన చిక్కని టీ.
అందుకే మీకు మరిన్ని కప్పులనిస్తుంది.
ఇది మీరు ఉత్సవం జరుపుకునేలాంటి పొదుపు.
ఇంకనుంచి ఉత్సాహంతో ఉవ్విళ్ళూరండి, జెమినీటీతో.

జెమినీ టీ టాటా-ఫిన్లే వారిది.

dCA/TFGT/2c Tel.



'పత్నిసీమ'లో జయసుధ

సినిమా

వంద చిత్రాల నటి, అయిదు చిత్రాల దర్శకురాలితో ఇంటర్వ్యూ

క్మవిశ్వాసం ఆమె ఆలోచనలకు ఆయువుపట్టు మహోధైర్యం ఆమె పురోగమనానికి పెద్ద ప్పట్టు కార్యదీక్ష ఆమె ఊపిరి కర్తవ్య స్థాణలో ఆమెకు ఆమే సరి. ఆమె పేరులో యమూ వుంది వైర్మల్యమూ వుంది. ఇన్ని గ్గణాలు మూర్తీభవించిన ఆ మహిళ ఎవరను టున్నారు? విజయనిర్మలే వంద చిత్రాల గా యెందరి డెందాల్లోనో అందమైన స్థానాన్ని సంపాదించింది నిర్మల నాలుగు చిత్రాల ళయాళం 1 + తెలుగు 3) దర్శకురాలిగా ట్టకొట్ట్న ఆంధ్రుల అభిమాన వర్షాన్ని అనుభవిం ధి విజయ ఆమె దర్శకత్వంలో మరో చిత్రం వ్తుంది ఆ అయిదవచిత్రం పేరు "దేవుడే చాడు."

నటిగా వుంటూవున్న విజయనిర్మలకు ర్శకురాలు కావాలనే ఆలోచన యెలా వచ్చిందనే షయాన్ని తెల్సుకునేందుకు, ఆమెతో ఓ ఇంటర్వ్యూ చేసాను. అందులో వెల్లడి అయిన అంశాలను ఠకుల ముందుంచుతున్నాను.

రిశీలనాజ్ఞానం తెచ్చిన పదవి

'దర్శకత్వం ఎందుకు చేపట్టారు ?' ఇదీ నా దటి ప్రశ్న. అందుకు ఆవిడ ఇచ్చిన సమాధానం లా వుంది.

"సెట్లో షూటింగ్ జరిగే సమయాల్లో, పాత్ర పూర్తయిన వెంటనే బయటకెళ్ళి కూర్చోవడం నాకు అలవాటు లేదు. తతిమ్మా రులు యెలా నటిస్తున్నారు? వారి వభావాల్ని దర్శకుడు, కెమెరామెన్ ఎలా మౌల్డ్ సి, షూట్ చేస్తున్నారు? అనే విషయాలపై దృష్టిని కేంద్రీకరించి, దర్శకత్వం అంటే మిటో కొద్ది కొద్దిగా, మెల్ల మెల్లగా అవగాహన సుకుంటుండేదాన్ని. నాలుగేండ్ల క్రితం ఓ త్రాన్ని డైరెక్ట్ చేయాలనిపించింది. ముందుగా మాతృభాషలో చేయడానికి కొంత వెనకాడాను. అందుకే నా మొదటి ప్రయత్నంగా ఓ మళయాళ చిత్రాన్ని (కవిత) డైరెక్ట్ చేసాను"

మరి ఆ శాఖలో మీరు ఎవరిదగ్గరైనా తర్ఫీదు పొందడంవంటిదేదైనా జరిగిందా? అనడిగినందుకు—

అలాంటిదేమీలేదు కేవలం పరిశీలనాజ్ఞానం, (సెట్లో షాట్స్ తీయడంలాంటి విషయాలను నిశితంగా పరిశీలించడం) ఆ పరిశీలనాజ్ఞానంతో తెల్సుకున్న విషయాలను మనోఫలకంపై పదిలపరచు కోడం, వాటి ఫలితమే నేను దర్శకురాల్ని అవడం జరిగింది నేను తెల్సుకుంది కొంతే, తెల్సుకోవా ల్సింది బోలెడంత వుంది అప్పుడే ఏమైంది" అంటూ నవ్వుతూ సమాధానమిచ్చింది విజయనిర్మల

బాపూగారి పద్ధతిని అనుసరిస్తాను


'దర్శకత్వంలో మీరనుసరించే పద్ధతులేమిటి?' ఇదీ నా తరువాతి ప్రశ్న.

"దర్శకత్వంలో నేను బాపూగారి పద్ధతుల్ని ఎక్కువగా లైక్ చేస్తాను. ఫాలో అవుతుంటాను. నేను, కృష్ణగారు "సాక్షి" చిత్రంలో నటించేపుడు, బాపూగారు రేపు జరగవలసిన సెట్ సన్నివేశాలను, ఆ ముందురోజే స్కెచ్‌స్ వేసి, ఆ ప్రకారంగా మరు నటి రోజు షూటింగ్ జరుపుతుండేవారు. అప్పటి నుంచి ఆ పద్ధతి నన్ను విపరీతంగా ఆకర్షించింది. నేను దర్శకురాల్ని అయింతర్వాత ఆ పద్ధతినే అనుస రిస్తూ వస్తున్నాను. కాకపోతే బాపూగారికి, నాకు ఓ చిన్న తేడా. నేనేమో బాపూగారిలా స్కెచ్ గీయ లేనుగదా. అందుకే తీయాలనుకున్న షాట్సును, సన్ని వేశాలను నా మనోఫలకంపై ముందురోజే ముద్రిం చేసుకుంటాను. ఆ ముద్ర ప్రకారమే షూటింగ్ కార్యక్రమాల్ని సాగిస్తుంటాను. చిత్రం నెల రోజుల్లో ప్రారంభవౌతుందనగా అంటే సెట్సుకు వెళ్ళడానికి నెల రోజులు ముందుగా కంప్లీట్ స్క్రిప్ట్, డైలాగ్స్ రెడీ అయితేనేగానీ, నేను చిత్రం డైరెక్ట్ చేయడానికి ఒప్పుకోను ఏ రోజు కారోజు చూసుకోవచ్చులే అని అశ్రద్ధ చేయడం నా అభి మతానికి విరుద్ధం నా అభిరుచికి కష్టమవుతుంది కూడా "కవిత" (మళయాళం) చిత్రం తీస్తు న్నపుడు ఓ దగ్గర ఫ్రంట్‌యార్డ్ దగ్గర్నుంచి, బ్యాక్‌యార్డ్ వరకూ ఓ షాట్ అవసరమొచ్చింది ఆ షాట్‌ను తీయడంకోసం ఆ సెట్‌ను, ఆ సెట్‌లో పాల్గొనే ఆర్టిస్టులను మినియేచర్‌లో తయారు చేసు కుని, ఆ రాత్రంతా దానిపై నా దృష్టి కేంద్రీకృతం చేసి, మరుసటి రోజు ఆ షాట్‌ను తీయడం జరిగింది చదువుకునే చిన్నపిల్లలు స్కూలుకు పట్టుకెళ్ళే పుస్తకాల్లా వుంటాయి నా ఫైల్స్, నోట్స్ అంటే ప్రతి విషయాన్ని జాగ్రత్తగా నోట్ చేసుకోవడం నా అలవాటు."

"మీనా" లాంటి వుత్తమ నవలా చిత్రాన్ని డైరెక్ట్ చేసిన మీరు మళ్ళీ నవలా చిత్ర నిర్మాణంపై



'సంసారంలో సరిగమలు'లో రోజా, ప్రభ



'కురుక్షేత్రం'లో శోభన్‌బాబు



'తల్లి మనసు'లో శకుంతల

అన్నపూర్ణలో అయిదారు చిత్రాలు

ఈ సంవత్సరం మొదటి మాసంలో అన్నపూర్ణ స్టుడియోస్ ప్రారంభమైంది. అప్పట్నుంచి అక్టోబరు వరకు నాలుగు చిత్రాలు పూర్తయ్యాయి. అక్టోబర్‌లో అయిదవ చిత్రం, నవంబర్‌లో ఆరవ చిత్రం ప్రారంభం అయ్యాయి.

మొదటి నాలుగు చిత్రాలు : "సెక్రటరీ... మహాత్ముడు ... జడ్జిగారి కోడలు, చక్రధారి."

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి భారీ వర్ణ చిత్రం అయిదవది. జగపతి ఆర్ట్ పిక్చర్స్ వారి సంగీత, నృత్య, రంగుల వైభవం ఆరవది.

అయిదారు చిత్రాల షూటింగులు ఫిబ్రవరికి పూర్తవుతాయి. మార్చి నుంచి ఏడో చిత్రం, ఎనిమిదవ చిత్రం ప్రారంభమై, మే నెలకు పూర్తవుతుంది.

"నటసామ్రాట్" అమెరికాలో రెస్టు తీసుకుని "మే" చివరన స్వదేశానికి తిరిగివచ్చిన తరువాత, జూన్ నుంచి తొమ్మిదవ చిత్రం ప్రారంభమవుతుంది.

రాబోయే డిశంబరు నాటికి అన్నపూర్ణలో 12 చిత్రాలు పూర్తవుతాయి. —శ్రీనివాస్

'ప్రేమించి పెళ్ళి చేసుకో'లో రమాప్రభ, జయచిత్ర



సృష్టి మరల్చకపోవడానికి కారణం ? అన్న నా ప్రశ్నకు—


"ప్రత్యేకమైన కారణమంటూ ఏమీలేదు. నేను నావల్స్ ఎక్కువగా చదువుతుంటాను. చదివే నావల్స్ అన్నీ చిత్ర నిర్మాణానికి ఎంతవరకూ పనిక వస్తాయని ఆలోచించడం అవశ్యంగా భావించేవారిలో నేనూ ఒకదాన్ని. నాకు అన్నివిధాలా నచ్చిన నవలను తప్పకుండా చిత్రంగా నిర్మిస్తాను. ప్రస్తుతం "సంఘం చెక్కిన శిల్పాలు" అనే నవలను తెర కెక్కించే ప్రయత్నాల్లో వున్నాను. ఈ చిత్రంలో హీరో, హీరోయిన్ పాత్రలకు క్రొత్తవారినే పెట్టా లనుకుంటున్నాను" అని వివరించింది విజయనిర్మల.

'స్వంత సంస్థ చిత్రాలనే కాకుండా, బయటి సంస్థలు నిర్మించే చిత్రాలను డైరెక్ట్ చేసే వుద్దేశ్యం లేదా ?' అని ప్రశ్నించినందుకు—

"కథ బాగుండాలే కానీ ఎందుకొప్పుకోను. కథ బాగుందికదా అని అన్నీ ఒప్పుకోలేనుకదా. మా సంస్థ నిర్మించే రెండు చిత్రాలతోబాటు సంవత్సరానికి మహా అయితే మరో రెండు చిత్రాలను డైరెక్ట్ చేయడానికే అవకాశముంటుందని నా భావన. ఒప్పుకునే చిత్రాలు మితంగా వుండాలని, ఆ చిత్రాల ద్వారా అమితంగా మీ అభిమానానికి దగ్గర కావాలని నా ఆకాంక్ష. ప్రస్తుతం రెండు క్రొత్త చిత్రాలను డైరెక్ట్ చేయడానికి అంగీకరించాను. ఆదుర్తి ఆర్ట్స్‌వారి చిత్రం ఒకటి, బాలాజీ సినీ ఎంటర్ ప్రైజస్‌వారి "పసుపుతాడు" చిత్రం మరొకటి."

[మిగతా పైవారం]

కలం చెప్పిన కథ



డి.వి. రమణమూర్తి

‘ఏనాటి’ంతవరకు ప్రజాబంధు ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్’ యొక్క ప్రొప్రైటరుగారి చేతిలో కదలాడే కలంగారు మాట్లాడగా విన్నారు ఇప్పుడు ప్రజాసేవా ప్రైవేట్ లిమిటెడ్ యొక్క మేనేజింగ్ డైరెక్టరుగారి చేతిలో ప్రతి నిత్యం, ప్రతి ముఖ్య విషయానికి కదిలే, మెదిలే కలంగారు ప్రసంగిస్తారు’ అని తమ ఆసనాన్ని అలంకరించారు ఆనాటి సమావేశాన్ని నిర్వహిస్తున్న అధ్యక్ష కలంగారు.

అది జాతీయ, అంతర్జాతీయ, రాజకీయ, పారిశ్రామిక, సాంస్కృతిక, ప్రభుత్వ ప్రైవేట్ రంగాలలో నిర్వహించబడే సంస్థలలో ఉన్నత పదవులను ఆక్రమించిన ప్రధాన అధికారుల వేళ్లల్లో కదలాడే కలాల సంఘ సమావేశం. ఆనాటి సభలో పాల్గొన్న ‘ప్రతినిధి’ కలం ప్రముఖులు వారి వారి అనుభవాలను, సూచనలను, సలహాలను, కోర్కెలను కలిసి కలబోసుకుంటున్న సమయం అది.

అధ్యక్ష కలంగారి ఆదేశానుసారం ప్రజాసేవా ప్రైవేట్ లిమిటెడ్ యొక్క మేనేజింగ్ డైరెక్టరుగారి కలంగారు తమ ఉపన్యాసానికి ఉపక్రమించారు.

ఈ సదస్సులో గల నాతోటి కలం సోదరులకు నా నమస్సులు. నాతర్వాత మీతో ముచ్చటించబోయే సోదరులు యింకా చాలామంది వున్నారన్న విషయం గుర్తుంచుకొని సాధ్యమైనంత క్లుప్తంగా యిటీవల మా కంపెనీలో నాకు కలిగిన ఒక చిన్న అనుభవాన్ని మీ ముందుంచుతాను.

ఆనాటికి నా నివాసం ఒక కలాల షాపు. నా నేస్తాలతోపాటు నేనుకూడా ఆ షాపులో పెట్టబడిన అద్దాల షో కేసులో అందంగా బంధింపబడి వున్నాను.

ఆవేళ సోమవారం అనుకుంటాను. సమయం పన్నెండుగంటలు దాటివుంటుంది. మా షాపు ముందొక జీపు వచ్చి ఆగిన శబ్దం విన్నాం. కాని జీపులూ, కార్లూ ఆగగానే వచ్చే బూట్ల చప్పుడుకు బదులుగా నీరసమైన పాత చెప్పుల చప్పుడు వినిపించింది. తీరా చూస్తే, ముసలాయనలా కనిపించే ఓ వ్యక్తి నీరసంగా అడుగులు వేసుకుంటూ షాపులో అడుగుపెట్టాడు. అతని నీరసానికి కారణం తనకి తిండిలేక, కడుపునిండక, పెళ్లాం బిడ్డలకింత తిండి పెట్టలేక పడే బాధ అంటే యీ సమాజం అంగీకరించదనీ, తన అసమర్థత, అనారోగ్యం, దురదృష్టం అనుకుని తృప్తి చెందుతూ వుండివుంటాడు. ఆ అస్థిపంజరంలాంటి మనిషి విలువగల కలాలను చూపించమన్నాడు. షాపు యజమాని ఆ వ్యక్తి వైఖరిని చూసి విలువగల కలాలను చూపించమన్నందుకు ఆశ్చర్యపోయేవాడే అతను కాలినడకన వచ్చివుంటే...జీపులో వచ్చాడు కాబట్టి, ఏదో ప్రముఖ సంస్థకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడనే అంచనా వేసాడు.

‘విదేశీయా, స్వదేశీయా’ అడిగాడు షాపు యజమాని.

‘పెద్దవాళ్ళలో చాలామందికి విదేశీ సరుకు మీదున్న మోజు స్వదేశీ సరుకుమీద ఉండదులెండి. విదేశీదే చూపండి’ అన్నాడు వచ్చినాయన.

అప్పుడు నన్ను చూపెడుతూ ‘వెల పాతిక’ అన్నాడు షాపు యజమాని. నన్ను పైకీ, క్రిందికీ నిదానంగా చూసి ఈ కలం చాలా ఆర్టిస్టిక్‌గా ఉందంటూ, ‘ఓసారి సిరాలో ముంచి వ్రాసి దీన్నివ్వండి’ అన్నాడు. నిజం చెప్పొద్దూ, నాకు ఆశ్చర్యం కలిగింది. కళావిహీనమైన ఆ కళ్ళలో కళాదృష్టి ఉన్నందుకు. బహుశా కాసు లేనివాడికే కళాత్మకమైన హృదయం ఉంటుందేమో అనిపించింది. నిజంకూడాను. యెందుకంటారా? నేను నిజంగా అందంగా ఉంటాను. పోతే అంతక్రితం నన్ను చూచిన కలవాళ్ల కళ్ళకు నా అందం కనిపించలేదు. బహుశా వాళ్లకు కళాదృష్టి కంటె కాంతా కాంచనాల మీదే దృష్టి పెరుగుతుందేమో.

మా షాపు యజమాని నన్ను ఒక చక్కని ప్లాస్టిక్ పెట్టెలో పెట్టి, ఆయనకు అందిస్తూ ‘బిల్లు ఎంతకు వ్రాయమంటారు’ అని అడిగాడు. ‘ఎంతకేమిటి’ అన్నాడు గుమాస్తా ఆశ్చర్యంగా.

ఆ గుమాస్తా వేసిన ప్రశ్నకు నాకు నవ్వొచ్చింది. బ్రతకడం చేతకాని వెర్రివాగమ్మలాగున్నాడని. షాపువాడు వేసిన ప్రశ్న వెనుక ఉన్న మర్మాన్ని గుర్తించలేని అతని నిర్మలమైన మనస్సుకి నాకు సంతోషం

కలిగింది. పైనించి క్రిందివరకూ నీతినీ, నిజాయితీని విలువునా భూస్థాపితం చేస్తున్న ఈ రోజుల్లో ఇలాంటి మనిషి ఉన్నాడా అనిపించింది. ఇంతవరకూ నాలాటి కలాలను కొన్నవాళ్లలో చాలామంది బిల్లు యెక్కువ ధరకే వ్రాయించుకొని వెళ్లారు.

'ఇంతకూ బిల్లు యెంతకు వ్రాయమంటారు' అడిగాడు షాపువాడు.

కొన్న ధరకే వ్రాయండి. ప్రజా సేవా ప్రైవేట్ లిమిటెడ్ పేరున వ్రాయండి. అతన్ని ఆశ్చర్యంగా చూస్తూ బిల్లు వ్రాసిచ్చాడు షాపు యజమాని. బిల్లునూ, నన్నూ జేబులో పెట్టుకొని బయలుదేరాడు గుమాస్తాగారు.

*　　*　　*

జీపులో అడుగు పెడుతూ పదవోయ్ సాయిలూ అన్నాడు డ్రైవర్‌తో గుమాస్తా.

'కంపెనీకేనా శ్రీపతిగారూ, ఇంకా యేమైనా కొనాలా ?' అన్నాడు సాయిలు.

'కంపెనీకే, అర్జంటుగా పోనీ, ఎమ్. డి. (మేనేజింగు డైరెక్టరు) గారు ఎదురు చూస్తుంటారు.'

'దేనికోసమండీ ?'

'దేనికేమిటీ ? యీ కలం కోసం.'

'ఈ కలం కోసమా అండీ ఈ ఆరు కిలోమీటర్లు దూరం మనం వచ్చింది.'

'అవును.'

'నాకు తెలీకడుగుతాను పతిగారూ ! ఎమ్. డి. గారి దగ్గర వేరే కలాలు లేవా అండీ ?'

'ఉన్నాయి, కానీ వారు నిత్యం వాడే కలం సరిగ్గా వ్రాయటంలేదంట, అందుచేత వారి అమూల్యమైన భావపరంపరకు అంతరాయం కలుగుతుందంట, అందుకని మనం క్రొత్త కలం తేవటానికి బయలుదేరాం.'

'అవున్లెండి. ఆఫీసులో గుమాస్తాకు కాగితాయుండవు, కలం ఉండదు, సిరా ఉండదు. కాని వీళ్లకు కలాలకు పాలీలు పాడైతే క్రొత్త కలాలు కావాలి, పాతవి బాగుచేయిస్తే చాలదూ ?'

'పెద్దవాళ్లు అలాంటి తప్పు పనులు చేయరోయ్, మనలాగా రిపేరు సరుకూ, సెకండ్‌హాండ్ సరుకులు తాకరు. అందుచేత క్రొత్తరకం కావాలని పి. ఎస్. (పర్సనల్ సెక్రటరీ) గారికి ఆర్డరు వేయగా, వారు ఓ. యమ్. (ఆఫీసు మేనేజరు) గారికి ఉత్తర్వు జారీ చేయగా, వారు నాకీ పని పురమాయించారు.

ఈ కలం ఎమ్. డి. గారికి అర్జంటుగా కావాలి గనుక యీవేళ జీపిచ్చారు. లేకపోతే రానూ పోనూ ఈ పన్నెండు కిలోమీటర్లు దూరం నా ఆరోగ్యం, శక్తీ యెలావున్నా చచ్చినట్టు నడిచో సైకిలుమీదో వెళ్లాల్సిందే. కలానికి కావలసిన డబ్బు, నాలుగు లీటర్ల పెట్రోలుకు కావలసిన డబ్బూ, యిచ్చి అర్జంటుగా కలాన్ని తెమ్మన్నారు. అదీ యీవేళ మనం కంపెనీ జీతం నువ్వు ఎనిమిదీ, నేను పన్నెండూ పుచ్చుకుంటున్నందుకు చేస్తున్న పని యిదన్నమాట.

అలా గుమాస్తా పతి, డ్రైవర్ సాయిలు సంభాషణలను వింటూ జీపు ప్రయాణంచేసి, ఓ పెద్ద భవంతి ముందాగాను. అదే ప్రజాసేవా ప్రైవేట్ లిమిటెడ్. ఉరకలువేస్తూ పతిగారు

త్వరలో ప్రారంభం

సీరియల్ మగదిక్కు పైడిపాటి సుబ్బరామశాస్త్రి

పెద్ద కథ ఓ తారకథ మురాల ఇందిరారఘు

నన్ను లిఫ్టులో ఆరవ అంతస్తుకి తీసుకెళ్లి వారి ఓ. ఎం. గారి చేతిలో పెట్టారు.

నన్ను బాగా నిదానంగా చూసి 'క్రొత్త మోడల్‌లా వుందే' అన్నారు ఓ. ఎమ్. 'అవునండీ' అన్నాడు పతి.

'వెరీగుడ్' అని ఓ ఖర్చులేని కాంప్లిమెంటు పారేసి పైవారి అభిమానాన్ని అర్జంటుగా చూరగొనడానికి పి. ఎస్. గారి దగ్గరకు నన్ను తీసుకెళ్లారు. పి. ఎస్. గారు ఆరోజు తన జీతం ఇరవైయొనిమిది రూపాయలూ ఒక కలాన్ని తమ ఎం. డి. గారికి అందివ్వడానికి అన్నట్లు, ఓ. ఎమ్. గదిలో అడుగు పెట్టగానే 'ఏమిటండీ యీ ఆలస్యం ? ఎమ్. డి. గారు రెండుసార్లు అడిగారు.' అన్నాడు చిరాగ్గా పి. ఎస్. గారు.

'చిత్తం చిత్తం...యిదుగోనండీ' అంటూ అందించారు ఓ. యమ్. గారు. 'ఓయస్ చాలా బాగుంది. మంచి సెలక్షనే...కాని యిలా అన్నానని పతిగాడితో చెప్పకు. అసలే గుమాస్తాగాడు, ఈ మాట వింటే కళ్లు నెత్తికొస్తాయి. ఇహ మీరెళ్లొచ్చు.' అన్నారు పి. ఎస్. గారు.

పి. యస్. గారు నన్ను తీసుకుని వారి యం. డి. గారి గదిలో అడుగు పెట్టేసరికి చల్లగా, చక్కగా హాయిగా పరిమళంతో వుందా గది. ఒకే వొక్క మనిషి కూర్చునే ఆ గదిని కొన్ని వేలు పెట్టి అందంగా అలంకరించారు. కాని అదే ఆఫీసులో శ్రమించి పని చేసే గుమాస్తాలకు కనీసపు అవసరాలు అంటే గాలి, వెలుతురు, నీరు, కూర్చునే సదుపాయాలు వుండాలని ఆలోచించినట్లు లేదు. సుఖాలు, సదుపాయాలు పెద్ద ఉద్యోగస్తులకేనా, చిన్నవాళ్లకు అక్కర్లేదా అనిపించింది నాకు.

ఆ కంపెనీ యం. డి. గారు ఆరోజు పనిచేసి తీసుకోబోయే ఎనభై రూపాయలకూ న్యాయం చేకూరుస్తున్నారు. ఎలా అంటారేమో, టేబిల్ మీద ఒకప్రక్క సీసా, దానిక్కావలసిన అనుబంధ సామాగ్రి, మరో ప్రక్కన తదనంతరం కావలసిన ఖరీదయిన భోజన పదార్థాలు. తిన్నగా వెళ్లి నన్ను వారి యెదుట పెట్టి, 'దీనిక్కూడా అమ్మగారి అంగీకారం కావాలా సార్ !' అన్నారు పి. యస్. గారు అతి వినయంగా.

యం. డి. గారు బరువుగా వ్రాలిపోతున్న కనురెప్పలను బలవంతంగా పైకెత్తి మాట్లాడటానికిష్టంలేని పెదిమలను నిర్బంధంగా మాట్లాడించటానికి ప్రయత్నిస్తున్నట్లు మాట్లాడారు.

'మీ కెన్నిసార్లు చెప్పాలండీ ! ప్రతి చిన్న విషయానికీ నన్ను, నన్ను డిస్టర్బ్ చేస్తారు. ఈ కంపెనీలో అవసరమైన ప్రతి చిన్న విషయానికీ అమ్మగారి అంగీకారం వుంటే నా అంగీకారం ఉన్నట్లే, పెద్దవాళ్ల విషయాలు తెలియవూ ? తెలుసుకోడానికి ప్రయత్నించరూ. యిన్నాళ్లు సర్వీసు చేసారు, యింకెప్పుడండీ ఇలాంటి విషయాలు నేర్చుకుంటారు.' అంటూ గ్లాసుని తీసి తన పనిలో నిమగ్నులైపోయారు.

'సారీ సార్' అని నన్ను బయటకు తీసుకొచ్చి ఓ. యం. గారిని పిలిచి, 'మీ కెన్నిసార్లు చెప్పాలండీ మన కంపెనీకి ఏ వస్తువు తెచ్చినా ముందు అయ్యగారి బంగళాకు పంపి అమ్మగారి అంగీకారం తీసుకుని ఆఫీసుకు తేవాలని; ఆ పని అర్జంటుగా చేయండి ముందు' అని నన్ను ఆయనకు అందించారు.

ఆయన అనగా ఓ. యం. గారు బయటకొచ్చి పతిగారిని పిలిచి 'మీరు చేసే వెధవ పనులన్నిటికి చివాట్లు తింటున్నానయ్యా. ఈ కలాన్ని యిక్కడకు తెచ్చేముందు అయ్యగారి బంగళాకు వెళ్లి అమ్మగారి అంగీకారం తీసుకొని రాలేదు, ఎందుకు తీసుకుంటారూ, యిక్కడ నేనున్నానుగా 'పాపాల భైరవుణ్ణి' అన్నీ మింగడానికి.'

'కలమేగదా అనుకొని వెళ్లలేదండి.'

'కలం కాదుగదా. చీపురు కట్టయినా అమ్మగారి అంగీకారం ఉండాలయ్యా. యింక మాట్లాడక వెళ్లండి. వెళ్లి అమ్మగారికి చూపించి రండి... అంటూ నన్ను ఆయనకు అందించారు

'ఈ యెండలో నడిచివెళ్లాలా ?' అన్నాడు పతి.

'అవునయ్యా, యెండలో కాకపోతే ఎయిర్ కండిషన్డ్ కారులో వెళ్తారేమిటి ? ఇదిగో పతిగారూ మీరు అతిసాధారణమైన గుమాస్తా. గుమాస్తా అంటే ఏమిటి ? ఎండలో ఎండి వానలో తడిసి, ఆకలికి మాడి, అప్పులతోను, జబ్బులతోనూ బాధపడేవాడన్నమాట. ఎండ పొడ తగలకుండా నీడపట్టున ఎ. సి. గదిలో కూర్చోడానికి మళ్లీ జన్మలో అధికారివై పుడుదురుగానిలే. ఈసారికి జీపు వేసుకొని వెళ్లిరండి' అని చెప్పి లోపలికి వెళ్లిపోయారు ఒ. యం. గారు.

పతి నన్ను తీసుకుని బయలుదేరాడు. పాపం అతను యెవరిమీద విరుచుకుపడతాడు. పడితే, గిడితే డ్రైవర్‌మీద విరుచుకుపడాలి. అలా చేస్తే వాడు చాచి చెంప వాయించి నీ తాత్తో చెప్పుకో అంటాడు. వాళ్లెంతకయినా తెగిస్తారు. కార్మికలోకంలో కావలసినంత ఐకమత్యం ఉంది. యెటొచ్చీ 'వినాయకులే' దాన్ని విఘ్నం చేస్తుంటారు. ఈ తెల్ల కాలరు గుమస్తాలున్నారే, వీళ్లే తెగించమాలేరు, ఊరుకోమాలేరు, వీళ్ల ఉద్రేకాలన్నీ సోడాగ్యాస్‌లా అట్టే కాలం నిలవవు. ఐకమత్యంగా ఉండలేని క్రియాశూన్యులు అని అనుకుంటూ పతి జీపు దగ్గరికెళ్లి 'పద సాయిలూ' అన్నాడు.

'మళ్లీ ఏటికావాలి బాబూ ?'

'మార్కెట్టుకు కాదులే, అయ్యగారి బంగళాకు.

'రిలో యెక్కడయినా బండి అవు. ఒక పెగ్ ముకొని వెళ్దాం.'

'గుమాస్తాబాబులు మీరేటి తాగుతారులెండి. ౦ యిళ్లల్లో ఒక్కడు సంపాదిస్తే పదిమంది గాకుని తింటారండి. కడుపునిండా గంజే ఉండదు. దండి, నానిప్పిస్తే ఓ సీసాడు నాటుసారా...'

'నే నన్నది అదికాదోయ్ బాబు, టీ గురించి.'

'అదా సంగతి' అంటూనే సిగ్గుపడిపోయాడు యిలు. దారిలో ఒక తాటాకుల విలాస్‌లో టీ తాగుతూ అంతవరకూ ఆవేళ నా గురించి జన ర్యు సాయిలుతో ముచ్చటించాడు ముసలి మాస్తా పతి.

'ఆఫీస్ నుండి సిటీకి, సిటీ నుండి ఆఫీసుకు, ఫీసు నుండి బంగళాకు, బంగళానుండి ఆఫీసుకు పుమీద మనం తిరిగిన దూరం యెంత ఉంటుం సంటావ్ సాయిలూ?'

'ఉంటాదండి, సుమారు ఓ పదిహేను కిలో మాటర్ల దూరం ఉంటాదండి.'

'ఐతే ఎంత పెట్రోలు ఖర్చు అయివుంటుం సంటావు?'

'మంచి బండి ఐతే...ఓ రెండు లీటర్లుసాలు సండి, ఈ డొక్కు జీపు మంచినీళ్లలా తాగేస్తుందండి, ఓ మూడు లీటర్ల పెట్రోలు అయివుంటాదండి.

'అంటే సుమారు పన్నెండు రూపాయలు. అంతేకాదు, ఈవేళంతా మనం ఈ కలం తేవడం అనే డ్యూటీ మీద ఉన్నాం గాబట్టి, ఈ రోజు జీతం యెనిమిది రూపాయలు నాజీతం ఈ రోజుకి పన్నెండురూపాయలు కలుపు. అంటే కలం ఖరీదు ఇరవైఐదు. పెట్రోలు ఖరీదు పన్నెండు రూపాయలు, మన రోజుకూలి ఎనిమిది, పన్నెండు కలసి మొత్తం ఏభైఏడు రూపాయలన్నమాట.

టీ త్రాగటం పూర్తయినాక బయలుదేరి అయ్యగారి బంగళాకు చేరుకున్నారు. అక్కడ ఆఫీస్ ప్యూన్ పేరుతో బంగళాలో పనిచేస్తున్న వాచ్‌మెన్‌ను వాకబుచేస్తే అమ్మగారికి బంగళాలో ఏమీ తోచక ఉదయపుఆట సినిమాకు వెళ్లినట్లు చెప్పమని వాచ్ మెన్‌కి చెప్పి వెళ్లారంట. అక్కడికే వెళ్లారో మరెక్కడికి వెళ్లారో తెలియదన్నాడు వాచ్‌మెన్.

అమ్మగారి ఆగమనం కోసం నిరీక్షిస్తూ, గేటు దగ్గరే ఉన్న వటతరు శీతల ఛాయలో విశ్రమించారు

కలం చెప్పిన కథ

పతి, సాయిలు. వారితోపాటు నేనుకూడా. రెండు దాటింది. మూడు దాటింది. అమ్మగారింకా రాలేదు.

అక్కడ ఓ.యం.గారూ, పి.యస్. గారూ తనకోసం కథకళినృత్యం చేస్తుంటారు... అను కున్నాడు పతి. అనుకున్నట్లే ఓ. యం. గారు బంగళాకు ఫోన్‌చేయగా చెట్టుక్రింద మా అవస్థను వాచ్‌మెన్ విన్నవించాడు.

అంతలో అమ్మగారు కారులో వచ్చారు. ఆమె బాగా అలసిపోయినదానిలా కనిపించారు. అట్టి పరి స్థితిలో వారికి యిబ్బంది కలిగించడం సబబుకాదని తెలిసినా, ప్రభుకార్యం తప్పదని భావించి పతి నన్ను లోపలికి తీసుకువెళ్లాడు.

'ఏం యిలా వచ్చారు' అన్నారు అమ్మగారు.

ఇంచుమించు రెండుగంటల క్రితం ఆఫీసులో అయ్యగారిని ఏఅవస్థలో చూసానో యిక్కడ అమ్మ గారు కూడా అదే అవస్థలో ఉన్నట్లు అనిపించింది నాకు.

'అయ్యగారికి ఈ కలం కొన్నామండి' తమకు చూపించమన్నారండి, తమకి నచ్చితే వారికి నచ్చి నట్లేనండి' అన్నాడు పతి. ఆమె కాస్సేపు నన్ను చూసి, 'లవ్లీ, చాలా బాగుందయ్యా! రేపు నాకొకటి యిలాంటిదే పంపమన్నానని మీ పి. యస్. గారితో చెప్పు' అంటూ పతికి నన్ను అందించి బద్ధకంగావళ్ళు విరుచుకుంటూ,తేలిపోతున్న అడుగులతో తూలిపోతూ లోపలికి వెళ్లిపోయారు. పతి నాతో బయటికి వచ్చి 'పద సాయిలూ' అంటూ జీపెక్కాడు.

'అమ్మగారికి నచ్చిందా అండీ?'

'నచ్చింది, అంతేకాదు, యిలాంటిదే యింకొ కటి వారికి తెమ్మన్నారు '

'డబ్బిచ్చారా?'

'డబ్బా, వెర్రినాయనా, బంగళాకు, బంగళా వాసులకు కావలసిన చిల్లరసామాగ్రికీ అయ్యే ఖర్చంతా కంపెనీ ఖాతాలోనే జమకడతారు' అన్నాడు.

సాయిలు 'యిదిచాలా అన్యాయం కదండీ.'

'నిజమే. కాని నువ్విలాంటి అన్యాయం, అధర్మం అక్రమం అనే ధర్మసమ్మతమైన మాటలన్నావని మన కంపెనీ పెద్దలకు తెలిసిందంటే నిన్ను కటకటాల

వెనక్కి పంపి నీ వుద్యోగం ఊడపీకేయడం న్యాయ సమ్మతం అంటారు.

'అదీ నిజమేనండి, కష్టపడ్డోడికి కూడెక్క డుందినెండి.'

నిజం చెప్పొద్దూ! వాళ్ళ అనుకుంటున్న మాటలన్నీ నగ్నసత్యాలే అనిపించింది నాకు. యింతలో కంపెనీ దగ్గరకు చేరుకున్నాం.

నగరిలో, అమూలసౌధంబులో, ఆరంతస్తుల మేడలో, ఎయిర్‌కండిషన్డ్ గదిలో యం.డి.గారి కోసం తేబడిన నన్ను, అమ్మగారి అంగీకారం తర్వాత, పతి గారు ఓ.యం. గారికివ్వగా వారు నన్ను, పి. యస్. గారికి అందివ్వగా, వారు నన్ను ఎ. సి. గదిలోనికి తీసుకుని వెళ్లి, 'సార్, అమ్మగారు ఓ.కే. చేసారండి, వారికి యిలాంటి కలం వొకటి రేపు పంపమన్నారండి' అన్నారు పి. యస్. గారు. 'దట్స్‌గుడ్, పంపించండి ఇహ మీరు వెళ్లొచ్చు.' అని చెప్పి నన్ను పట్టుకొని వ్రాయడం ప్రారంభించారు.

ఆ క్షణానికి ఏభైఏడు రూపాయల విలువగల నేను ఆయన చేతిలో కదులుతూ అతి ముఖ్యమైన నాలుగు వాక్యాలూ వ్రాసాను. ఆ నాలుగు వాక్యాలూ మనవిచేసి నా ఉపన్యాసాన్ని విరమిస్తాను.

'ఈనాడు మనదేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని యెదుర్కొంటుంది. ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఈ కారణంగా కంపెనీ ఖర్చులు పెరిగిపోతున్నాయి. అందుచేత కంపెనీలో జరిగే అనవసరపు ఖర్చులు తగ్గించాలి. ముఖ్యంగా కొంత సిబ్బందిని తగ్గించడం. ఆఫీసులో కలం, కాగితాలు, యితర ఖర్చులు తగ్గించాలి, వీలయినంత పొదుపు అవలంబించి, కంపెనీ నష్టపోకుండా చూడవలెనని నిర్ణయం చేసుకోవాలి. ఈ విషయాలు దృష్టిలో ఉంచుకొని, పి. యస్. గారు అవసరమైన చర్యలు తీసుకుని ఉత్తర్వులు జారీచేయవలెను...' అని వ్రాసాను. తర్వాత యం.డి. గారు పి.యస్. ను పిలిచి పై వాక్యాలను వ్రాసిన కాగితాన్ని అందిస్తూ 'అమ్మ గారికి కలం రేపు తప్పకుండా పంపించండి' అన్నారు.

'ఇదీ నా అనుభవం' యికసెలవు.'.

అని 'ప్రజాసేవా ప్రైవేట్ లిమిటెడ్ యం. డి. గారి కలంగారు తమ అనుభవాన్ని విన్నవించారు.

కృష్ణ సమర్పించు

శ్రీ విజయకృష్ణా మూవీస్

దేవుడే గెలిచాడు

కలర్

స్క్రీన్‌ప్లే - దర్శకత్వం: విజయనిర్మల

నిర్మాత: రఘునాధ్ బి.ఎ. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: రమానంద్



ఆంధ్ర: తారకరామ సీడెడ్: నవభారత్ నైజాం: విజయాసురేష్

నీడ

(18వ పేజీ తరువాయి)

కోరుతోంది ఎన్నాళ్లనుండో దాగి ఉన్న ఉద్రేకం ఉవ్వెత్తున లేస్తోంది ఆమె ఒప్పుకుంటుందా ? నా కోరికామెకెలా తెలపాలో అర్థంకాలేదు.

అకస్మాత్తుగా అడిగాను.

"నన్ను చూసి మీరు భయపడటం లేదూ ?"

ఆమె నవ్వి నన్ను మరీ పిచ్చివాడ్ని చేసింది.

"ఉహూఁ! ఎందుకు భయం"

"బయట వర్షం! లోపల నిండు యవ్వనంలో ఉన్న యువకుడు! అర్ధరాత్రి ఇంకెవ్వరూ తోడు లేరు- ఈ పరిస్థితులు మిమ్మల్ని భయపెట్టడం లేదూ!"

"లేదు" ధైర్యంగా చెప్పింది

"నేను మిమ్మల్ని బలవంతం చేస్తే" నా గుండెలు కొట్టుకున్నాయి. నాకు తెలుసు నేను పరిగెడుతున్న ఈ రైలునుండన్నా దూకగలనుగాని ఆ పని చేయలేను. 'గోపిచంద్' మాటలు జ్ఞాపకం వచ్చాయి.

అమె కాసేపు మాట్లాడలేదు. కాని ఏదో నిశ్చయానికొచ్చినట్లు ఆమె ముఖం చెప్తోంది

"అంతవరకు రానివ్వనుగా."

"అంటే?" అనుమానంగా అడిగాను.

ఆమె నవ్వింది. నేను పూర్తిగా పిచ్చివాడ్నయిపోయాను. ఆ నవ్వు ప్రపంచంలో ఒక్క మగాడే అర్థం చేసుకోగలడేమో ? మళ్ళీ నవ్వింది. కవ్వించింది. మంచొంది. చేయి అందించింది. వెలుగు పోయి చీకటి చేరింది. చీకటి ప్రాధాన్యత అప్పుడు తెలిసొచ్చింది. అంటిపెట్టుకున్న సిగ్గూ, చలి దూరమయ్యాయి. ఉడుకు రక్తం ఉరకలు వేసింది.

ప్రకృతి ధర్మం నిర్వర్తించడానికే పుట్టినట్లు. కంకణం కట్టుకున్న ధీరుల్లా సమరం సాగించాం. సృష్టికి జీవం పోశాం. సముద్రపు కెరటంలా ఉవ్వెత్తున లేచిన ఉద్రేకం అణిగింది. యుద్ధంలో గెలిచిన వీరుల్లా విజయ గర్వంతో విడిపోయాం! దూరమయిన చలి, సిగ్గు, వెలుగు దరిజేరాయి.

ఒకోసారి మనం ఊహించని సంఘటనలు జరుగుతుంటాయి. అవి మనకి వింత అనుభవాలు తెచ్చి పెడుతుంటాయి. ఆ అనుభవాల తాలూకూ ఆనందానుభూతి జీవితాంతం మరచిపోలేనిది అయి ఉంటుంది. ఆ సంఘటన జ్ఞప్తికొచ్చినప్పుడల్లా 'అరే అదెలా జరిగింది' అనుకుంటాం.

ఇపుడు నా పట్ల అదే జరిగింది.

నేను తప్పు చేశానేమో అనిపించింది.

ఒక వ్యక్తి తప్పు చేశాడంటే సంఘం అతన్ని వేలెత్తి చూపుతుంది కాని అతను ఎటువంటి పరిస్థితుల్లో ఆ తప్పు చేసి ఉంటాడో ? అనే విషయాన్ని తెలుసుకోవటానికి ప్రయత్నించదది. అలా గమనించినపుడు అది తప్పక ఆ వ్యక్తిని క్షమించి తీరుతుంది.

'సంఘం' అంటే ఎవరు ?...నేను...ఆమె ..మిగిలినవాళ్ళు.. అంటే సంఘంలో నేనొక భాగం. ఆ అధికారంతోనే నన్ను నేను విమర్శ చేసుకుంటే ఇప్పుడు జరిగిన తప్పుకి నేనెంత వరకు బాధ్యుణ్ణి ? ఆమె ఒప్పుకోకపోతే నేను తప్పు చేసి ఉండేవాడిని కాదేమో ?

ఆమె అంత తేలికగా నా కోరిక నెలా తీర్చిందో అర్థం కాని విషయమే అయ్యింది. ఎంత ఆలోచించినా ఆమె నా కోరిక పట్టాన అర్థం కాలేదు.

'ఒకవేళ వేశ్యేమో ? ఛఛ...కాదు...అలా లేదు . మరి.. కాకపోతే...?' ఆలోచన సాగుతోంది. ఆమె ముఖంలో నాకు ఏ భావమూ కనపడటం లేదు

నా ఆలోచనల్ని పసిగట్టిందో ఏమోగాని—

"మీ కిదే మొదటి అనుభవమా ?" అడిగింది.

"అంటే...మీరు...?!"

"అవును. నాకు భర్తున్నాడు. పెళ్ళయి పదినెలలు అయింది" అదేదో మామూలు విషయం అయినట్లు చెప్తోందామె.

పక్కలో వేయి మెగాటన్నుల బాంబులు పేలినట్లు అదిరిపడ్డాను.

"మీకు పెళ్ళైందా ? ముందే ఎందుకు చెప్పలేదు ?"

"సెంటిమెంటల్ ఫూల్" అంది.

పెళ్ళయిన వాళ్ళని కన్నెత్తి చూడకూడదనే మనస్తత్వం నాదని గుర్తుపట్టేసిందామె.

"పెళ్ళయితే ఎందుకు ఈ నీచానికి ఒడిగట్టినట్లు" అందులో నా భాగం కూడా ఉందని తెలుసు.

"ఏం పెళ్ళప్పుని వాళ్ళకేమైనా లైసెన్సుందా ?"

"కాదు...గాని..."

"నాకు తెలుసు మీ భావం... నేను మీరను కుంటున్నంత నీచురాల్ని కాదు ... ఈ పది నెలల కాపురంలోను ఒక్కసారి కూడా నా భర్త స్పర్శ ఎరుగను."

"ఆఁ! అంటే...?" నా కంఠం అయోమయంగా ఉంది.

"ఏమీలేదు! నా గొడవ మీ కెందుకు లెండి!" ఆమె ఏదో దాస్తున్నట్లు స్పష్టమవుతోంది. అది తెలుసుకుంటే ఆమె ఎందుకు నన్నంత తేలికగా ఇష్టపడిందో? అన్న ప్రశ్నకి సమాధానం దొరుకుతుంది. ఆమె దాస్తున్న విషయం తెలుసుకోవాలనే ఆత్రుత నాలో ఎక్కువైంది.

అడిగాను. చెప్పలేదు. రెట్టించాను. తన 'ఖర్మ' అంది. ఏడ్చింది. తర్వాత ఇలా చెప్ప సాగింది.

'నేనొక పేదకొంపలో పుట్టి పెరిగిన దానిని. కట్నం ఇచ్చి నాకు పెళ్ళి చెయ్యలేక మా నాన్న ఆత్మహత్యకు పూనుకుంటే ఒక మహానుభావుడు—ఆఫ్‌కోర్స్ ఇపుడు నా పాలిట పిశాచం అనుకోండి—రక్షించి కారణం తెలుసుకుని, జాలిపడి మీ అమ్మాయికి పెళ్ళిచేసే బాధ్యత నాదన్నాడు. మా నాన్న పొంగిపోయాడు. వివరాలు కనుక్కుంటే ఆ మహానుభావుడి కొడుకునే నేను పెళ్ళి చేసుకోవాలని తెలిపాడు. ఫోటో చూపించాడు అందంగానే ఉన్నాడు. మంచి ఉద్యోగం చేస్తున్నాడు. ఫర్వాలేదనుకున్నాను. ఫర్వాలేదేమిటి నీ అదృష్టం పండిందన్నారు అందరూనూ. పెళ్ళైపోయింది. అప్పటివరకు గడిచినవి చెడ్డరోజులనుకున్నాను. కాని ముందు ముందువే దుర్దినాలనుకోలేదు. పెళ్ళైన తరువాత ఆయన నన్నొకసారి కూడా తాకలేదు. మొదటి మూడు రాత్రులు తాగివచ్చి మత్తుగా పడుకున్నారు. నాకు కారణం తెలీలేదు — ఆయన ప్రవర్తనకు. ఆయనకిష్టం లేకుండా ఈ పెళ్ళి జరిగిందేమో అనుకున్నాను — కాని అయన నాలో ఇష్టంగా మాట్లాడేవారు.

'పెళ్ళం'టే సంఘం వేలెత్తి చూపకుండా ఉండేందుకు స్త్రీ పురుషుల లైంగిక జీవనానికో లైసెన్సు! దానిలోనే ప్రేమ-అనుబంధం దాగివున్నాయి. భార్య భర్త నుండి ప్రేమ నొక్కదానినే కాదు- శారీరక కలయికను కూడా! ఆయన సిగ్గుపడుతున్నారేమో అనుకున్నాను. భరించలేక సిగ్గువిడిచి నేనే అడిగాను. సమాధానం రాలేదు. ఆశ్చర్యం! ఆ రోజు నుండి ఆయన రాత్రిళ్ళు బాగా పొద్దుపోయాక వస్తూండేవారు. ప్రియురాలెవరన్నా ఉందేమోనని అనుమాన పడ్డాను. ఒకరోజున ఆయన ఆఫీసుకెళ్ళిన సమయంలో ఆయన పెట్టెలు వెదికాను. ఆశ్చర్యపోయాను. ఏడ్చాను. తల బాదుకున్నాను. అంతకన్నా ఇంకేం చేయగలను. అపుడే నా భర్త, మావ గారూ ఎంత స్వార్థపరులో ఎంతటి రాక్షసులో అర్థమయ్యింది. వాళ్ళ పరువూ, హోదా కోసం నన్నూ—నా నిండు జీవితాన్ని ఎలా బలి చేశారో, ఎంత పని చేశారో తెలిసొచ్చింది..."

"ఆ పెట్టెలో ఏం దొరికింది?" కుతూహలంగా అడిగాను.

"కొన్ని ఉత్తరాలు, పాత డైరీలు! వాటిని బట్టి నాకు తెలిసిందేమిటంటే నా భర్తకు పన్నెండేళ్ళ వయసులో ఒక ప్రమాదం జరిగింది. ఆ ప్రమాదంలో ఆయన సంసారం చేసే అర్హతని పోగొట్టు కున్నారు- అంటే స్త్రీని సుఖ పెట్టలేరన్నమాట!"

> ## 'బేడీ' ప్రశంస !
>
> బొంబాయిలో న్యూ జిలాండు, భారత్ జట్ల మధ్య మొదటి క్రికెట్ టెస్ట్ జరుగుతున్నప్పుడు కిర్మాణీ, భారతజట్టు కాప్టన్ చివరగా బ్యాటింగ్ చేస్తున్నారు. కిర్మాణీ కుర్రాడు. మధ్య మధ్య మంచి బవుండరీలు కొట్టాడు. అతను బౌండరీకి బంతిని 'లాగించి' నప్పుడల్లా బేడీ, పరిగెత్తి అతని దగ్గరికి పోయి — 'బాగా చేశావురా! డింభకా' అన్నట్టు నెత్తిమీద వెంట్రుకలూడి పోయేలాగ, [ఆప్యాయంగానే] రాయడం మొదలు పెట్టాడుట! అసలు కిర్మాణీకి రోజూ జాగ్రత్తగా తల దువ్వుకుంటూండగానే బోలెడన్ని కేశ పుంజాలు రాలిపోతున్నాయట ... ఈ మ్యాచ్ అయ్యేసరికి మరి దువ్వుకోనక్కర లేనంతగా, వూడిపోతాయేమోనని లోపల లోపల బాధపడ్డాట్ట!
>
> ఇంతకీ యీ "ప్రోత్సాహక దరువులు" మన జట్టు నాయకుడు బేడీ, పూర్వం ఆస్ట్రేలియా క్యాప్టన్ రిచీబినాడ్ దగ్గర చూసి కాపీ కొడుతున్నాడని పరిశీలకుల విశ్వాసం.

అదిరిపోయాను. నా మనసు చెదిరిపోయింది.

"మరయితే నిన్నెందుకు పెళ్లి చేసుకోవడం?"

ఏకవచనం వచ్చేసింది.

"అదే అసలు సంగతి! వాళ్ళబ్బాయి విషయం ఎవరికీ తెలియకూడదు. పెళ్ళవ లేదంటే అందరూ అనుమానపడ్తారు నేను పేదపిల్లను కనుక-నాకు ఎలాగూ పెళ్ళవ్వదని తెలిసిపోయింది కనుక— ఈ పెళ్ళి జరిగిపోతే వాళ్ళ పంచనే పడి ఉంటానని అనుకున్నారు. ఇలాగ చేశారు-డబ్బున్నదయితే ఎదురు తిరుగుతుందిగా!"

మనుషుల స్వార్థం ఇంత ఘోరంగా ఉంటుందా? నేను నమ్మలేకపోయాను. ఆమె ఇంకా ఏదో చెప్తోంది.

"... నేనూ మనిషినే! నాకూ కోరికలున్నాయి. వాంఛలు తీర్చుకోవడానికి తోడు దొరికాడనుకున్నాను అంతేగాని అతను వచ్చి మోసగాడని, నా జీవితాన్నిలా బుగ్గిపాలు చేస్తాడని అనుకున్నానా? లేదు! అనుకోలేదు. కాని జరిగింది నిజం! అందుకే కోరికల తాకిడికి తట్టుకోలేక ఎదురింటి యువకుడి సహాయం కోరాను. అందమైన అమ్మాయి వలచివస్తే ఏ మగాడు కాదంటాడు! ఒకసారి అతనూ నేను గదిలో నా భర్త చూశాడు. ఏమంటాడు. అవాక్కయ్యాడు. తర్వాత రెండు రోజులకి – అంటే యివాళ — టికెట్ ఇచ్చి ఇంటికెళ్లి పొమ్మన్నాడు. అతని సంగతి ఎవ్వరితోనూ చెప్పవద్దని బ్రతిమాలాడు. 'పరువుగా బతుకుతున్నా' అన్నాడు. నాకు నవ్వాలో ఏడ్వాలో అర్థంకాలేదు అతనిమీద జాలివేసింది. ప్రైనెక్కాను. ఇదిగో ఈ రాత్రి మీ కోరిక తీర్చాను. నన్ను నేను సంతృప్తి పరచుకున్నాను..." నా ప్రశ్నకు సమాధానం దొరికింది.

"...నేను చేసింది తప్పంటారా?" గంభీరంగా అడిగింది.

ఏమంటాను. నోట మాటలేదు.

ఆఖరికి అన్నాను — "ఇటువంటి మనుషులుకూడా లోకంలో ఉంటారా?"

"ఏం అనుమానమా? మీ కంతగా అనుమానముంటే ఆ ప్రబుద్ధుడి ఫోటో ఉంది చూడండి" అంటూ గబగబా సూట్‌కేస్ తెరచి ఓ ఫోటో ఇచ్చింది. చూశాను —

సామాన్యుని సణుగుడు

ఎవరు మార్చగలరు?

సెన్సారు నిబంధనలు మార్చారు — సినిమాలన్నీ 'క్లాస్'గా వుంటాయి అన్నారు. "నీ వలపుల సంకెల బిగియగా, నా మగసిరి పులకించెను -హా!" లాంటి పాటలు విన పడుతునే వున్నాయి!

దాం దుంపతెగిరి అంత గాఢాలింగనం వుండటం మాట సరే, కాని ఆ పరిస్థితిలో యింత రాగతాళయుక్తంగా పాడటం, ఆ పాటకి ఎక్స్‌ప్రెషన్ యివ్వడం ఎలాగా? అని —

అదేదో "యిస్మంటి" బైస్కోపులోనే "సబ్‌సే బడా రుపైయ్యా" అంటూ భలే పాట వుంది... "అన్నింటికన్నా పెద్దది అనగా గొప్పది రూపాయి" అని దాని తాత్పర్యం.

సెన్సార్ నిబంధనలు మార్చండి. తెలుగు సినిమా కవులకి వరుసగా మహజర్‌లు అప్పిళ్ళు పెట్టండి.. లాభంలేదు. దేన్నైనా రూపాయిల్తో మెస్మరైజ్ చేయవచ్చును... "రూపాయికాసుకి దాసులు" కాని వారు లేరు యీ జగాన ... అంచేత మనలాంటి మూఢ చిత్తులు ఎన్నిరకాల గోలపెట్టినా, వలపుల సంకెల, మగసిరి, పాటలు ద్వంద్వార్థాల సన్నివేశాలూ, సెక్సుమార్కు కథలూ అవి వెండి తెరమీద నుంచి తప్పుకోవు...దాన్ని క్రిటిక్కుల సంఘం మార్చలేదు... మార్చలేదు సెన్సారు బోర్డు.

మరి ఎట్లా మారుస్తారూ? అంటారా? దాన్ని మార్చే అసలు నాథుడు వేరేవున్నాడు... అతడే, క్రింది తరగతి ప్రేక్షక మహాశయుడు... ఆ ప్రేక్షక మహాశయుడు తల్చుకుంటే; "డబ్బా"లు తిరగ్గొడితే... ప్రొడ్యూసర్ తల గిర్రున తిరిగి — జనం ఏంకావాలంటున్నారు? అంటూ దేశంమీద పడుతారు? జనం కోరేది యివ్వాలా? అంటే — ఒప్పుకున్నాం... యివ్వాలని.

కాని జనం ఏంకావాలంటే అది యిస్తామా? పాడైపోరూ. వాళ్ళు "స్త్రీ మానభంగాలు" కావాలంటారు. నలుగురు మగాళ్ళమధ్య దేవతా వస్త్రాలు కట్టుకున్న అందమైన అమ్మాయిల నృత్యాలు కావాలంటారు ... (అంటారా? అని) పురుషుడికి శ్రీకృష్ణ పరమాత్మలాంటి 'ఫ్రీడమ్' యివ్వాలని, ఆడదానికి రంభా, ఊర్వశీ, తిలోత్తమల మొత్తం హొయలు పెట్టి శృంగార చేష్టాయుత రస గుళికలు అనదగ్గ సన్నివేశాల కల్పన 'చెయ్' అంటారు ... చేసేయడమే ... తప్పుకదా! కాని అదివ్వక పోతే 'డబ్బాలు' తిరగ్గొట్టేస్తే ఏం చెయ్యాలి?

అంచేత నిర్మాత హృదయ పరివర్తనకి ఎన్ని మందులు మనం వేసినా, అవన్నీ 'పుట్టమీద కొట్టంగా, చచ్చునే భుజంగంబు?' అన్న చందాన పోతాయి! సో... ప్రేక్షకుడు మారితే... ఆ మహానుభావుడు కొంచెం ఎదిగితే... సినిమా నిర్మాతలు చచ్చినట్లు ఎదుగుతారు... సినిమా కవులు మంచి పాటలు రాస్తారు... ప్రేక్షకుల అభిరుచి మారితేగాని సినిమా రుచి మారదు — అది మారితేగాని యిది మారదు...

పాతాళభైరవి సినిమాలో మాంత్రికుడంటాడు "రే! డింగరీ! జనం కోరింది మనం శాయడమా! మనం చేసింది జనం సూడడమా?" అని... డింగరీగాడంటాడు వెంటనే, "జనం కోరింది మనం శాయడమే భేషు గురూ!" అని —అయితే అడగమన్నాడు "జై పాతాళభైరవిగాడు"... అడిగాడు భృత్యుడు "హి హి హి హి" అని వెకిలి నవ్వు

అదే చిరునవ్వు! కళ్ళు తిరిగాయి. లోకమంతా ఏకమై గిరగిరా తిరుగుతున్నట్లు అనిపించింది. రైలు కూలిపోతున్నట్లు, నా కాళ్లకింద భాగం అగాధాలకు దిగిపోతున్నట్లు అనిపించింది. ఆ ఫోటో...

"కాదు! కాదు!!" గట్టిగా అరిచాను.

"ఆఁ! ఇతను మీకు తెలుసా?" ఆశ్చర్యంగా అడిగింది.

సమాధానం చెప్పలేదు. ఫోటో తాలూకూ వివరాలడిగాను. చెప్పింది. ఫోటో మళ్ళీ చూశాను. అవును సందేహంలేదు—ఆ ప్రభాకరే వీడు!

నెమ్మదిగా చెప్పాను- వీడు నా 'ఫ్రండ'ని నా బుర్ర తిరుగుతోంది. అంటే కాలేజీలో అమ్మాయిలందర్నీ వలలో వేసుకోవడం శుద్ధ అబద్ధమన్న మాట! నీలిమనికూడా!...

అవును అంతే అయ్యుంటుంది. ఆ రాత్రి

నీడ

ఏదో నోట్సువంకతో పోయి 'విశ్వం' చూస్తూ ఉండగా బయటికొచ్చి ఉంటాడు. పరీక్షల సీజన్ కదా! ఎక్కువసేపు చదివిందేమో?... 'రాత్రి బాగా నిద్దర పట్టిందా?' అని అడిగాడు. అవును...అంతే! ...

అయితే ఎందుకలా చెప్పుకున్నాడు?...

ఎస్! సమాధానం దొరికింది.

తన కున్న లోటుని మిగిలిన వాళ్ళకి తెలియకుండా ఉండటానికి ఆడిన నాటకమన్న మాట అదంతాను! లేదనుకున్న దానిని ఉన్నదనుకుని ఏవేవో ఊహించుకుని అవి అబ్బాయిలందరూ నిజమని నమ్మేట్లు చేసి దానిని అందరూ 'జెల్సీ'గా చెప్పుకుంటుంటే చూసి ఆనందించే వాడన్న మాట!

బాపురే! బలే మనస్తత్వం!!

ఆమెకు కాలేజీ విషయాలు- అతను ఎలా నాటక మాడిందీ ఇపుడు అర్థం అయిందాన్ని బట్టి వివరించాను. అంతలో ఏదో జ్ఞాపకం వచ్చింది. షాక్ తిన్నాను. గబగబా బాక్ పాకెట్ లోంచి డైరీ తీసాను.

డైరీలో ఫోటో! ఫూర్‌ఫెలో!!

ఆమె చూసింది. "ఎవరు?" అడిగింది.

"కిషోర్!...ప్రభాకర్ వింత మనస్తత్వానికి బలైపోయిన ఒక విద్యార్థి! నాకు కావలసినవాడు! ఆత్మీయుడు. 'నీలిమ'ని ఒక కాలేజీ విద్యార్థినిని ప్రేమించి ప్రభాకర్ చెప్పిన విషయాన్ని నమ్మి మతి పోగొట్టు కున్నాడు. ఇప్పుడు పిచ్చివాడు"

ఆమె ఆశ్చర్యపోయింది.

"ఇంకా ఎంతమంది జీవితాల్ని బలి తీసుకుంటాడో", ఇద్దరం ఒకేసారి గొణుక్కున్నాం.

నవ్వుతూ ... "ఈ రాతిని కోతి శాయి గురూ ?" –

చేశాడు...

కోతిని చూసి జనం కిచకిచ లాడారు.

డింగరీ అడిగాడు మళ్ళీ.

"ఈ కొతిని నాతి సాయ్‌గురూ !!"

కోతి నాతియ్యి "బావ్‌లూ, మావ్‌లూ," అంటూ డ్యాన్స్ మొదలెట్టింది. "హో హో" మన్నారు జనం – అట్లాగా...

నిర్మాతల్ని బాగుచేసే అసలు 'కీలకం' ప్రేక్షక మహాజనం జేబులో వుంది ... ఆ మహాజనాన్ని మార్చే స్థానం ... కొంతలో కొంత ఫ్యాన్స్ మహాసంఘాలు, అభిమాన సంఘాలు మున్నగు సంఘాల దగ్గరుందేమో నని చిన్న అనుమానం నాకు. వుందా ? ని... వుంటే పిచ్చి కుదిర్చి పెళ్ళి చేయాలిఅంటే... ప్రేక్షకుణ్ని అంటే అందులో మెజారిటీ పక్షంవాణ్ని మారమనాలి... —వీరాజీ

వంటలు

చాకొలెట్ కేకు

కావలసిన వస్తువులు :

మైదాపిండి-115గ్రాములు,పంచదార–170 గ్రాములు, కోకో పొడి–30గ్రాములు, అయిసింగ్ (పంచదార పొడి)–85 గ్రాములు, తినేసోడా – ½ టీస్పూన్, వెన్న – 160 గ్రాములు, కోడిగ్రుడ్లు–3.

ముందుగా మైదా, సోడా, కోకో కలిపి జల్లించుకోవాలి. 45 గ్రాముల వెన్న తీసి వేరే వుంచుకుని మిగిలినదాన్ని పంచదారతో కలిపి క్రీములా తయారయ్యేవరకు కొయ్య గరిటతో కలియబెట్టాలి. గ్రుడ్లను కొట్టుకొని తెల్లసొనను వేరుచేసి నురుగు వచ్చేలా కలుపుకుని దాంట్లో పచ్చసొనవేసి మళ్లీ కలిపి ఈ మిశ్రమాన్ని పంచదార వెన్నల క్రీములో కలపాలి. ఈ మిశ్రమంలో జల్లించుకున్న మైదా, సోడా, కోకో పొడులను పోసుకొని గరిట జారుగా కలుపుకోవాలి. కావలసివస్తే కాసిని పాలు పోయవచ్చు. లోపల నెయిరాసిన డబ్బాలో పై మిశ్రమాన్ని పోసి 375 డిగ్రీల ఫారన్‌హీట్‌లో 20–25 నిమిషాలపాటు బేక్ చేసి చల్లారింతర్వాత అయిసింగ్ పంచదారను మిగిలిన వెన్నతో కలిపి కేకు పైనా, బయటా పూయాలి.

—శ్రీమతి కురుగంటి లక్ష్మి సురేష్.

హైదరాబాద్ నోట్‌బుక్ —తిరుమల రామచంద్ర

శ్రీరామ భక్తకళా సమితి

తెలుగునాట, నాకు తెలిసినంతవరకు అవుత్సాహికుల వల్లనే నాటక కళ విస్తరించింది. విస్తరిస్తున్నది. వృత్తి కళాకారులు ఏదో మొక్కుబడి చెల్లించినట్లు నటిస్తే అవుత్సాహికులు శ్రద్ధాసక్తులతో తమ సంస్థకు కీర్తి ప్రతిష్ఠలు రావాలనే పట్టుదలతో నటించడం, రాణకెక్కడం సహృదయులకు తెలియనిది కాదు. అలాటి అవుత్సాహికులతో ఏర్పడిన ఉత్తమ నాటక సమాజాలలో ఒకటి శ్రీరామభక్త కళాసమితి. ఇది 1966 లో స్థాపితమై ఇటీవలే దశమ వార్షికోత్సవం జరుపుకొన్నది. దీనిలో నటులు అందరూ ఉన్నత విద్యావంతులు, ఉద్యోగంలో, సుదీర్ఘానుభవం గల వారు. రచయితలు నాటక ప్రదర్శన కళలో ప్రత్యేక శిక్షణ పొందినట్టి వారూను. ఇంతవరకు పది నాటకాలను వందసార్లు ప్రదర్శించారు. ప్రేక్షకుల మన్ననలు పొందారు. ఈ సమితి స్థాపక అధ్యక్షులు శ్రీ సిహెచ్. వి. చలపతిరావు, గౌరవాధ్యక్షులు శ్రీ కస్తూరి శివప్రసాదరావు సంపాదక వర్గం శ్రీ వి. కె. రాధాకృష్ణమూర్తి, శ్రీ జి. ఎస్. ఎన్. శాస్త్రి, శ్రీ సి. ఎస్. మూర్తి, ప్రముఖ కళాకారులు శ్రీయుతులు మాధవపెద్ది వెంకటరత్నం, సిహెచ్. చలపతిరావు వి. కె. రాధాకృష్ణమూర్తి, ఎ. ఎస్. పురుషోత్తమరావు, ఎం. రాధాకృష్ణమూర్తి, ఓగిరాల జానకిరామయ్య, నిమ్మగడ్డ దుర్గానాగేశ్వరరావు, జి. ఎస్. ఎన్. శాస్త్రి, ఎస్. రాజేశ్వరరావు, ఎస్. గోపాలరాజు, టి. ఎస్. రామచంద్రరావు, చెన్నుబొట్ల పూర్ణచంద్ర శర్మ, వి. ఎస్. శర్మ, పి ఎస్. శర్మ, వి. వెంకటరావ్, ఇ. ఎల్. నరసింహారావు, కె. శ్రీనివాసమూర్తి, కె. శౌరి, సి. ఎస్. మూర్తి, సి. ఎస్. ఆర్. మూర్తి, ఎస్. భాస్కరరావు, పి. వి. సుబ్రహ్మణ్యం, పాండురంగారావు, తంగిరాల వెంకటేశ్వరశాస్త్రి, ఎ. ఎస్. రామకృష్ణ ఎస్. ఎస్. ఆర్. కె. శర్మ, బాబూరావు, శ్రీమతులు పార్వతి, ఎం. విజయలక్ష్మి, రాధారాణి, రాధాగోపాల్ ఆర్. విజయ, కుమారి శశి, కుమారి విజయశ్రీ, సాంకేతిక కళాకారులు శ్రీయుతులు విష్ణుబొట్ల వెంకటేశ్వర్లు, విద్వాన్ వై. రామచంద్రరావు, వావిలాల కుమారస్వామి, టి. ఎస్. మణి, కృష్ణమూర్తి, బ్రహ్మానందం మొదలయిన వారు పలువురున్నారు. ఈ సంస్థ తానే అయి నడుపుతున్న సారథి శ్రీ వి. కె. రాధాకృష్ణమూర్తి, ఉన్నత విద్యావంతులతో ఏర్పడిన ఈ సమితి నటనలో, ప్రదర్శనలో ఉన్నత ప్రమాణాలు సాధించగలదనడంలో సందేహం లేదు.

తంగేడు పూలు

"నాది మట్టిలో పుట్టిన మనిషికోసం ఉద్దేశించిన కవిత్వం. మానవాళి పట్ల కవిగా నాకుగల బాధ్యతను నిర్వర్తించడం, మానవత్వానికి కావలా కాయడం నా గేయాల పరమార్థం" అన్నారు. నవంబర్ 12 న కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో జరిగిన తంగేడు పూలు గేయసంపుటి ఆవిష్కరణ సభలో రచయిత శ్రీ ఎస్. గోపి, 'ప్రతి కవీ తానేదో సంఘాన్ని నడుపుతున్నానని' తను లేకపోతే జలప్రళయమని భావించక శ్రీ గోపీలాగ భావిస్తే ఎంత బాగుండును అని అనిపించింది నాకు.

అధ్యక్షత వహించిన వచనకవితా పితామహుడు శ్రీ కుందుర్తి ఆంజనేయులు నేటి కవితలో కూరుకొని పోతున్న క్లిష్టతకు విచారం ప్రకటించారు. నేటి యువ కవులు ఆంగ్లభాషా ప్రాభవం వల్ల కొత్తపుంతలు తొక్కాలనే ఉత్సుకతో అయోమయ సంకేతాలు సృష్టించుకొనడం వల్ల కవితోద్దేశం లుప్తమై పోతున్నదని, భావంలో భాషలో స్పష్టత అవసరమని శ్రీ కుందుర్తి వాక్కు వక్కాణించారు. శ్రీ దేవులపల్లి రామానుజరావు గేయ సంపుటిని ఆవిష్కరించారు. డాక్టర్ నాయని కృష్ణకుమారి శ్రీ గోపి రచనల సామాజిక ప్రయోజనం పరమ ధ్యేయమన్నారు. అంకితం పుచ్చుకున్న డాక్టర్ సి. నారాయణరెడ్డి కవిలోపి నిగూఢంగా దాగి వున్న భావాల విమోచనమే కవిత అన్నారు.

అద్భుత ఛాయాచిత్ర ప్రదర్శనం

భారతదేశ చరిత్రకు సంస్కృతికి విజ్ఞానానికి పురాతత్త్వ శాఖ చేసిన, చేస్తున్న సేవ అద్వితీయమయింది. దీనిని మన లోకానికి నిరూపించుకొన్నది రాష్ట్ర పురాతత్త్వశాఖ. నవంబరు మొదటి రెండు వారాలలో కళాభవన్‌లో జరిపిన ఆంధ్ర దేశపు సాంస్కృతిక సంపదపై పటముల ప్రదర్శన పేర అత్యద్భుతమైన ఛాయాచిత్ర ప్రదర్శనంతో. ఈ ప్రదర్శనంలో మొదటి విభాగంలో పురాస్థలాల అన్వేషణ ఖనన పరిశోధనల ఫోటోలు, రెండవ విభాగంలో ప్రాచీన నిర్మాణాల శిథిలాల ఫోటోలు మూడవ విభాగంలో ప్రాజెక్టుల కింద మునిగిపోయే శిల్పక్షేత్రాల ఫోటోలు, ఎపిగ్రాఫీ విభాగంలో లిపి పరిణామ ఫోటోలు ఉన్నాయి. గుడిమల్లం, పూసలపాడు, నాగార్జునకొండ, ఏలేశ్వరం, అమరాబాద్ రామగుండం, గోదావరి ఖనులలో లభించిన శిలాయుగ మానవుని పరికరాలు, క్రీస్తుకు పూర్వం దాదాపు 3,000 ఏళ్లనాటి ప్రాచీన చారిత్రక స్థలాలు, రాక్షసిగుళ్ళు, అనబడే సమాధులు, అమరావతి అతి ప్రాచీనత, తెలిపే ఆధారాలు, ఇప్పటికి 2,300 ఏళ్లనాటి శైవ చిహ్నాలు, సాంచీ స్తూపానికి సమానమైన చందవరం స్తూపం, ధూళికట్ట స్తూపం, గొల్లత్తగుడిలోని జైనాలయాలు కేసరగుట్టలోని విష్ణుకుండిన రాజప్రాసాదాలు, దాదాపు మూడు వేల సంవత్సరాలుగా సుందరాతి సుందరంగా రూపుగొంటున్న తెలుగు లిపి పరిణామ కథ అబ్బ! ఒక్కటేమిటి రెండు గంటలలో మన రాష్ట్రపు వివిధ విషయాల చరిత్రను ప్రజలకు బోధించే ఈ ప్రదర్శనం ఎంత గొప్పది!

అంతా చూసిన తర్వాత ఒక్క విచారం మాత్రం కలిగింది. కళకు నికషమైన సంగమేశ్వరం, జటప్రోల్, కుడవల్లిగూడెం, అలంపూర్ పాతకోట, మల్లేశ్వరం శ్రీశైలం ప్రాజెక్టు క్రింద మునిగిపోతున్నాయే! కాలగర్భంలో కాక మన ఎదుటే జలగర్భంలో మరుగయి పోతున్నాయే! వాటిలో ఒక్క ముక్క పోయినా, మనం పునర్నిర్మించుకోలేము గదా! వాటి రక్షణ అవసరం కదా? అనిపించింది.

ప్రజాసంక్షేమం, కళారక్షణ పరమ ధ్యేయమయిన మన రాష్ట్ర ప్రభుత్వం, పురాతత్త్వ శాఖ వాటి రక్షణకు మార్గాంతరం ఆలోచించే వుంటాయి. ఏమైనా ప్రజలు కూడ ఈ విషయంలో పురాతత్త్వ శాఖకు తోడ్పడాలి.

ఉపశ్రుతి

"లేవయ్యా! ఇది స్త్రీల సీటని తాటికాయంత అక్షరాలతో వ్రాశారు కదా!" అన్నది ఒక మహిళ బస్సులో. "అది నపుంసకులకు అని వ్రాసినా కూర్చుంటారమ్మా. ఎంత చెప్పినా వినరమ్మా!" అన్నారు కండక్టర్. "అయితే నపుంసకులు అని కూడ ఒక మాట వ్రాయించండి" అన్నాడు ఒక ప్రయాణికుడు.





నాకేం మిగిలింది?

పొట్లూరు నిర్మలాదేవి



అలవాటు చొప్పున మార్నింగ్ వాక్‌కి బయల్దేరాను. వినాయకుడి గుడి దాటాక కృష్ణగాలి రివ్వున కొట్టింది.

శివరాత్రి ఇంకా వెళ్లకపోవడాన బాగా చలి అనిపిస్తోంది. పేవ్‌మెంట్ మీద పాదాలు యాంత్రికంగా సాగిపోతున్నాయి. అప్పటికే సిటీబస్‌లు తిరుగుతున్నాయి. ఎంత మారిపోయింది సిటీ. బెజవాడ పదేళ్ల క్రితం ఇలా లేదు. వింతోదూరం అయితేగాని బస్ ఎక్కడం. అలాటిది ఫర్లాంగుదూరం అయినా సరే సిటీబస్ కోసం వెయిట్ చేస్తున్నారు. బ్యారేజీ దాటాక స్నానాలరేవు దగ్గర ఆగాను. నా చిన్నప్పుడిక్కడ రోజూ సాయంత్రం ఉదయం కూడా ఆడుకునేవాళ్లం. రాజ్యం, నేనూ తలలు తడిపేసుకెళ్లి రోజూ చివాట్లు తినేవాళ్లం. ఇంట్లో అలిగినా ఈ చెట్టు క్రిందే మకాం. 'రాజ్యం' హఠాత్తుగా గుర్తొచ్చింది. ఏం చేస్తుందో ఇప్పుడు. హాయిగా పెళ్లి చేసుకుని పిల్లా జెల్లాతో కాలక్షేపం చేస్తుందేమో ఏమో. గతంమరచి అంత తేలిగ్గా బ్రతుకు వెళ్లదీస్తుందన్న నమ్మకం కలగటం లేదు. అసలా అపనమ్మకం ఈరోజే కలిగింది.

ఆ విషయం ఆలోచించడానికి టైమేదీ· యాంత్రికంగా మారిపోయిన తనకీ ప్రయాణంలో ఏమూలో దాక్కున్న మానవత్వపు విలువ మసక మసగ్గా విన్పించసాగింది. ఆఫీసు, ఆ గొడవలూ పార్టీలు క్లబ్బులూ, ఆ లోకం నుంచి అక్కయ్య కూతురి పెళ్లి వంకతో ఓ విధంగా తెరిపిన పడినట్లుగా ఉంది. గుండెల నిండా కృష్ణగాలి పీల్చుకున్నాను. మరో రెండడుగులు వేశాక చూశాను ఎవరో అమ్మాయి. దూరాన్నుంచి రాజ్యం అనుకున్నాను. ఏదో ఆశ తళుక్కుమంది.

ప్రక్కనుంచే వెళ్లిపోయింది. ఊహూ తను కాదు. తన పిచ్చిగాని తనని చూసినా ఇదివరలోలాగా అంత ఆప్యాయంగా పలకరిస్తుందా.

సరిగ్గా పదేళ్ల క్రితం ఇదే చెట్టు కింద కూర్చున్నాడు తను. దాదాపు అనుకున్నట్టే కూర్చుని చెపుతేవు మొహం పెట్టుకుంది రాజ్యం. ఆమె కళ్లలో మరో కృష్ణవేణి పొంగిపొరలుతూంది. "కేశవా నువ్వెళ్లాక నేను గుర్తుంటానా?" చాలాసేపటికి అనగలిగింది ఆ మాట.

"ఛ ఛ ఏం మాట అది. నువ్వెప్పుడూ నా గుండెల్లోనే ఉంటావు. వేరే గుర్తు పెట్టుకోడం దేనికీ" ఓదార్పుగా అన్నానేగాని నాకూ కన్నీళ్లాగలేదు.

"నిన్నే నమ్ముకున్నాను కేశవా. నీ ధైర్యం చూసుకునే బాబాయిని నాన్ననికూడా ఎదిరించేందుకు సిద్ధపడ్డాను. ఎంత తొందరలో మన పెళ్లి విషయం మాట్లాడితే అంత మంచిది", ఆ గొంతులో ఎంత విశ్వాసం.

"నన్ను నమ్మవూ."

ఆ రోజలా అన్నానేగాని మాట నిలుపుకో గలిగానా. ఆ నాటినుంచీ ఈనాటివరకూ రాజ్యం గురించి ఆలోచించే తీరికేదీ. కానీ నాదో ధైర్యం. నేను మోసం చేయలేదు. ఇద్దరికీ ఇష్టమైంది ప్రేమించుకున్నాం. పెళ్లి అనేది మా చేతుల్లో లేదుగా.

యూనివర్శిటీలో సీటు రావడం విశాఖ వెళ్లడం అట్నుంచటే రిసెర్చికి స్టేట్స్‌కి వెళ్లడం ఒదో వ్యాపకంలాగా అనుకోకుండా అదృష్టం కలిసొచ్చినట్టు జరిగిపోయింది.

ఆ వెళ్లడం నాకు అపకారమేం జరగలేదు. ఎందుకంటే నేనే అక్కడికి వెళ్ళకుంటే లత నాకెలా తటస్థపడేది. అది నా లక్. దైవవశాత్తూ ఆమె నా అర్ధాంగి కావడం కలలోలా జరిగిపోయింది. జరిగిందానికి నేనేం బాధపడను. పైపెచ్చు చాలా గర్విస్తాను. ఆమె నాలాగే ఒక ప్రొఫెసర్. విశాల భావాలున్న వ్యక్తి. అమృత హృదయం అంటే ఆమెకే చెల్లుతుంది. పూర్ ఫెలో రాజ్యాన్ని గనుక చేసుకుంటే ఏంమిగులుతుంది బూడిద. పైపెచ్చు వర్ణాంతరం అంటూ అదో అపవాదు. ఆపద తొలిగినట్టుగా నిట్టూర్చాను. మంచు మేలిముసుగేసుకున్న కృష్ణ మీద రెక్కలు ముడుచుకున్న కొంగల్లా దూరాన్న పడవలు ఒకటీ అరా కన్పించసాగాయి.

తలతిప్పి చూశాను. ఎవరో ముసలతను. ఎవరది.

ఆ. అవధానిగారు కదూ. రాజ్యం నాన్నగారు.

అదేవిటి. విషపురుగును చూసినట్టు చూసి వెళ్తారు. అయితే నన్ను గుర్తించారన్న మాట. పిలవబోయిన నా నోటిని ఎవరో నొక్కి పట్టేసినట్టు ఆపేశాను. నా పట్ల అంత తిరస్కార భావమున్న అతన్తో ఏం మాట్లాడాలి.

రాజ్యం కనిపిస్తే బావుణ్ను. ఎవర్నైతే మర్చిపోదామని ప్రయత్నిస్తున్నానో అదేవ్యక్తి పదే పదే గుర్తువస్తున్నదేవిటో.

టైంచూస్తే తొమ్మిది కావస్తున్నది. లత ఎదురుచూస్తూ ఉంటుందేమో. వెనక్కి వో పది గజాలు నడిచానేమో. బాగా తెలిసినట్టున్న మొహం నావంకే ఎగా దిగా చూస్తుంది. నేనూ చూశాను. ఆ గుర్తొచ్చింది. "కృష్ణా బావున్నావా" భుజంతట్టూ పలకరించాను.

"మీరు...మీరు కేశవరావుగారు కదూ" సందేహంగా అడిగాడు.

"అవునోయ్. అంతా బావున్నారా. ఏం చదువుతున్నావ్."

'ఇంటర్' నావంకే చూస్తూ చెప్పాడు.

"మీఅక్కకి పెళ్లయిందా, పిల్లలెందరు?" అప్రయత్నంగానే నోట్లోంచి వచ్చేసింది.

ఎందుకనో మొహం మలినమైంది ఆ కుర్రాడికి."మీరు అక్కకి బాగా తెలుసుకదూ. అయితే అక్కకి అంత అన్యాయం చేసిన రోగ్ ఎవరో కూడా తెలిసుండాలి. చెప్పరూ" ప్రాధేయపూర్వకంగా అంటున్న కృష్ణ కళ్లు నీటితో నిండిపోయాయి.

"అయితే మీ అక్క ఇప్పుడెక్కడుంది !" నా మనసంతా ఆందోళనతో గంద్రగోళంగా తయారైంది.

"మీరు చూస్తారా. వచ్చాక ఏం అనుకోగూడదు." తలూపక తప్పలేదు నా మనసులో ఒకేఆలోచన. నావల్ల శిధిలమైన ఆమె జీవితాన్నిమాసి భరించగలనా. ఏ మొహం పెట్టుకుని క్షమించమని అడగనూ. అంత చలిలోనూ దారి పొడవునా చిరుచెమటలు పట్టాయి. ఘాట్‌రోడ్ దాటి క్వారీ వేపుగా ఉన్న వీధిలోకి వెళ్లాం. ఆ వరసంతా ఇళ్ళున్నాయన్నమాట అబద్ధం. నేలకంటుకుపోయిన గుడిసెలవి. వాటిల్లో ఒక తడిక నెట్టుకుని లోనికెళ్ళాడు కృష్ణ. గబాల్న లోనికెళ్లే సాహసం లేక గుమ్మంలోనే నిల్చున్నాను. నీళ్ల కడవ లొట్టడటం, మిగతా పన్లుకూడా మానేసి చుట్టుప్రక్కలవాళ్ళు వింతగా వచ్చే చూడసాగారు. లోపల్నుంచి స్పష్టంగానే వినవస్తున్నాయి మాటలు. "ఒరే కృష్ణా ఎన్నిసార్లు చెప్పానురా ఇక్కడకు రావద్దని. మీ అక్క నికృష్టజీవితాన్ని చూసి భరించే ఓర్పు నీకు లేదురా నాయనా! చదువుకుని పైకి రావాల్సిన వాడివి. ఇలాటి మురికికూపంలోకి అడుగు బెట్టటం అంత ఆరోగ్యంకాదు. దయచేసి ఎప్పుడూ రావద్దు." ఏడుపు గొంతుతో అంటోంది రాజ్యం ఆ కంఠంలోని ఆవేదన నా హృదయాన్ని చీల్చేస్తున్నది. "అక్కా నీకై నువ్వు ఏ తప్పు చేయనప్పుడు ఎందుకక్కా ఈ శిక్ష. నేరం చేసినవాళ్లు హాయిగానే ఉంటారు."

"లేదురా. తెల్లటివన్నీపాలేనని నమ్మాను. అనుభవిస్తున్నాను. పరువుకోసం ప్రాణమిచ్చే నాన్న నన్ను గెంటేయడంలో తప్పేంలేదు. వయసులో ఉన్న ఆడపిల్ల హద్దు దాటితే వచ్చే పర్యవసానం ఇదే వెళ్ళు వెళ్ళు. మళ్లా ఎప్పుడూ ఇక్కడికి రానని ఒట్టువెయ్యి"

ఇంత కఠినంగా ఎలా మారిపోయావు రాజ్యం. నాలో నేనే గొణుక్కున్నాను.

'అక్కా నీ స్నేహితులొచ్చారు.'


'ఎవరు ?'

'కేశవరావుగారు.'

'కేశవరావా ?'

ఆ ఒక్కమాట చాలు ఆమె గుండెల్లో అగ్నిపర్వతాలు బద్దలవుతాయనడానికి తడికె నెట్టుకుని బైటకొస్తూ "మీరు మాట్లాడండి. నాన్న నాకోసం చూస్తారు." గబగబా వెళ్ళిపోయాడు.

లోనికి అడుగుబెడ్తుంటే కాళ్ళు వణికాయి. నన్ను చూడగానే పెద్దగా ఏడుస్తుందేమో ఎలా ఓదార్చాలా అని భయపడ్డాను.



అదేం లేదు. కీమూలగా ఉన్న స్టూలు గది మూల్యకులాగి 'కూర్చో' అంది

పొయ్యిమీద టీకి నీళ్ళు పెట్టుకుందో ఏమో ఆవిర్లు చిమ్ముతోంది. "టీ తీసుకు టారా" చాలా సౌమ్యంగా అడిగింది అలా ఏం జరగనట్టు వుంటే బాధనిపించింది.

'రాజ్యం. ఏమిటీ అవతారం. ఇలా అయిపోయావేం.'

ఆ రూపం ఆకళ లేనేలేవు. ఎవరో కొత్త వ్యక్తిలా వుండి బొద్దుగా పచ్చగా ముద్ద బంతి పువ్వులా వుండే ఆ రాజ్యానికి గాలి వీస్తే ఎగిరిపోయేట్టుగా కళ్ళలో ప్రాణాలు పెట్టుకున్న ఈమెకి పోలికేలేదు. ఆ ఉత్సాహం కళ్ళలో కాంతికి బదులుగా విరక్తి నిర్లక్ష్యం తాండవం చేస్తున్నాయి. వెలిసిపోయిన వాయిల్ చీరలో రంగు వెలిసిన బొమ్మలా వుంది. నా మాటలో గమ్మత్తేం ఉందోగాని ఫకాల్న నవ్వి "ఎలా కనపిస్తున్నా కేశవా. బాగానే వున్నావే. పై పెచ్చు చాలా తెలివి మీరాను. చూశావుగా నా వైభవం' ఆ నవ్వు నా గుండెల్లో బాకులా గుచ్చుకుంది.

నాకేం మిగిలింది?

తలొంచుకుని కూర్చున్నాను. కాసేపటికి గాజు గ్లాసులో వేడి టీ చేతికిచ్చింది. అది ఆమె జీవితంలా చప్పగా ఉంది.

"ఏం అనుకోకు కేశవా. చక్కెర తక్కువైంది. నాలాగే అదీ."

బైటనుంచి ఎవరో పిల్చారు.

గుమ్మంబైట నిల్చునే మాట్లాడింది.

"ఏం చెల్లీ. ఇవాళ ప్రొద్దుటే బేరం తగిలిందల్లే ఉందే. పెద్ద కేసేలే. జారిపోకుండా చూసుకో" పకపకా నవ్వింది అవతలగొంతు.

గుండెల్లో అగ్నిపర్వతం బ్రద్దలైంది. చివరికి రాజ్యం బ్రతుకిలా మారిందా. ఇదంతా నా వల్లనే అనుకుంటే మనసు చిత్రవధ పొందుతోంది. అగ్నిహోత్రుల ఇంట గారాబు పట్టిలా పెరిగిన రాజ్యం చివరికీ స్థితికి కారణం నేనా. తల పట్టుక్కూర్చున్న నన్ను చూసి నవ్వుతూ "నిజంగా నే పట్టింపుతానను కునేవ్. శుభ్రంగా సంసారం చేసుకుంటున్న స్నేహితుణ్ణి ఈ రొంపిలోకి రమ్మంటానా. తప్పుకదూ ?" తమాషాగా కళ్లెగరేస్తూ అంది

'ఎందుకిలా దిగజారావ్ రాజ్యం' బాధగా అడిగాను. "ఏనాడైతే ఆలోచించకుండా నీకు నన్నర్పించుకున్నానో ఆనాడే చెడిపోయాను కేశవా. అందుకు నిన్నిప్పుడు సంజాయిషీ అడగటంలేదులే ఆ పొరపాటుకు ఇంట్లోంచి వెళ్లగొట్టబడ్డ ఆడదాన్నా ఒంటరిగా మిగిలిపోయాను. ఈ భూమ్మీద బ్రతికున్నన్నాళ్లూ ఈ పొట్టకోసం శ్రమపడక తప్పదు కదా. ఏపనికైనా వెళ్తే నాపనికన్నా నేనే నచ్చేదాన్ని వాళ్లకి. రాబందుల కోరల్నుంచి ఎన్నాళ్లు దాక్కోగలను. అందుకే ఇలా వ్యాపారంలోకి దిగిపోయాను. నామీద నీకే మాత్రమైనా ఆశవుంటే ఓ రాత్రికి నువ్వూ కొనుక్కో !" ఇంత నిర్మొహమాటంగా చెప్పగలదనుకోలేదు.

పగిలే గుండెతో తడబడే కాళ్లతో వచ్చేశాను.

"రేపొస్తాను రాజ్యం. ఆలోచించు. నీ బ్రతుక్కో మార్గం చూపుతాను. ఈ

ఊబిని వదిలెయ్యి''మని ఎంత సేపు నచ్చజెప్పిన మీదట వచ్చేస్తూ అన్నాను.

ఎంతకీ వప్పుకోదేం. ఒకళ్ల సహాయం నాకఖ్ఖర్లేదంటుంది. ''నన్ను క్షమించలేవా'' రాజ్యం నోరు పెగుల్చుకుని అన్నా.

''క్షమించడానికి నేనెవర్ని కేశవా. అయినా అన్నివిధాల అన్యాయమైంది నేను. అరిటాకు సామెతలా అయింది బ్రతుకు. నిండా ఊబిలో దిగిపోయిన నన్ను పైకి లాగాలనుకోడం వృధా ప్రయాస. వెళ్లిరా.''

ఇంటివరకూ నడిచే ఓపికలేదు నాకు రిక్షా చేసుకుని కూలబడ్డాను ఎలావచ్చానో ఇంట్లోకి ఎలానడిచానో నాకెతెలీదు. లత మాత్రం పసిగట్టేసింది. ఏం చెప్పాలో ఎలా చెప్పాలో తోచలేదు. కాని ఎవరితోనూ చెప్పుకోందే ఈ క్షోభ భరించలేను.

పెళ్లివాళ్లొచ్చేశారు. ఆ గొడవలో పడిపోయిన నా దగ్గరకొచ్చి 'అలా ఓసారి ఊళ్లోకి వెళ్లొస్తానండీ. ఓ ఫ్రెండ్‌ని కల్సుకోవాలి' తయారై వచ్చి అంది.

'ఎక్కడికి ఈ ఊరు నీకు క్రొత్త కదా' ఆశ్చర్యపోయాను. మీకు ఓసారి చెప్పాను. ఈ ఊళ్లోనే నా పెన్ ఫ్రెండ్ ఉన్నది ఇన్నాళ్లూ ఉత్తరాలు వ్రాసుకోడమేగాని చూడలేదు. వస్తానని వ్రాసే అడ్రసిచ్చింది. సరిగ్గా పదింటికి కలుస్తానని వ్రాశాను. వస్తానూ' నా సమాధానం కోసం ఎదురు చూడకుండానే వెళ్లిపోయింది.

థాంక్‌గాడ్. ఈ పరిస్థితిలో నా మనోభావాలు కన్పించకుండా దేవుడే ఇలా ఆదుకున్నాడా అన్పించింది.

పెట్టిన శలవు పూర్తిగా వచ్చింది. రేపొద్దున్నే బండెక్కేద్దామనుకుంటున్నాం. ఈలోగా ఒక్కసారైనా రాజ్యాన్ని చూడాలంటే వీలుకాలేదు. ఎప్పుడూ ఎవరో ఒకరు వెంటే ఉండేవారు. తెలిసినవాళ్లతో వెళ్ల దగ్గ చోటు కాదది. లతకోసం చూశాను. ఎక్కడుందోగాని ఆ చుట్టాల్లో కన్పించలేదు. దగ్గర బంధువులు ఓ పదిమంది పైనే దిగబడ్డారు. లోపలికల్లా వెళ్లి చెప్పటం దేనికని చెప్పలేసుకుని నడిచాను. గ్యారేజి దాటుతోంటే కాళ్లు వణికాయి. గుండెల్లో ఏదో గుబులు. చెప్పలేని సందేహాలు ఎన్నో కదిలాయి.

ఒకసారి చూశాను కనుక తేలిగ్గానే గుర్తుపట్టాను. ఆ సందు మొదట్లో జేబు తడుముకుని కదిలాను. జేబులో రెండు వేలకు చెక్కుంది. నాపాపం దీంతో పరిష్కారమవుతుందా? రాజ్యానికో దారి ఏర్పడుతుందా? అసలు రాజ్యం దీనికంగీకరిస్తుందో లేదో తేలీదు.

గుమ్మంలోనిల్చుని తడిక నెట్టబోయి ఆగిపోయాను.లోపల్నించి బిగ్గరగానే మాటలు వినవస్తున్నాయి.

''రాజ్యం నామాటవినవూ.ఇన్నాళ్లూ నిన్ను చూడక ఏవేవో ఊహించుకున్నాను. చూస్తే నా ఊహకీ నీకూ ఎంతవ్యత్యాసం ఇంతలేమిలో ఉండి కూడా నీ బుర్రలో అంత వున్నతమైన ఊహలున్నాయంటే నాకెంతో గర్వంగా ఉంది. ప్లీజ్. నాతోవచ్చేసెయ్. నాకు నువ్వేం బరువు కాదు రాజ్యం.'' ఆకంఠం విషాదమిళితమై జీరబోయినా ఎక్కడో విన్నట్టేవుంది.

'నన్ను బలవంత పెట్టకండి స్వర్ణా. మంచికో చెడుకో ఇలా మలచబడింది నా

గమనిక

''మినీ యింటర్వ్యూలు'' అనేవి టపాలో వస్తే వాటిని స్వీకరించి వేయడం సాధ్యం కాదని మా యువ పాఠకులకు మనవి ... సం.

బ్రతుకు. ఇలాగే రాలిపోనీండి. ఈ నిప్పుల కుంపటిని మీ వెంట తీసుకెళ్తే మీకు మిగిలేవి అవమానాలు అవహేళనలూ' రాజ్యం అంటోంది.

'లోకం మాటలకు నేను భయపడను రాజ్యం. మావారు కూడా ఇలాంటి విషయాల్లో ఎంతో ఫార్వార్డ్‌గా ఉంటారు ప్లీజ్.'

'మంచితనంమీద నమ్మకంపోయిన నన్ను మళ్లీ మీ మంచితనంతో బలహీనం చేస్తున్నారు స్వర్ణా. ఒక మనిషి నన్నీ స్థితికి తెచ్చాడు. మరో మనిషి నీకూ మంచిరోజులు తెస్తానంటున్నది. ఎంత చిత్రంగా వుంది నా జీవితం. సారీ స్వర్ణా. నన్నిలాగే ఉండనీ.'

చాలాసేపు నిశ్శబ్దంగా గడిచింది. ఇలా సందిగ్ధంలో నుంచుంటే ఏదోలా వుంది. ఆవిడెవరో బైటకొస్తే బావుణ్ను. విసుక్కుంటూ సిగరెట్ తీశాను.

''పోనీ నిన్నీ స్థితికి దిగజార్చిన ఆ దుర్మార్గుడెవరో చెపుతావా, ఎక్కడుంటాడో ఏం చేస్తాడో అవన్నీ చెప్పు.''

చిన్నగా నవ్వుతూ ''ఏం చేస్తావ్. పట్టి లాక్కొస్తావా; అది సాధ్యం అయినా నేనతన్ని క్షమించను స్వర్ణా.''

'జీవితంలో ఎప్పుడైనా ఎక్కడైనా తటస్థపడితే నాలుగూ కడిగేస్తాను. దేవత లాటి నిన్నిలా ఎందుకూ కాకుండా చేసిన ఆ చవట.'

విన్లేక చెవులు మూసుకున్నాను. మైగాడ్! ఈవిడెవరో నేను కన్పిస్తే రాజ్యం కాళ్లు పట్టించేలా వుంది. వెనక్కి తిరిగి వెళ్లిపోదామా అన్పించింది. కాని రేపే పయాణం. ఇప్పుడుకాకుంటే జీవితంలో మరికొన్నేళ్లవరకూ రానేమో. అప్పటికి మా ఇద్దర్లో ఎవరు మిగిలేరు. నా నేరానికి క్షమాపణ చెప్పుకునేవరకు నాకు విశ్రాంతి లేదు.

పెట్లోంచి ఏదో తీస్తున్నట్టుగా చప్పుడు. 'ఇదిగో. ఇతనే ఆ మహానుభావుడు బాగా చూడు. అంతేగాని నలుగుర్లో కడిగెయ్యకు స్వర్ణా పాపం బాగా పరువుగల పెద్దమనిషి.'

''ఇంతచేసినా ఆ వెధవమీద అభిమానం పోలేదే'' నవ్వుతూ అన్నదల్లా టక్కున నవ్వాపేసింది.

ఆవిడ విసిరేసిన ఫొటో తడిక నెట్టుకుని నా కాళ్లదగ్గర పడింది. రాజ్యం ఆనాటి నుంచీ ఈఫొటోని భద్రంగా దాచుకున్నావా. అనంతమైన నీ ప్రేమని గుర్తించలేక పారిపోయిన మూర్ఖుణ్ణా నేను. ఆవేదనతో మనసు తల్లడిల్లి పోయింది.

ఇహ వెయిట్‌చేసే ఓర్పు లేకపోయింది.

ఓరగావేసిన తడిక నెట్టుకుని లోనికెళ్లి హతాశుణ్ణయాను.

ఎదురుగా లత.

అప్పటికి గుర్తొచ్చింది ఆమె పేరు స్వర్ణలత అని.

గొంతు పెగల్చుకుని లతా అన్నాను.

లత కళ్లు అప్పటికే నిప్పులు వెదజల్లుతున్నాయి. నన్ను చూస్తూనే అసహ్యంగా మొహంపెట్టి 'ఛీ' అంటూ బైటకు పరుగెత్తింది. ఆమె వెనుకే పరుగెత్తిన రాజ్యంతో కూడా చెప్పకుండా నోట్లో కొంగు కుక్కుకుని వెళ్లిపోతున్న లత వంక నావంకా మార్చి మార్చి చూడసాగింది రాజ్యం.

వారఫలం

మహేష్

10-12-1976 శుక్రవారం మొదలు
16-12-1976 గురువారం వరకు

మేషం :— మీ కార్యక్రమాలు హడావుడిగా ఉంటాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లాభించగలదు. రాజకీయ వ్యవహారాల్లో శ్రమకలుగుతుంది. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

వృషభం: — అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. స్త్రీలకు— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

మిధునం: — వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. ప్రయాణాలోచనలు చేస్తారు. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది అనుకూలమైన వార్తలనువింటారు.

కర్కాటకం :— ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణించగలదు. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు.

సింహం :— వృత్తిలో శ్రమ కలుగుతుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. వారంమధ్యలో అనుకూలమైన మార్పులువస్తాయి. సాంఘిక వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.


కన్య :— మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. వారం మధ్యలో వ్యతిరేకమైన వార్తలను వింటారు. ఫలితంలేని శ్రమ కలుగుతుంది. వారం ఆఖరులో నూతన వ్యవహారాలు లభిస్తాయి. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాల్లో శ్రమకలుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

తుల :— ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో మీ రాలాకు వస్తువులు పోవచ్చును. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. అధికవ్యయం జరుగుతుంది.

వృశ్చికం :— విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. మిత్రులకు సహాయం చేస్తారు. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి స్త్రీలకు—బంధుమిత్రులను కల్సుకొంటారు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

ధనుస్సు :— మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. ఆందోళన కలుగుతుంది. వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. రావలసిన డబ్బు అందుతుంది. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. దైవకార్యాలు నెరవేరతాయి.

మకరం :— మీ కార్యక్రమాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో అనవసరమైన వ్యయంచేస్తారు. వృత్తిల శ్రమకలుగుతుంది.



"అలా ఆఫీసర్ని కాక పట్టడం చేతనే లీవ్ లెటర్స్ లేకుండా సెలవులు వాడుకుంటున్నాడు మొన్న ప్రమోషన్ సంపాదించాడు"—

వారం ఆఖరులో అనుకూలమైన వార్తలను వింటారు. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధువులకు చికాకులు ఏర్పడతాయి.

కుంభం :— వ్యాపారంలో సాటివారి పోటీ పెరుగుతుంది. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. రావలసిన డబ్బు అందుతుంది. వారం ఆఖరులో వ్యతిరేక పరిస్థితి ఏర్పడుతుంది. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. ఎవరితోను మాటపట్టింపులు తగవు.


మీనం :— వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. మీ కార్యక్రమాలకు మార్పులువస్తాయి. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి విలాస వస్తువులు కొంటారు. ●

స్కోరెంత?-1

మనం జెట్ యుగంలో వున్నామా ? లేమా ? అనడానికి యిదివరకు ఆస్కారం వుండేదేమోగాని యిప్పుడు లేదు...కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు మాత్రం మహా వేగంగా చేసేస్తున్నారు... 'వేసక్టమీ' యిప్పుడు మన కొత్త 'స్లోగన్'– ఏ డాక్టర్నైనా అడగండి... 'స్కోరెంత ?' అని... కాన్సూర్ బెస్ట్ అనుకోడు... తన ఆపరేషన్‌ల క్రెడిట్ స్కోర్ అనుకొని; 325 అంటాడు. గంటకో అరవై మందిని పట్టుకుని 'పరపరా' ఆపరేషన్ చేసేస్తున్నాడన్నమాట... "శిబిరాలు" వరసగా ఎదురవుతున్నాయి వూరూరా. ఎన్నికల్లేవు కదా. శిబిరాలేమిటి అనుకోకండి...కుటుంబ నియంత్రణ శిబిరాలన్నమాట...వాడ వాడకీ పేట పేటకీ వీధి వీధికీ శిబిరాలున్నాయి మరి... 'ట్యూబెక్టమీ'ల మీదనుంచి 'లూప్'ల మీదనుంచి మొత్తం గాలి అంతా యిప్పుడు వేసక్టమీ మీదకి తిరిగింది. పురుష పుంగవులంతా యిప్పుడు 'ఏద్దు'ల్లాగ కుటుంబ సేవ చేయొచ్చునే తప్ప సింహాద్రి అప్పన్న వృషభాల్లాగా తిరగడానికి ఛాన్సు లేదన్నమాట! 'టీకాలు వేసుకోండయ్యా' అంటేనే, పారిపోయే మనవాళ్ళు– "వాసక్టమీకి పరిగెత్తుకు వస్తున్నారండీ" అన్నాడు వో గవర్నమెంటు డాక్టర్... కాని అయ్యా మీరు మాత్రం...కాస్త చూసి అసలయిన "వేస్"ని 'కట్' చేయండి.. లేకపోతే మీ అపరేషన్‌ల స్కోర్ కేతప్పు.. నా భవిష్యత్‌కి యిది దెబ్బయిపోతుంది" అంటున్నాడు సెన్సాఫ్ హ్యూమర్‌వున్న మగధీరు డొకడు ఆపరేషన్ టేబిల్ మీదినుంచి. దేశంకోసం పురుషుడైన ప్రతివాడూ చేయగల 'కామన్ సర్వీసు' ఒక్కటుంది– అది యిది అని యిన్నాళ్ళకు కనిపెట్టాం-అన్నాడు ఒక జర్నలిస్టు... "గాలి వానలు ఏడా పెడా రెండు తగిలాయికాని సార్ లేకపోతేనా?" రికార్డు స్కోర్ చేయుముటండీ" బెటర్‌డూ !

— సంచారి

బ్రూ: ప్రత్యేక రుచి, సరియైన చిక్కదనం



మంచి కాఫీ అభిమాను
లందరికి:
బ్రూ ప్రత్యేక రుచి దేశమంతటా కాఫీ
అభిమనుల మెప్పును పొందింది అందువలన
ఇన్‌స్టెంట్ కాఫీలో మేటిగా ఉన్నది.
బ్రూ రుచి మీద అభిమానం రోజురోజుకూ
పెరుగుతోంది. మంచి చిక్కని కాఫీ బ్రూ
ఎప్పుడూ అసమాన తృప్తినిస్తుంది
మెచ్చిన రుచి. చిక్కదనం ఈ
రోజే వాడి చూడండి.



దక్షిణాదిన మేటి అయిన బ్రూ అతిత్వరగా భారతదేశపు అభిమాన ఇన్‌స్టెంట్ అవుతుంది

ఉ త్త రా లు

(6 వ పేజీ తరువాయి)

ఖొ రా నా

26—11—76 ఆంధ్రపత్రికలో "జీన్" సృష్టించిన జీనియస్ 'ఖొరానా' అన్న వ్యాసం ఆసక్తికరంగా వుంది. కానీ వ్యాసంలో ఒకచోట "ఖొరానా నోబిల్ అవార్డు పొందిన తరువాతనైనా భారతదేశంలో అతనికి తగినన్ని పరిశోధనా సదుపాయాలు దొరకలేదు" అన్నారు. ఈ విషయం మీరు పొరపాటుగా వ్రాసారు. భారతదేశం 'ఖొరానా' కు నోబిల్ అవార్డు వచ్చిన తరువాత అతనిపై సరియైన శ్రద్ధే తీసుకుంది. 'ఖొరానా'కు అవార్డు వచ్చినపుడు భారతదేశం "మా దేశస్థుడికి నోబిల్ అవార్డు వచ్చినది" అంటూ గొప్పలు పలికింది. 'ఖొరానా'ను అంతవరకు పట్టించుకోని భారత దేశం తన దేశానికి రమ్మనమంది. అప్పుడు ఖొరానా సమాధానం ఇలా వుంది:

"నేను జన్మించిన దేశం పవిత్ర భారతదేశం అయినా నా యొక్క ప్రగతికి ఏమాత్రం శ్రద్ధ చూపలేదు. అమెరికా దేశం పుణ్యమా అంటూ నేను ఈ పరిశోధన చేయగలిగాను. అందుచేత నేను పొందిన 'నోబిల్' అవార్డు వల్ల వచ్చే గౌరవం అమెరికాకు మాత్రమే చెందుతుంది. భారత దేశానికి చెందదు. నన్ను ఇంతగా గౌరవించిన అమెరికాను విడిచి రాను" అని ఖొరానా వక్కాణించారు.


యస్. బుచ్చిబాబు, యస్. సతీష్,
యస్. మనోరమ, యస్. గీతారాణి (పెనుగొండ)

వ ం ట లు

5.11.76 తేది మీ వారపత్రికలో మాను పాటి జమునారాణిగారు 'కొబ్బరి బిస్కట్లు'గురించి వ్రాసినారు. కాని చేయు విధానములో కావలసిన వస్తువులలో తీసికున్న 'కప్పుకొబ్బరిని ఎక్కడ, ఎప్పుడు ఎలా ఉపయోగించాలో తెలుపలేదు.

శ్రీమతి కె. మాణిక్యేశ్వరి, అండ్ రాధ (హైదరాబాద్) ★

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar Vijayawada-3 Editor S. Radhakrishna


మీరు షర్మిలా టాగూర్‌ని,
పర్‌వీన్ బాబీని
మా చీరల్లో చూశారు.
ఇప్పుడు మిమ్మల్ని
చూడనివ్వండి.
బోంబే డైయింగ్
మోడల్ పోటీలో
న్యూయార్క్
ప్రయాణాన్ని
గెలుచుకోండి
మీరు ఈ సంవత్సరపు బోంబే డైయింగ్ మోడల్‌గా ఎన్నిక అయితే, న్యూ యార్క్‌కి రానూ పోనూ ఉచిత టికెట్ యిస్తాం.
ఎలాగంటే:
బోంబే డైయింగ్ అధికృత రీటెయిల్ స్టోర్ కి వెళ్ళండి. కొత్త డిజైన్లలో దేనినైనా ఎంచుకోండి. ఒక పోలియెస్టర్ చీరగాని, రెండు కాటన్ చీరలు గాని. మీ ఒంటిపై అద్భుతం అనిపించే రంగుని. ఎంచుకోండి. ఆ చీర కట్టుకుని మీరు తీసుకొన్న ఫొటోలను మాకు పంపించండి.
ఎవరు చెప్పగలరు, మీరు కొన్ని నెలల్లో గొప్పవారు కావచ్చు జాక్ పాట్ కూడా కొట్టొచ్చు. వివరాలకై మీ బోంబే డైయింగ్ అధికృత రీటెయిల్ స్టాకిస్టుని సంప్రదించండి.
బోంబే డైయింగ్